అనుదినం... జనస్వరం
# నవతెలంగాణ
శుక్రవారం 06-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 6 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

## పుర ప్రగతికి రూ.16 వేల కోట్లు..
### ఉత్తమ పనితీరు కనబర్చిన అధికారులకు అవార్డులు : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలోని పట్టణాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ, ఈ దిశగా నిబద్ధతతో కూడిన ప్రయత్నాన్ని ఎనిమిదేండ్లుగా కొనసాగిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి కే. తారక రామారావు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, పురపాలికల మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన వర్క్‌షాప్‌ను గురువారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణాల అభివృద్ధిపై కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. పురపాలక శాఖ, దాని అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో హైదరబాద్ కాకుండా మిగతా...5లో



# మాస్టర్‌ప్లాన్ మాకొద్దు
## కుటుంబాలతో రైతన్న ఆందోళన

- కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట తీవ్ర తోపులాట
- ముసాయిదా మాత్రమే.. అభ్యంతరాలు స్వీకరిస్తాం : కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ–నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, కామారెడ్డిటౌన్



కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై రైతులు చేపట్టిన ఆందోళన తీవ్రరూపం దాల్చింది. రైతన్న ధర్నాతో కలెక్టరేట్ దద్దరిల్లింది. కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు రైతులు యత్నించడంతో పోలీసులు, రైతులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఓ దశలో పోలీసు బారికేడ్లను రైతులు తోసేశారు. దాంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ముగ్గురు రైతులకు గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీనివ్వాలంటూ రైతులు భీష్మించుకూర్చున్నారు. రాత్రి వరకూ ధర్నా సాగింది. రైతుల ఆందోళనకు విపక్ష నాయకులు మద్దతు తెలిపారు. మాస్టర్‌ప్లాన్‌ను నిరసిస్తూ కామారెడ్డి రైతు ఐక్య కార్యాచరణ కమిటీ కొన్ని రోజులుగా నిరసన చేపడుతున్న ...2లో

# బువ్వ కష్టమే...!
## ఆహారం, ఎరువుల సబ్సిడీల్లో రూ. 1.40 లక్షల కోట్లు కోత

- గతేడాదితో పోలిస్తే 26 శాతం తగ్గింపు
- రూ. 3.7 లక్షల కోట్లకు కుదిస్తూ బడ్జెట్ అంచనా
- ప్రభుత్వ అధికారిక వర్గాల నుంచి సమాచారం







న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో దేశంలోని ఎందరో పేదలు ఇప్పటికీ సరైన తిండి దొరకక ఆకలితో అలమటిస్తున్నారు. ఇటు రైతన్నలకు కావాల్సిన ఎరువులూ లభించడం కష్టంగా మారింది. ఇలాంటి తరుణంలో ఆహార రాయితీలు, ఎరువుల సబ్సిడీలపై కోతకు మోడీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా తెలుస్తున్నది. గతేడాదితో పోలిస్తే రాబోయే ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ను కుదించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. కరోనా సమయంలో పెరిగిన ఆర్థిక లోటును ఈ కోతలతో భర్తీ చేసుకోవడానికి మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్టుగా వార్తలు అందుతున్నాయి. ఆహారం, ఎరువుల సబ్సిడీలపై వ్యయాన్ని ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో రూ. 3.7 లక్షల కోట్ల రూపాయలకు తగ్గించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ విషయాన్ని ఇద్దరు ప్రభుత్వాధికారులు వెల్లడించడం గమనార్హం.

ఈ ఆర్థిక సంవత్సరంలో భారత మొత్తం బడ్జెట్ వ్యయంలో( రూ. 39.45 లక్షల కోట్లు) ఎనిమిదో వంతు ఆహారం, ఎరువుల సబ్సిడీలు మాత్రమే ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీల కోసం సుమారు రూ. 2.3 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం అంచనా వేస్తున్నదనీ, ప్రస్తుత సంవత్సరం మార్చి 31 వరకు ఇది రూ. 2.7 లక్షల కోట్లుగా ఉన్నదని ఆ ఇద్దరు అధికారులు తెలిపారు. ఈ ఏడాది దాదాపు రూ. 2.3 లక్షల కోట్లతో పోల్చితే ఎరువుల సబ్సిడీలపై ఖర్చు దాదాపు రూ. 1.4 లక్షల కోట్లకు తగ్గుతుందని చెప్పారు.

### ఉచిత ఆహార పథకానికి దెబ్బ

కాగా, కేంద్ర ఆహారం, ఎరువుల మంత్రిత్వ శాఖలు దీనిపై వెంటనే స్పందించలేదు. ఆర్థిక మంత్రిత్వ శాఖ అయితే, వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. పొదుపులో భాగంగా కోవిడ్–19 నాటి ఉచిత ఆహార పథకం ముగింపునకు వస్తుందనీ, ఇది తక్కువ ఖర్చుతో కూడి ప్రోగ్రామ్‌తో భర్తీ చేయబడుతుందని సదరు అధికారులు వెల్లడించడం గమనార్హం. 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా, వరుస రాష్ట్రాల ఎన్నికలతో పేదలకు అందుబాటులో ఉండే ఉచిత రేషన్‌లను కేంద్రం సగానికి తగ్గిస్తుందని చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీలో 6.4 శాతం లక్ష్యంగా పెట్టుకున్న ఆర్థిక లోటును కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నదని తెలుస్తున్నది. ఇది గత దశాబ్దంలో సగటున4 శాతం నుంచి 4.5 శాతం కంటే ఎక్కువగా ఉన్నది. ముడి చమురు ధరలు తగ్గాయన్న అంచనాలు, ఎరువుల కంపెనీల కోసం ప్రభుత్వం సవరించిన గ్యాస్ సేకరణ విధానం ఈనెల ప్రారంభంలోకి అమల్లోకి వచ్చినందున ఎరువుల సబ్సిడీ తగ్గింపునకూ కారణమని అధికారులు చెప్పారు. అయితే, రాబోయే ...5లో

### తాత్కాలిక ప్రయోజనం కాదు..
# ప్రజల భవిష్యత్తు చూడండి
## తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో బీజేపీ



- హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి
- ఎన్నికలప్పుడే పొత్తుపై ఆలోచన : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ- మిర్యాలగూడ

తాత్కాలిక ప్రయోజనాలు చూసి నాయకులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని.. వారి ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును చూసి అడుగులు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో తమ్మినేని పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో కొందరు పార్టీలు మారుతున్నట్టు వార్తలు వస్తున్నాయన్నారు. నాయకులు తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. బీజేపీ ధన, జన బలమున్న నాయకులను ఆకర్షించి తమ పార్టీని బలోపేతం చేసుకునే ప్రయత్నం ...5లో

# హైదరాబాద్ దిగ్బంధిస్తాం
### ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి
## పరుగుపందెంలో అర్హత సాధిస్తే మెయిన్స్‌కు అనుమతివ్వాలి




- ఏడు మార్కులు కలపాల్సిందే
- దశలవారీగా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని పలువురు వక్తలు హెచ్చరించారు. పరుగుపందెంలో అర్హత సాధించిన ప్రతిఒక్కరికీ మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏడు మార్కులు ...2లో

నేడు దున్నపోతులకు
## వినతులు
- 9న చలో హైదరాబాద్ : జేఏసీ ప్రకటన

వివరాలు 2లో..

## అంతా మీ ఇష్టం
### దేశంలోని విదేశీ యూనివర్సిటీల అడ్మిషన్ ప్రక్రియ, ఫీజుపై యూజీసీ ముసాయిదా

న్యూఢిల్లీ : దేశంలోని విదేశీ యూనివర్సిటీలు తమ అడ్మిషన్ ప్రక్రియ, ఫీజును నిర్ణయించుకోవచ్చని యూజీసీ చైర్ పర్సన్ ఎం.జగదీశ్ కుమార్ అన్నారు. గురువారం దేశంలో విదేశీ ఉన్నత విద్యా సంస్థల క్యాంపస్‌ల ఏర్పాటు, నిర్వహణ ముసాయిదా నిబంధనలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విడుదల చేసింది. యూజీసీ తో ఏర్పడిన ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి, సిఫారసులను చేస్తుందని పేర్కొన్నారు. ప్రారంభంలో విశ్వ విద్యాలయాలు పదేండ్ల పాటు పనిచేయడానికి అనుమతి మంజూరు చేయబడుతుందని అన్నారు. దేశంలో...5లో


## 13 నుంచి సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 13 నుంచి సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్‌లోనే సర్కారు వెల్లడించింది. పాఠశాలలకు ఈనెల 17 వరకు, జూనియర్ కాలేజీలకు ఈనెల 15వ తేదీ వరకు ఈ సెలవులుంటాయి. అంటే బడులకు ఐదు రోజులు, జూనియర్ కాలేజీలకు మూడు రోజులు మాత్రమే ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. ఈనెల 18న పాఠశాలలు, 16న జూనియర్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయి.


### తెలంగాణలో
## 2,99,92,941మంది ఓటర్లు
### తెలుగు రాష్ట్రాల ఓటర్ల తుది జాబితా విడుదల

న్యూఢిల్లీ : తెలంగాణ, ఏపీలో తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈసీ వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,99,92,941కి చేరింది. ఓటర్ల తుది జాబితా ప్రకారం హైదరాబాద్ జిల్లాలో ఓటర్ల సంఖ్య 42,15,456కి చేరింది. రంగారెడ్డి...5లో




# ఉపాధ్యాయ కొలువుల భర్తీ ఎప్పుడు?
## 9,370 టీచర్ పోస్టుల ఖాళీలు గుర్తింపు

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విద్యాశాఖ
- ఇంకా అనుమతి ఇవ్వని ఆర్థిక శాఖ
- నాన్చుడు ధోరణిలో రాష్ట్ర సర్కారు
- ఆందోళనలో లక్షలాది మంది అభ్యర్థులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ నియామకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంభిస్తున్నది. రాష్ట్రంలోని సర్కారు బడుల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలున్నాయని పాఠశాల విద్యాశాఖ గుర్తించింది. ఇందులో ఎస్జీటీ పోస్టులు 6,360, స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టులు 2,179, పీఈటీ పోస్టులు 162, భాషా పండితుల పోస్టులు 669 ఉన్నాయి. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి గతేడాదిలోనే ప్రభుత్వానికి పంపించింది. కానీ ఇంత వరకూ ఆర్థిక శాఖ ఆమోదించకపోవడం గమనార్హం. దీంతో ఉపాధ్యాయ అభ్యర్థులు లక్షల మంది ఆందోళనలో ఉన్నారు. ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందా? అని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 నోటిఫికేషన్లతోపాటు వివిధ శాఖల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు వచ్చాయి. త్వరలోనే గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీల భర్తీకి కూడా నోటిఫికేషన్ వెలువడే అవకాశమున్నది. రాష్ట్రంలో గతేడాది జూన్ 12న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్ష జరిగింది. ఆ ఫలితాలు జులై ఒకటిన విడుదలయ్యాయి. పేపర్–1లో 1,04,078 (32.68 శాతం) మంది, పేపర్–2లో 1,24,535 (49.64 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత ...5లో

## మాస్టర్‌ప్లాన్ మాకొద్దు

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. మాస్టర్‌ప్లాన్‌లో తమ భూములు కోల్పోతామనే ఆందోళనతో విలీనగ్రామమైన అడ్లూర్ ఎల్లారెడ్డిలో పయ్యావుల రాము అనే రైతుల ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గురువారం ఉదయం నుంచి విలీన గ్రామాల నుంచి రైతులు, వారి కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మొదట సీఎస్ఐ చర్చి నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మాస్టర్‌ప్లాన్ మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. అయితే రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు రైతులను నిలువరించారు. రైతులను శాంతింపచేసేందుకు డీఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ప్రయత్నించారు. అయితే ఆత్మహత్య చేసుకున్న రైతు శవాన్ని రైతులకు తెలీయకుండా జిల్లా ఆస్పత్రికి తరలించి రహస్యంగా పోస్టుమార్టం చేయించారని పోలీసులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అడిషనల్ ఎస్పీ అనన్య వ్యాఖ్యలు రైతులను మరింత ఆగ్రహానికి గురి చేశాయి. దాంతో ఒక్కసారిగా బారికేడ్లను తోసుకుంటూ కలెక్టరేట్‌లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ దశలో రైతులకు, పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది. ఈ సమయంలో ముగ్గురు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. సంతోష్, స్వామితో పాటు స్రవంతి గాయపడ్డారు. వీరిని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఎనిమిది విలీన గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల మంది రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి మాస్టర్‌ప్లాన్ రద్దు చేస్తామనే స్పష్టమైన హామీనిచ్చే వరకు ఆందోళన విరమించబోమని భీష్మించుకూర్చున్నారు. రాత్రి 8 గంటలకు దిష్టి బొమ్మలకు వినతిపత్రం ఇచ్చి అనంతరం దాన్ని దహనం చేశారు.

**విపక్షాల మద్దతు..**

మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్, బీజేపీ ఇతర రాజకీయ పక్షాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రైతుల భూములు తీసుకొని బడా వ్యాపారవేత్తలకు కట్టబెడుతోందని విమర్శించారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ను కలెక్టరేట్ వద్ద అరెస్ట్ చేశారు. ధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు పాల్గొని మద్దతు తెలిపారు.

**అడ్లూర్ ఎల్లారెడ్డిలో రాజీనామాలు**

మాస్టర్‌ప్లాన్ వివాదం తీవ్రమవడంతో అడ్లూర్‌ఎల్లారెడ్డిలోని ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు రాజీనామా చేశారు. సర్పంచ్ సైతం రాజీనామా చేయాలని సర్పంచ్ భర్తపై స్థానిక రైతులు దాడి చేశారు.

**అభ్యంతరాలు చెప్పండి: కలెక్టర్**

మాస్టర్‌ప్లాన్ కేవలం ముసాయిదా మాత్రమేనని, దీనిపై అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. రైతులు ఆందోళన విరమించాలని కోరారు. మాస్టర్‌ప్లాన్‌కు ఇంకా ఆమోద ముద్ర పడలేదని వివరించారు. అభ్యంతరాలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. రైతులు స్వయంగా వచ్చి తమ అభ్యంతరాలు చెప్పాలన్నారు. రైతుల సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

**మాస్టర్‌ప్లాన్‌ను మార్చాలి**

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్**

**నవతెలంగాణ-సదాశివనగర్**

మాస్టర్ ప్లాన్‌తో తమ భూములు కోల్పోతున్నామనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. మాస్టర్‌ప్లాన్‌పై అనేక సందేహాలు రైతులకు వ్యక్తమవుతున్నాయని, బాధిత రైతులతో సమావేశం నిర్వహించి వారి సందేహాలు నివృత్తి చేసి అందరికీ ఆమోదయోగ్యమయ్యే విధంగా ప్లాన్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. గురువారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లన్నగుట్ట వద్ద పార్టీ ఎల్లారెడ్డి ఏరియా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల రాములు తన భూమి మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇండస్ట్రీస్ జోన్ పరిధిలోకి వెళ్తే భూమి పోతుందని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని, మున్సిపల్ అధికారుల తప్పుడు ప్రచారం వల్ల అనేక మంది పేదలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు మాస్టర్ ప్లాన్‌పై స్పందించి సమస్యకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. మరణించిన రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రూ.25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతీరాం నాయక్, చంద్రశేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కామారెడ్డి మున్సిపాల్టీ కొత్త మాస్టర్ ప్లాన్ రద్దు చేయండి**

**సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి లేఖ**

కామారెడ్డి మున్సిపాల్టీ కొత్త మాస్టర్ ప్లాన్ ముసాయిదాను వెంటనే రద్దు చేసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత నెల రోజులుగా కామారెడ్డి, అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని పేర్కొన్నారు. ఈమేరకు గురువారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. కామారెడ్డిలో రైతులు చేస్తున్న ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో పయ్యావుల రాములు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరకమని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టార్ ప్లాన్‌లో రైతుల పొలాలను పారిశ్రామిక వాడల కింద గుర్తించడంతో కొద్దిగా భూములు ఉన్న సన్న, చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దీనికి మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు పెట్టి రైతులతో చర్చించకుండా వారి అభిప్రాయం సేకరించకుండా ప్లాన్‌ను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.

## టీచర్‌పై దాడిచేసిన అరాచక శక్తులను శిక్షించాలి

- మతం ముసుగులో చెలరేగిపోతున్న వారిని అణిచివేయాలి : యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలనీ, ఆ ఉపాధ్యాయునికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, ఎం రవీందర్, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, యూ పోచయ్య, డి సైదులు, సయ్యద్ షౌకత్ అలీ, పి రాజయ్య, కొమ్ము రమేష్, ఎన్ యాదగిరి, జాదవ్ వెంకట్రావు, జాడి రాజన్న, దూడ రాజనర్సుబాబు, మేడి చరణ్ దాస్, ఎస్ హరికిషన్, వి శ్రీను నాయక్, కె బిక్షపతి, వై విజయకుమార్, శాగ కైలాసం, సిహెచ్ రమేష్, బి కొండయ్య, ఎస్ మహేష్, మహమ్మద్ మసూద్ అహ్మద్, టి విజయసాగర్, సుధాకర్ రెడ్డి, కె రామారావు, ఎం రామారావు, ఎ గంగాధర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మతం ముసుగులో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు పేట్రేగి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వారు పాఠశాలల్లోకి చొరబడి ఉపాధ్యాయులపైనా దాడులకు తెగబడుతున్నందున స్వేచ్ఛగా పాఠాలు చెప్పగలిగే వాతావరణం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పిల్లలకు దేవుడు లేడంటూ పాఠం చెబుతున్నాడనీ, సరస్వతీదేవిని నిందించాడనీ, అభూత కల్పనలు సృష్టించి బడిలో ఆందోళన చేపట్టారని వివరించారు. ఆ ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా గుడికి తీసుకెళ్లి అతని అభీష్టానికి వ్యతిరేకంగా బొట్టుపెట్టి క్షమాపణ చెప్పించటం ద్వారా అతన్ని తీవ్రంగా అవమానించారని తెలిపారు. ఇలాంటి అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు వత్తాసు పలకటం విచారకరమని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులు, సామాజిక వాదులు ఇలాంటివి అడ్డుకొకపోతే రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వబోరని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 51 (ఏ) ఆర్టికల్ ద్వారా సంక్రమించిన శాస్త్రీయ దృక్పథం గురించి పాఠ్యాంశాల్లో బోధించాలంటేనే ఉపాధ్యాయులు భయపడే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొంటున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు, మత స్వేచ్ఛ, పరమత సహనం, శాస్త్రీయ భావజాలం, మూఢనమ్మకాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే అవకాశం లేకుండా పోతున్నదని తెలిపారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచి వేయాలనీ, విద్యాసంస్థల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

**మల్లిఖార్జున్‌పై దాడికి పీఆర్టీయూటీఎస్ ఖండన**

నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న వ్యక్తిపై చట్టాన్ని గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించడం సరికాదని పేర్కొన్నారు.

# నేటి నుంచి ఐద్వా అఖిల భారత మహాసభలు

### కేరళలో మూడు చారిత్రక ప్రాంతాల నుంచి జ్యోతి ప్రదర్శన




**తిరువనంతపురం.** ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్(ఐద్వా) 13వ జాతీయ మహాసభలు శుక్రవారం నుంచి (జనవరి 6,7,8,9) మూడు రోజులపాటు జరగనున్నాయి. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలోని కా. మల్లు స్వరాజ్యం నగర్‌లో ఉత్సాహ భరితమైన వాతావరణంలో ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గురువారం మూడు చారిత్రక ప్రదేశాల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు జ్యోతి ప్రదర్శన ప్రారంభమై సాయంత్రం గాంధీ పార్క్ వద్ద ముగిసింది. ఈ ప్రదర్శనను వాజాముట్టంలోని కా.అమ్ము అమరవీరుల స్మారక చిహ్నం వద్ద ఐద్వా అఖిల భారత సహాయ కార్యదర్శి పి. సతీదేవి ప్రారంభించారు. గాంధీ పార్క్ వద్ద మహాసభల ఆహ్వాన సంఘం చైర్ పర్సన్ శ్రీమతి దాన్ని అందుకున్నారు.

ఐద్వా మొట్టమొదటి మహాసభ 1986 కేరళలో జరిగింది. మళ్ళీ ఇన్నేండ్ల తర్వాత 13వ మహాసభ ఇక్కడ జరగనున్నది.. ఈ సందర్భంగా గత 12 మహాసభల చిహ్నంగా 12 జ్యోతులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇది కా. శారదమ్మ మెమోరియల్ నుంచి మొదలైంది. ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కె. కె. శైలజ ప్రారంభించారు.

ఫ్లాగ్‌పోలెట్ మార్చ్ మెడికల్ కాలేజీలోని కాం.దేవకీ వారియర్ మెమోరియల్ నుంచి ప్రారంభమైతే దీనిని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు సుసాన్ కోడి ప్రారంభించారు.

తెలంగాణ నుంచి 42 మంది ప్రతినిధులు ,. .ఏపీ నుంచి 36 మంది ప్రతినిధులు హాజరయ్యారు. తెలుగురాష్ట్రాల వైజాగ్ నుంచి జ్యోతి ని తీసుకొచ్చారు.. తిరువనంతపురం రైల్వే స్టేషన్ లో వలంటీర్లు వారికి ఘన స్వాగతం పలికారు.

**మహాసభల షెడ్యూల్**

9:30 కు ఐద్వా జెండా ఆవిష్కణ

10:30 ప్రారంభ సభ

11:30 నుంచి 1:30 వరకు వివిధ పోరాట యోధులకు సన్మానాలు, సందేశాలు

1:30 కి క్యూబా మహిళా సంఘ నేత సందేశం

# హైదరాబాద్ దిగ్బంధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కలపాల్సిందేనని పట్టుబట్టారు. తప్పుగా ఇచ్చిన ప్రశ్నలన్నింటికీ మార్కులివ్వాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి(ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, జనసమితి విద్యార్థి విభాగం, తెలుగు యువత, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీఎన్ఎస్ఎఫ్ యువజన,విద్యార్థి సంఘాలు) ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ..కరోనా తర్వాత చాలా మంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయని డబ్ల్యూహెచ్ఓ నివేదికలు ఘోషిస్తుంటే నియామక పరీక్షలకు సంబంధించిన నిబంధనలను సడలించాల్సిందిపోయి టీఎస్ఎల్‌పీఆర్‌బీ మరింత కఠినతరం చేయడం దారుణమన్నారు. పోలీసులకు ఇప్పుడున్న ఈవెంట్లు పెడితే ఎంత మంది ఉరుకగలుగుతారు? అని ప్రశ్నించారు. ఇప్పటికే కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ప్రస్తుతం ఎస్ఐ పోస్టు కోసం పోటీపడుతూ ఈవెంట్స్‌లో ఫెయిల్ అయిన వారు కోకొల్లలు ఉన్నారని చెప్పారు. ట్రైనింగ్ పొందిన వారే ఉరకలేనప్పుడు కొత్తగా పరీక్షలు రాసేవారు ఎలా ఉరుకగలుగుతారని టీఎస్ఎల్‌పీఆర్‌బీని ప్రశ్నించారు.

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్. కోదండరామ్ మాట్లాడుతూ..అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న టీఎస్ఎల్‌పీఆర్‌బీ చర్యలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో కూడా ఇంత కఠినంగా ఈవెంట్స్ లేవని చెప్పారు. ప్రిలిమ్స్ పరీక్షలో నెగెటివ్ స్కోరింగ్‌లోనూ 120, 111 మార్కులొచ్చిన మెరిట్ విద్యార్థులు కూడా చిన్నచిన్న కారణాల వల్ల మెయిన్స్‌కు దూరంకావాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిజికల్ టెస్ట్‌లోని ప్రమాణాలు చాలా కఠినంగా, అశాస్త్రీయంగా ఉన్నాయనీ, వాటిని వెంటనే సవరించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ..టీఎస్ఎల్‌పీఆర్‌బీ బోర్డ్ నిర్వహించిన ప్రాథమిక పరీక్ష ప్రశ్నపత్రంలో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలంటూ ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. దాన్ని అమలు చేయని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్‌ను బేషరుతుగా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ...నోటిఫికేషన్లు విడుదల చేసి అనేక కొర్రీలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తమాషా చూస్తున్నదనీ, ఎన్నికల జిమ్మిక్కుల భాగంగానే నిరుద్యోగులతో కేసీఆర్ ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు విమలక్క మాట్లాడుతూ..కనీసం తాగేనీళ్లను కూడా అందుబాటులో ఉంచకుండా, రన్నింగ్ అయిపోగానే వెంటనే లాంగ్‌జంప్ నిర్వహించడం దారుణమన్నారు. రన్నింగ్ విభాగంలో పాసైన అభ్యర్థులందరికీ మెయిన్స్ పరీక్షకు అనుమతివ్వాలని కోరారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. డి. సుధాకర్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోలీసు రిక్రూట్మెంట్‌లో అసువులు బాసిన అభ్యర్థుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వలీ ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర(ఏఐవైఎఫ్)...కోట రమేష్, వెంకటేష్(డీవైఎఫ్ఐ), సలీం పాషా(యువజన జన సమితి), రెహ్మాన్,లక్ష్మణ్,ఉదయ్(ఏఐఎస్ఎఫ్), అశోక్‌రెడ్డి, లెనిన్(ఎస్ఎఫ్ఐ) విజయ్(పీడీఎస్‌యూ-విజృంభణ), విజయ్...శివానంద్, అమరేందర్, (టీఎన్ఎస్ఎఫ్), భీమ్ రావు, శ్రీకాంత్(నిరుద్యోగ జాక్), నవీన్‌తో పాటు నాగరాజు(టఫ్), మహేశ్(పీడీఎస్‌యూ), అరుణ (బీఎస్పీ), జర్నలిస్టు విఠల్, అశోక అకాడమి ఫౌండర్ అశోక్, ఎస్ఐ, కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో అర్హత సాధించని వందలాది మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

### నేడు దున్నపోతులకు వినతులు

**9న చలో హైదరాబాద్ : జేఏసీ ప్రకటన**

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్‌లలో దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రమాణాలు నిర్ధారించడంపై రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా దున్నపోతులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్టు ఎస్ఐ, కాని స్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి కోఆర్డినేషన్ కమిటీ ప్రకటించింది. తొమ్మిదో తేదీన చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించేదాకా దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఏడో తేదీన కలెక్టరేట్ల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చింది. రన్నింగ్ అర్హత సాధించి లాంగ్ జంప్‌లో అనర్హులైన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులందరూ తొమ్మిదో తేదీన చలో హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చింది.

## ఇద్దరు బాలికల కిడ్నాప్ కలకలం

- బాలికలను ఇంట్లో పెట్టి తాళం వేసిన ఆటోడ్రైవర్
- ఇంటిపై గ్రామస్తుల దాడి

**నవతెలంగాణ-భువనగిరి రూరల్**

ఇద్దరు బాలికల కిడ్నాప్ ఘటన యాదాద్రిభువనగిరి జిల్లాలో కలకలం రేపింది. తాళం వేసి ఉన్న ఆటోడ్రైవర్ ఇంట్లో బాలికలను గుర్తించిన గ్రామస్తులు ఆ ఇంటిపై దాడి చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడింది. దారితీసింది. పోలీసులు, స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. రోజు లాగానే గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థినులు పాఠశాలలో లేకపోవడంతో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు వెంటనే భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గ్రామంలో పాఠశాలల విద్యార్థులను విచారించారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన మేడబోయిన యాకేష్ ఆటో డ్రైవర్‌పై అనుమానం వ్యక్తం చేశారు. ఒక విద్యార్థి చెప్పిన సమాచారం ప్రకారం.. అక్కడికెళ్లగా ఆ యువకుడి ఇంటికి తాళం వేసిండగా, పగలగొట్టారు. ఆ ఇంట్లో ఇద్దరు బాలికలను చూసి.. వారిని కిడ్నాప్ చేసింది యాకేష్‌నే అని తెలియడంతో బాధిత కుటుంబీకులు ఆగ్రహానికి గురయ్యారు. గ్రామస్తులు ఆ ఇంటిపై దాడి చేసి రెండు బైక్‌లను దహనం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామస్తులను శాంతింపజేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో స్వల్ప లాఠీచార్జి చేశారు. ఈ క్రమంలో గ్రామస్తులు తిరగబడ్డారు. దాంతో నలుగురు గ్రామస్తులకు, ఇద్దరు పోలీసులకు గాయాలయ్యాయి. యువకున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- అరెస్టు చేసిన పోలీసులు

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**



ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని అశోకా అకాడమి అధినేత అశోక్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆమరణ నిరాహార దీక్షకు దిగటంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆయనతో పాటు 15 మందిని అరెస్టు చేసి గోషామహల్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి(ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, జనసమితి విద్యార్థి విభాగం, తెలుగు యువత, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీఎన్ఎస్ఎఫ్ యువజన,విద్యార్థి సంఘాలు) సదస్సును శుక్రవారం నిర్వహించింది. దీనికి జిల్లాల నుంచి వందలాది మంది అభ్యర్థులు తరలొచ్చారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ క్రమంలోనే సభావేదిక నుంచి అశోక్ మాట్లాడుతూ..ఆమరణనిరాహార దీక్షకు కూర్చున్న నాగరాజుకు మద్దతుగా తానూ దీక్షకు దిగుతున్నట్టు ప్రకటించారు. అన్ని పార్టీల వాళ్లు ప్రెస్‌క్లబ్‌కు రావాలని పిలుపునిచ్చారు. ఆయనకు జిల్లాల నుంచి కొందరు అభ్యర్థులు మద్దతుగా కూర్చున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త నెలకొంది. హాల్‌ను 5 గంటల వరకే బుక్ చేసుకున్నారనీ, వెళ్లిపోవాలని ప్రెస్‌క్లబ్ నిర్వాహకులు సూచించారు. ఇలా చేయడం సరిగాదని కోరారు. అయినా, వారు వినలేదు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించాలని పట్టుబట్టారు. ఇది సరైన సమయం కాదని జేఏసీ నేతలు సూచించినా ఆందోళనకారులు పట్టువీడలేదు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగు మీటర్ల హైజంప్ నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. 200 మార్కుల పరీక్షలో 20 పరీక్షలు తప్పులివ్వడమేంటని నిలదీశారు. చిన్నచిన్న కారణాలతో ఈవెంట్స్ నుంచి డిస్‌క్వాలిఫై చేస్తున్న టీఎస్ఎల్‌పీఆర్‌బీ.. తప్పుడు ప్రశ్నపత్రం తయారు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. ఏండ్ల తరబడి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆటలాడుతున్నదని ప్రశ్నించారు. అక్కడ నుంచి కదిలేదే లేదని ప్రకటించారు. ఏడు గంటల వరకు నచ్చుజెప్పి చూసిన పోలీసులు చివరకు ఆయన్ను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే 15 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్ష రాసిన అభ్యర్థులను కూడా అరెస్టు చేసి గోషామహల్, పంజాగుట్ట పీఎస్‌లకు తరలించారు.


# సీఐటీయూ ఏపీ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె మూర్తి



ఎవి నాగేశ్వరరావు | సిహెచ్ నర్సింగరావు | కెఆర్‌కె మూర్తి

**అమరావతి** :కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, పార్లమెంట్‌లో సమగ్ర చర్చ లేకుండానే ఆమోదింపజేసుకుందని, ఆ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని సీఐటీయూ 16వ రాష్ట్ర మహాసభ డిమాండ్ చేసింది. ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ, మార్చిలో చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని తీర్మానించింది. సీఐటీయూ ఏపీ రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె.మూర్తి ఎన్నికయ్యారు. మూడు రోజులపాటు భీమవరంలో జరిగిన మహాసభ బుధవారం ముగిసింది. మొత్తం 47 తీర్మానాలను ఆమోదించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు పార్లమెంట్‌లో వైసీపీ, టీడీపీ ఎంపీలు మద్దతు ఇవ్వడం దారుణమని మహాసభ పేర్కొంది. ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించే అధికారం యజమానులకు కల్పించడం, పని గంటలు, సెలవులు, ఓవర్ టైం, పని ప్రదేశంలో భద్రత తదితర నిబంధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టారాజ్యం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రయివేటు రంగానికి అప్పగించే విధంగా ఈపీఎఫ్, ఇఎస్ఐ, స్కీమ్‌లో ఏకపక్షంగా మార్పులు చేసే అధికారం తగదని మహాసభ పేర్కొంది. కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసింది.



## వైవిధ్య ప్రపంచానికి లౌకికవాదం తప్పనిసరి

- భారత సమాజంలో తొలి నుంచి పరమత సహనం
- ఆనాటి నాయకత్వం సెక్యులరిజం ప్రాముఖ్యతను అవసరాన్ని నొక్కి చెప్పలేదు
- రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని తెంపేసేందుకు నేడు కుట్రలు
- వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : 'రాజ్యం...మతం...కోర్టులు...హక్కులు' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

వైవిధ్యమైన ప్రపంచ మనుగడకు లౌకికవాదం తప్పనిసరి అని పలువురు వక్తలు హితవు పలికారు. సీనియర్ పాత్రికేయులు ఆలపాటి సురేశ్ వ్యాసాల సంకలనం -'రాజ్యం...మతం...కోర్టులు...హక్కులు' వీటిపై ఓ జర్నలిస్టు దృక్కోణం అనే పుస్తకాన్ని గురువారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం సంపాదకులు కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పుస్తకాన్ని ఆవిష్కరించిన ఐపీఎస్ అధికారి ఏ.బీ.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యూరోపియన్, పశ్చిమ దేశాల్లో క్యాథలిక్కులు, ప్రొటెస్టంట్ల ఘర్షణల నేపథ్యంలో లౌకికవాద భావన ఆవశ్యకతను ఆయా దేశాలు గుర్తించాయని తెలిపారు. భారతదేశానికి బ్రిటీషర్ల రాకతో పాటు ఆ భావన కూడా వచ్చిందని చెప్పారు. అంతకు ముందు దేశంలో రాజ్యం-మతం పెనవేసుకునే ఉన్నాయనీ, అయితే మతమెప్పుడు సమాజానికి చిక్కులు తేలేదని గుర్తుచేశారు. దండయాత్రలు, మతమార్పిడులు మొదలయ్యాక అందరూ కలిసి బతకాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. హిందూ-ముస్లిం రాజుల మధ్య అధికార మార్పిడి కోసం జరిగిన యుద్ధాలే తప్ప, మతాల వారీగా యుద్ధాలు జరిగిన చరిత్ర లేదని స్పష్టం చేశారు. భారత సమాజంలో మొదట్నుంచి సహనముందని తెలిపారు. మత సామరస్యాన్ని, మత ఉద్రిక్తతలను తగ్గించడానికి జాతీయ నాయకత్వం సంతృప్తికరంగా పని చేయలేదన్నారు.

మత, కుల, ఆర్థిక సమస్యల కన్నా స్వాతంత్ర్య సముపార్జనపైనే ఎక్కువగా దృష్టి సారించారని వివరించారు. అసంపూర్ణంగా, ప్రశ్నార్థకంగా మిగిలిపోయిన ఆ సమస్యలు 1947 తర్వాత కూడా సమాజాన్ని వెంటాడుతునే ఉన్నాయన్నారు. స్వాతంత్ర్యం తర్వాత సాంఘిక సంస్కరణలు బుద్ధిజీవుల నుంచి రాజ్యం చేతుల్లోకి వెళ్లాయని తెలిపారు. ఆ రాజ్యం అప్పటికే అర్ధాకలి, నిరక్షరాస్యతతో ఉన్న ప్రజల గొంతుల్లోకి సెక్యులరిజం జొప్పించారే తప్ప దాని ఆవసరాన్ని మాత్రం నొక్కి చెప్పలేదని విమర్శించారు. దీనికి తోడు ఓటు బ్యాంకు రాజకీయాలు, కొద్ది మందిని సంతృప్తి పరిచే రాజకీయాలు సెక్యులరిజంపై సమాజంలో అనుమానాలు పెరగడానికి కారణాలయ్యాయని విశ్లేషించారు. దీన్ని ఆసరాగా తీసుకున్న మరి కొన్ని పార్టీలు సెక్యులరిజాన్ని ఒక బూతు మాటగా, సూడో సెక్యులరిజంగా సమాజంలోకి తీసుకెళ్లగలిగాయని తెలిపారు. లౌకికవాదం లేకుంటే పలు భాషలు, కులాలు, మతాలు కలిగిన భారత్ ఒక దేశంగా మనగలిగేదే కాదని అభిప్రాయపడ్డారు. హిందూ మతం వ్యవస్థీకృతమైంది కాదనీ, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రీతిలో ఆ మతాన్ని ఆచరిస్తున్నారని వివరించారు. ఇస్లాం, క్రిస్టియానిటీలో కూడా భిన్నాభిప్రాయాలున్నాయని తెలిపారు. తెలుగు వారు రెండు రాష్ట్రాలుగా ఉంటే తప్పని చెప్పిన వారు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాలైతే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో భారతదేశం రెండు దేశాలైతే తప్పేంటని ప్రశ్నించేందుకు ఎంతో కాలం పట్టదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దేశ మనుగడకు, సెక్యులరిజం పరిరక్షణకు భావి విప్లవం రావాల్సిందేనని అభిప్రాయపడ్డారు. ఆ దిశగా ప్రజల ఆలోచనల్ని సురేశ్ వ్యాస సంకలనాలు వికసింపజేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర దినపత్రిక సంపాదకులు ఆర్వీ రామారావు పుస్తకాన్ని సమీక్షిస్తూ, సురేశ్ మరకలేని అద్దంలో సమాజాన్ని ఆవిష్కరించారని కొనియాడారు. తిరుగుబాటు కోసం ఆలోచించేందుకు వీలుగా వ్యాసాలు రాశారన్నారు. సమాజాన్ని గమనిస్తూ, స్పందిస్తూ, మతాన్ని, రాజ్యాన్ని ప్రశ్నించేందుకు ఈ వ్యాసాలు మేల్కొలుపుగా ఉపయోగపడతాయని కితాబిచ్చారు. ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టుల్లో చాలమంది న్యాయవ్యవస్థ జోలికి వెళ్లేందుకు ఇష్టపడరనీ, అయితే సురేశ్ న్యాయవ్యవస్థపై విమర్శలు చేసేందుకు వెనుకాడలేదని ప్రశంసించారు. రాజ్యాంగానికి మౌలిక నిర్మాణం ఉన్నట్టే సమాజానికి ఉంటుందనీ, ఆ నిర్మాణాన్ని నిలుపుతున్న తాడును తెంపే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే సమాజం ఎంతటి ప్రమాదంలో పడుతుందని సురేశ్ హెచ్చరించారని తెలిపారు. సురేశ్ వ్యాపాల సంకలనాలనేవి ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకమని సూచించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజ ప్రయోజనం కోరుకునే వారందరు ఆహ్వానించి, ఆస్వాదిస్తూ, ఆనందించే పుస్తకం ఇదని తెలిపారు. ప్రజలను శత్రువుగా భావించే పాలకులతో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలు తమ ఇండ్ల నుంచి బయటికి వచ్చేందుకు కూడా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని హెచ్చరించారు. ఆలపాటి సురేశ్ మాట్లాడుతూ తెలియని మనిషిని ద్వేషించడం, ఆ ద్వేష భావన పెరుగుతున్నా మౌనం ఉండేలా సమాజాన్ని మానసిక వైకల్యం వైపు నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎస్ఓటీ కానిస్టేబుళ్లపై దుండగుడి దాడి

- తీవ్ర గాయాలు
- పోలీసుల అదుపులో నిందితుడు

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

రంగారెడ్డి జిల్లా నార్సింగిలో దారి దోపిడీ, ఓ మృతి కేసు విషయమై దర్యాప్తు చేపడుతున్న హైదరాబాద్ మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులపై దుండగుడు దాడి చేశాడు. కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సంచలనం రేపింది. జగద్గిరిగుట్ట సిఐ పి.సైదులు తెలిపిన వివరాల ప్రకారం..

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం దారి దోపిడీ జరిగింది. ఈ ఘటనతో తల్వార్‌తో దుండగుడు దాడి చేయడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. ప్రధాన నిందితుడైన సర్దార్ కరణ్ సింగ్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ గురునానక్ కాలనీ (సిక్కుబస్తి)లో ఉన్నాడని ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఓటీ కానిస్టేబుళ్ల రాజు, వినయ్ మధ్యాహ్నం సమయంలో ఆ ప్రాంతంలో దర్యాప్తు చేస్తుండగా వెనుక నుంచి వచ్చిన సర్దార్ కరణ్ సింగ్ వారిపై తల్వార్‌తో దాడి చేశాడు. సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట సీఐ పి.సైదులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన రాజు, వినయ్‌ని కూకట్‌పల్లిలోని రాందేవ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మాదాపూర్‌లోని ఆస్పత్రి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న సైబరాబాద్ అడిషనల్ డీసీపీ రవి కుమార్, సైబరాబాద్ అడిషనల్ డీసీపీ (ఎస్ఓటీ) నారాయణ గౌడ్ ఆస్పత్రికి వెళ్లి కానిస్టేబుళ్లను పరామర్శించారు. సర్దార్ కరణ్ సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది. కానిస్టేబుల్ రాజు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
ఈ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఎన్ఐటి నెం.టిఓ/ఆర్ఆర్/9/2022-23 తేది:05-01-2023 రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలు/హెల్త్ భవనాల్లో ఐదు (05) రకాల పనుల నిర్వహణ నిమిత్తం రూ.208.00 లక్షల అంచనా వ్యయంతో పనులను చేపట్టాల్సి ఉంటుంది. టెండరర్లు టెండర్ షెడ్యూల్‌ను 06-01-2023 తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి మరియు డౌన్‌లోడ్ ప్రక్రియ 13-01-2023 తేదీన ముగుస్తుంది. పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ యొక్క వెబ్‌సైట్ www.tender.telangana.gov.in పై సంప్రదించాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ పంచాయత్ రాజ్ ఇంజనీర్, పిఐయు రంగారెడ్డి జిల్లా.
DIPR R.O.No.3027-DP/CL/ADVT/1/2022-23

## మోటార్ వాహన చట్టంతో

# ప్రయివేటుకే లాభాలు

### ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడం దుర్మార్గం
### ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 'సంఘర్ష' యాత్ర
- పలుచోట్ల ర్యాలీలు, సభలు



మాట్లాడుతున్న వీరయ్య , కలెక్టర్ కార్యాలయం నుంచి ఎస్‌పీటీ మార్కెట్ కార్ల అడ్డా వరకు భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహన చట్టం వల్ల ప్రయివేటుకు లాభాలు, ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. రవాణారంగ కార్మికుల సంఘర్ష యాత్ర గురువారం నల్లగొండ నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్‌లో సాగింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ పట్టణంలో ర్యాలీ తీశారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో డిపో కార్యాలయం ఎదుట సభ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు. పెబ్బేరు మండలంలో ర్యాలీ సాగింది. హమాలీ కార్మికులు హాజరయ్యారు. కొత్తకోటలో జరిగిన బహిరంగ సభకు వివిధ రంగాల కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. విధ్వంసమైన రహదారి వ్యవస్థ వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడం ఏమిటని ప్రశ్నించారు. అకారణంగా డ్రైవర్లను బాధ్యులను చేస్తూ జైలుకు పంపాలన్న నిబంధనకు వ్యతిరేకంగా జాతీయ ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరముం దన్నారు దేశవ్యాప్తంగా రవాణా కార్మికుల సమస్యలు మోడీ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అందుకే పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా సంఘటితంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నూతన మోటార్ వాహన చట్టం వల్ల ఆర్టీసీ సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. సంక్షేమ రంగం నుంచి రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలిన నూతన మోటార్ వాహన చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2006లో అప్పటి ప్రధానికి ఇచ్చిన వినతిపత్రం మేరకు.. వివి గిరి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ రవాణా రంగ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి 1200 పేజీల నివేదికను 2007లోనే ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఈ నివేదిక ద్వారా కార్మిక రంగ సంక్షేమ కోసం బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పినా బుట్ట దాఖలు చేయడం దుర్మార్గమన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. చిన్నచిన్న పొరపాట్లకు వేల రూపాయల చలాన్లు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ఉపాధి కొరవడి వేలాదిమంది పీజీ, డిగ్రీలు పూర్తిచేసిన యువత ఆటో డ్రైవర్లుగా, లారీ క్లీనర్లుగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కార్మికులను నడ్డి విరిచే మోటార్ వాహన చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. కార్మికులకు సంక్షేమ బోర్డుతోపాటు ప్రజా ప్రయోజనాల కోసం ఆర్టీసీ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రోజూ వెయ్యి రూపాయలకుపైగా సంపాదించే కార్మికుడు నేడు రూ.400కు మించి సంపాదించడం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోతే దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

**నల్లగొండలో..**

**నల్లగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో యాత్ర బృందానికి ఆటో, ట్రాలీ, కారు, జీపు డ్రైవర్స్, లారీ ఓనర్స్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ కార్మికులు తదితర అసోసియేషన్లు, స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుంచి బీటీఎస్, భాస్కర్ టాకీస్, గడియారం సెంటర్ మీదుగా ఎస్‌పీటీ మార్కెట్ కార్ల అడ్డా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో ముందుకు సాగింది. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభ నిర్వహించారు.

## ఆ టీచర్‌ను వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, విహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్ బాబు గురువారం ఒక ప్రకటన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలవంతంగా లాక్కెళ్లి జై శ్రీరాం అనాలనీ, బొట్టు పెట్టుకోవాలని ఒత్తిడి చేయడమేగాక, తీవ్రమైన పరుష పదజాలంతో దూషించారని తెలిపారు. సైన్స్ టీచర్ మూఢత్వాలు ఎందుకు బోధిస్తాడంటూ వారు ప్రశ్నించారు. ఆచార్యదేవోభవ అని గౌరవించుకోవాల్సిన దేశంలో మతోన్మాదులు టీచర్‌పై రౌడీయిజం చేయటం దారుణమని తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

## సర్పంచుల సమస్యలపై 9న ధర్నా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కోర్టు అనుమతితో సర్పంచుల సమస్యలపై ఈనెల 9న ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఐదు రోజుల క్రితం సర్పంచుల ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించగా, శాంతియుతంగా ధర్నాకు అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మెన్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల సమస్యలను తొక్కి పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

## మృగవని, మహవీర్ హరిణవనస్థలి

# జాతీయ ఉద్యానవనాలు

- లోగోలను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, పీసీసీఎఫ్ డోబ్రియల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మృగవని, మహవీర్ హరిణ వనస్థలి జాతీయ ఉద్యానవనాల కొత్త లోగోలను అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం అరణ్యభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్, హెచ్‌ఓఎఫ్ ఆర్.ఎం.డోబ్రియల్, హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ సైదులు, రంగారెడ్డి జిల్లా డీఎఫ్ఓ జాదవ్ రాహుల్ కిషన్ పాల్గొన్నారు.

## విదేశాల్లో నర్సింగ్ ఉద్యోగావకాశాలు

- 11న గాంధీ మెడికల్ కాలేజీలో వర్క్ షాప్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విదేశాల్లో నర్సింగ్ ఉద్యోగావకాశాలపై ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరు కానున్నారు. వర్క్‌షాప్‌లో విదేశాల్లో ఆరోగ్య రంగంలో ఉత్తీర్ణులైన నర్సులకు ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యుకె, జర్మనీ, ఇతర యూరోపియన్ దేశాల్లో నర్సులకు పెద్ద ఎత్తున ఉన్న డిమాండ్ నేపథ్యంలో నిరుద్యోగులైన నర్సులకు ఆ సమాచారాన్ని కచ్చితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆయా దేశాల వారీగా ఉన్న అవకాశాలు, భారీగా జీతాలు, నైపుణ్యం కలిగిన వారికి ఉండే అవకాశాలు, అర్హతలు, అర్హతల పరీక్షలు, నియామక ప్రక్రియలు తదితర విషయాలపై నర్సులకు ఉండే సందేహాలను తీర్చనున్నారు. విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి కలిగిన నర్సులకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశాన్ని వర్క్ షాప్‌లో కల్పించనున్నారు.

# సిట్‌నే కొనసాగించాలి

- బీజేపీ కుట్రల్ని పరిగణనలోకి తీసుకోవాలి
- హైకోర్టులో ప్రభుత్వ అప్పీల్‌పై వాదనలు

నవతెలంగాణ -హైదరాబాద్

ఎమ్మెల్యేల ఎర కేసుకు సంబంధించి సిట్ దర్యాప్తును రద్దు చేసి, సీబీఐకి బదిలీ చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలయ్యాయి. రాష్ట్ర సర్కార్, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఉజ్జల్‌భూయాన్, జస్టిస్ టి.తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి, సిట్ కేసులో నిందితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో సీఎం కేసీఆర్ ప్రతివాదిగా లేనప్పుడు ఆయన మీడియా సమావేశంలో వీడియోలను లీక్ చేయడాన్ని న్యాయమూర్తి తన తీర్పులో ప్రస్తావించడాన్ని ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్‌ధవే ఆక్షేపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచడం, ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేయడంపై సిట్ చేస్తున్న దర్యాప్తును రద్దు చేసి, సీబీఐకి బదిలీ చేయడం అన్యాయమన్నారు. ఆ దర్యాప్తు కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీఎం విలేకరుల సమావేశంలో కొత్తగా చెప్పిందేమీ లేదనీ, పబ్లిక్ డొమైన్‌లో ఉన్న వాటి గురించి, అప్పటికే ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మీడియాకు చెప్పిన అంశాల గురించే మాట్లాడారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశంలో బీజేపీ మాత్రమే అధికారంలో ఉండాలన్న కుట్ర జరుగుతోందనీ, ఆ క్రమంలోనే ఎమ్మెల్యేల కొనుగోలుకు ఆ పార్టీ ఎర వేసిందన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. సీఎం మీడియా ద్వారా వాస్తవాలు చెబితే తప్పుకాబోదనీ, దీన్ని సాకుగా చూపి కేసు దర్యాప్తును ప్రభావితం చేయడం కాదన్నారు. దర్యాప్తు చేసే పోలీసు అధికారులు ఎవరైనా మీడియాకు చెబితే కోర్టు సందహాలను వ్యక్తం చేయడం అర్థవంతంగా ఉంటుందని తెలిపారు. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన 12 గంటల్లోపే దర్యాప్తు నిష్పక్షపాతంగా లేదంటూ బీజేపీ పిటిషన్ దాఖలు చేయడాన్ని న్యాయమూర్తి తీవ్రంగా తీసుకోలేదన్నారు. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసి సిట్ దర్యాప్తు కొనసాగేలా చేయాలనీ, సీబీఐ దర్యాప్తు అవసరం లేదని వాదించారు. ఆరోపణలు ఎదుర్కొనే నిందితులు తమను సిట్ విచారణ చేయరాదంటూ కోరే హక్కు ఉండబోదనీ, ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయని తెలిపారు. దర్యాప్తు ఎవరు చేయాలనే విషయాన్ని ఏకేసులోని నిందితుడూ కోరేందుకు హక్కు ఉండబోదన్నారు. ఇక్కడి కేసులో నిందితులు కోరిన మేరకు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం చెల్లదన్నారు. రోహిత్‌రెడ్డి తరఫు న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదిస్తూ, కోట్ల రూపాయలు ఇస్తామని ఆశచూపిన నిందితులు కోరిన విధంగా సీబీఐ దర్యాప్తునకు ఉత్తర్వులు వెలువడ్డాయనీ, బీజేపీలో చేరకపోతే సీబీఐ, ఈడీ వంటి కేసుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందంటూ నిందితులు భయపెట్టినట్టే ఈడీ అధికారులు రోహిత్‌రెడ్డిని ఈ కేసులోనే విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నదని తెలిపారు. ప్రతివాదుల (నిందితులు) తరపున న్యాయవాది డివి సీతారామ్మూర్తి వాదిస్తూ, నలుగురు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాదన్నారు కాబట్టి.. అప్పీల్ పిటిషన్‌కు విచారణార్హత లేదన్నారు. నలుగురిలో ఒక్కరే టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారని, మిగిలిన ముగ్గురూ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారని గుర్తుచేశారు. పార్టీ పిరాయింపులకు పాల్పడిన వారు బీజేపీలో చేరాలనే ప్రతిపాదన వస్తే ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. అనంతరం కోర్టు వాదనలను శుక్రవారానికి వాయిదా వేసింది.

**అనుమతి లేకుండా పత్రాలు జారీ చేయొద్దు..**

జిల్లా సహకార అధికారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి పత్రాలను జారీ చేయొద్దని చిత్రపురి కాలనీ మేనేజింగ్ కమిటీకి హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కాలనీలో జరుగుతున్న పలు అక్రమాలపై రమేశ్ అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కమిటీపై చర్యలు తీసుకునేలా కో-ఆపరేటివ్ విభాగం ముఖ్య కార్యదర్శిని ఆదేశించాలని ఆయన కోర్టును కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ కన్నెగంటి లలిత విచారణ చేపట్టారు. ఐదుగురు సభ్యుల కమిటీ కేటాయింపులకు విరుద్ధంగా తిరిగి ఎలాంటి కేటాయింపులు చేయొద్దని ఆదేశించారు. రిజిస్ట్రార్ అనుమతి లేకుండా సభ్యుల ఇళ్లు, ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవద్దని సూచించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్.బి.ఓ. రీజియన్-3, మాదాపూర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ సైబరాబాద్, రెండో అంతస్తు, ఏకే, సికింద్రాబాద్ భవనం, సికింద్రాబాద్-500 003.

**బహిరంగ ప్రకటన**

శ్రీమతి వందన శర్మ, ఫ్లాట్ నెం. 104, అలంకృత రెసిడెన్సీ, ఖానాపేట్, హైటెక్స్ దగ్గర, హైదరాబాద్-500080.

**సర్వీసు నుంచి స్వచ్ఛందంగా పదవీ విరమణ**

1) ఇందుమూలంగా మేము తమరికి తెలియజేయునది ఏమనగా తేది:01-06-2020 నుంచి అనధికారికంగా కాంపిటెంట్ అథారిటీ నుంచి సెలవు పొందకుండా తమరు విధులకు గైర్హాజరవుతున్నారు. దీనికి సంబంధించి చీఫ్ మేనేజర్, హైటెక్ సిటీ బ్రాంచ్ వారు గైర్హాజరుకు గల కారణాలను నోటీసు ముట్టిన తేదీ నుంచి 30 రోజుల్లోపు తెలియజేయాలని కోరుతూ తమరికి తిరుగు రశీదు ద్వారా రిజిస్టర్డ్ పోస్టును తేది:05-07-2021న పంపించారు. నోటీసులో పొందుపర్చిన అంశాలకు సమ్మతించడంతో పాటుగా తమరు విధులకు హాజరు కావడంలో విఫలమయ్యారు. 2) పైన పేర్కొన్న నోటీసు పంపినప్పటికీ తమరు డ్యూటీకి హాజరు కాలేదు. దీని ప్రకారం తమరు బ్యాంక్ సేవల నుంచి స్వచ్ఛందంగా తేది:05-08-2021 నుంచి పదవీ విరమణ పొందినట్టుగా భావిస్తున్నాము. 3) ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ముట్టిన తేదీ నుంచి 15రోజుల్లోపు మూడు నెలల ఎమాల్యుమెంట్లు తిరిగి చెల్లించాలి, ఒకవేళ విఫలమైనట్టయితే మీ యొక్క టర్మినల్ బకాయిలను నిలిపివేయడం జరుగుతుంది మరియు తమరికి చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా నిలిపివేయనున్నాం, తమరిపై ఎలాంటి దురభిమానం లేకుండా బ్యాంక్‌కు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకొని మీ ద్వారా రావాల్సి ఉన్న ఇతర బకాయిలను కూడా రాబట్టుకునేందుకు సూట్ ఫైల్ చేస్తామని, బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి రాబడతామని తెలియజేయడమైనది.

తేది:05-01-2023, ప్రదేశం:సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఐ, ఆర్.బి.ఓ. రీజియన్-3, మాధాపూర్.



**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసీ గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004.ఫోన్: 040-2332 3923, 2332 3924.

టు,
మొహమ్మద్ అహ్మద్ పాషా, 16-5-365, ఫర్హత్ నగర్, డబీర్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500 004.
మొహమ్మద్ అహ్మద్ పాషా పేరిట ఉన్న లోన్ అకౌంట్ నెంబర్ 860972310000012 కు సంబంధించి ...

విక్రయించే విధానం: బహిరంగ వేలం ద్వారా
విక్రయం తేది: వార్తాపత్రికలో ప్రచురించిన తేదీ నుంచి 10రోజుల తర్వాత ఏదో ఒకరోజు
విక్రయించే సమయం: ఉదయం గం.11-00 నుంచి మధ్యాహ్నం గం.1-30 వరకు
రిజర్వ్ ధర: రూ.0.42 లక్షలు

తేది:04-01-2023 అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్



**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసీ గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004.ఫోన్: 040-2332 3923, 2332 3924.

టు,
సయ్యద్ ఫిరోజ్, 1-8-413/ఎ, దేవ్జీ ప్రకాష్ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500 016.
సయ్యద్ ఫిరోజ్ పేరిట ఉన్న లోన్ అకౌంట్ నెంబర్ 860972310000034 కు సంబంధించి ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ ప్రకారం విక్రయ ప్రకటన , వాహనం యొక్క వివరాలు: మారుతీ స్విఫ్ట్ డిజైర్ ...

విక్రయించే విధానం: బహిరంగ వేలం ద్వారా
విక్రయం తేది: వార్తాపత్రికలో ప్రచురించిన తేదీ నుంచి 10రోజుల తర్వాత ఏదో ఒకరోజు
విక్రయించే సమయం: ఉదయం గం.11-00 నుంచి మధ్యాహ్నం గం.1-30 వరకు
రిజర్వ్ ధర: రూ.0.47 లక్షలు

తేది:04-01-2023 అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్



**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసీ గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004.ఫోన్: 040-2332 3923, 2332 3924.

టు,
మొహమ్మద్ మొయిజ్ పాషా, 16-5-364/1, ఫర్హత్ నగర్, డబీర్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500 086.

విక్రయించే విధానం: బహిరంగ వేలం ద్వారా
విక్రయం తేది: వార్తాపత్రికలో ప్రచురించిన తేదీ నుంచి 10రోజుల తర్వాత ఏదో ఒకరోజు
విక్రయించే సమయం: ఉదయం గం.11-00 నుంచి మధ్యాహ్నం గం.1-30 వరకు
రిజర్వ్ ధర: రూ.0.40 లక్షలు

తేది:04-01-2023 అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్



ఫామ్ నెంబర్ ఆర్ఎస్‌సి- 4
(రూల్-3(3)ను అనుసరించి)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
సిపి నెం.60/66/హెచ్‌డిబి/2022
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 52తో పాటు చదవదగిన సెక్షన్ 66 విషయంలో
మరియు దీనితో పాటు పొందుపర్చబడిన రూల్స్‌కు అనుగుణంగా
మరియు
సిడిజె గ్లోబల్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ యొక్క ఈక్విటీ వాటా మూలధనం తగ్గింపు విషయంలో
సిడిజె గ్లోబల్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ ..............పిటిషనర్ కంపెనీ

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట పైన పేర్కొన్న అప్లికంట్ కంపెనీ ద్వారా దాఖలుచేయబడిన కంపెనీ పిటిషన్ సిపి నెం.60/66/2022 అప్లికేషన్‌లో మూలధన వాటాను రూ.252,65,65,410/- (రూపాయలు రెండు వందల యాభై రెండు కోట్ల అరవై ఐదులక్షల అరవై ఐదు వేల నాలుగు వందల పది మాత్రమే) నుంచి డివిడెండ్‌ను రూ.182,88,90,990/- (రూపాయలు ఒక వంద ఎనభై రెండు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల తొంభై వేల తొమ్మిది వందల తొంభై మాత్రమే) తగ్గించాలని కోరుతూ 02 జనవరి, 2023 తేదీన పిటిషన్ దాఖలు చేయడం జరిగింది.

కంపెనీ పిటిషన్ దాఖలు చేసే సమయానికి అనగా 13-12-2022 తేదీన క్రెడిటార్ల పేరు. కాబట్టి వ్యక్తిగత క్రెడిటార్లకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు. ఏదేమైనప్పటికీ, కంపెనీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత మరియు ఈప్రకటన జారీ చేసే సమయానికి, క్రెడిటార్లు ఒకవేళ ఉన్నట్లయితే కంపెనీ పిటిషన్ పట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్టయితే, తక్షణమే దీన్ని (సంబంధిత డాక్యుమెంట్లతో పాటుగా) పంపించాలి. ఈ క్రమంలో అతడి పేరు మరియు చిరునామా మరియు అధీకృత ప్రతినిధి యొక్క పేరు మరియు చిరునామా, ఒకవేళ ఉన్నట్లయితే, దిగువ పేర్కొన్నఅధీకృత సంతకందారు యొక్క రిజిస్టర్డ్ కంపెనీ కార్యాలయం చిరునామా: 4వ & 5వ అంతస్తు, 12బి భవనం, సంధ్యా ప్రాపర్టీస్-ఎస్ఇజెడ్ మైండ్‌స్పేస్, సైబరాబాద్, సర్వే నెం.64పార్ట్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081 చిరునామాకు ఈ నోటీసు తేదీ నుంచి మూడు (3) నెలల్లోపు సమర్పించాలి.

ఒకవేళ నిర్దిష్ట గడువులోపు ఎలాంటి అభ్యంతరం రాకపోయినట్లయితే పైన పేర్కొన్న పిటిషన్‌కు సంబంధించి అన్ని పిటిషన్లను కంపెనీ యొక్క మూల ధన వాటా తగ్గింపునకు సంబంధించి పైన పేర్కొన్న పిటిషన్‌లోని అన్ని ప్రొసీడింగ్స్ సరైనవిగా భావించాల్సి ఉంటుంది.

మరో విషయమేమిటంటే పైనపేర్కొన్న అప్లికేషన్‌పై గౌరవట్రిబ్యునల్ ఎదుట 10-04-2023 తేదీన విచారణ చేపట్టనుంది. ఒకవేళ ఎవరైనా క్రెడిటార్ విచారణకు హాజరు కావాలని ఒకవేళ భావించినట్టయితే, అతను అతని యొక్క అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో పంపించాల్సి ఉంటుంది.

సం/- నితిన్ కుమార్ బోహ్రా
కంపెనీ సెక్రెటరీ
సిడిజె గ్లోబల్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-01-2023



**ట్రిలియన్ లోన్స్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్**
చిరునామా: ఫ్లోర్, బి-104, ది క్యూబ్, ఏ/2.ఎం.రోడ్, హసన్ పాడ రోడ్, మరోల్ అంథేరి ఈస్ట్, ముంబయి సబర్బన్, మహారాష్ట్ర-400059

**బంగారు వేలం ప్రకటన**

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలోని తనఖాపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం దిగువ పేర్కొన్న తేదిన వేలం కేంద్రం వద్ద నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. లేఖ ద్వారా తెలియ జేయబడినప్పటికీ వారి బంగారు రుణ మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందిన డిఫాల్ట్‌చెందిన ఖాతాదారుల బంగారు ఆభరణాలు వేలం నిర్వహించబడుతున్నది. వేదిక లేదా వేలం తేదిలో (ఏవేని) మార్పులు ఉన్నచో వేలం కేంద్రం వద్ద ప్రదర్శించబడును. వేలంవేయని వస్తువుల వేలం కేంద్రం వద్ద వివరాలను తెలియజేసిన తరువాత తదుపరి పని రోజుల్లో వేలం ఉంటుంది.

వేలం కేంద్రం వద్ద **13.01.2023**న **ఉ.11.00**గం.ల నుండి వేలం నిర్వహించబడు తనఖాపెట్టిన జాబితా దిగువ విధంగా ఉంది:

**బంగారు రుణ ఖాతా నెం.లు**

BPGL2022021443815, BPGL2022030852438, BPGL2022031353960, BPGL2022032458175, BPGL2022032558571, BPGL2022032859530, BPGL2022040160541, BPGL2022040962917, BPGL2022040361052, BPGL2022041163451, BPGL2022041263676, BPGL2022041664631, BPGL2022041464182, BPGL2022041965145, BPGL2022020438661, BPGL2022042266116, BPGL2022042566414, BPGL2022031153239, BPGL2022043068030, BPGL2022050569862, BPGL2022050469345, BPGL2022022548614, BPGL2022051172473, BPGL2022051373333, BPGL2022051774801, BPGL2022051774690, BPGL2022051875049, BPGL2022052377639, BPGL2022020539340, BPGL2022052076203, BPGL2022051975592, BPGL2022052879838, BPGL2022052779290, BPGL2022053180958, BPGL2022021041773, BPGL2022052879854, BPGL2022060281721, BPGL2022060482643, BPGL2022060884776, BPGL2022042967670, BPGL2022061589098, BPGL2022061690176, BPGL2022061891367, BPGL2022062293321, BPGL2022062293396, BPGL2022062192933, BPGL2022062494490, BPGL2022062393923, BPGL2022061589250, BPGL2022062192838, BPGL2022063099143, BPGL2022052075917, BPGL20220701100355, BPGL20220709105024, BPGL2022032458202, BPGL20220713106793, BPGL2022021544413, BPGL20220715107555, BPGL20220714107492, BPGL20220702100940, BPGL20220715107939, BPGL20220715107829, BPGL2022050971690, BPGL20220718109340, BPGL20220709104988, BPGL2022051875171, BPGL20220720110430, BPGL20220724112194, BPGL20220729114080, BPGL20220801115484, BPGL20220801115494, BPGL20220730114675, BPGL20220810118631.

**వేలం కేంద్రం హైదరాబాద్ చిరునామా:**
సిఎంసి (లోయర్ ట్యాంక్‌బండ్), డోర్ నెం:01-02-626 నుండి 629, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ దగ్గర, హైదరాబాద్-500080.

గమనిక: వేలం తేది.**13 జనవరి, 2023**కు ముందుగా ఖాతాదారులు తమ బంగారు ఆభరణాలను విడిపించుకోవచ్చు.

ఆసక్తిగల బిడ్డరుదారులు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు జిఎస్‌టి సర్టిఫికేట్‌ను సమర్పించాలి. వేలం యొక్క అదే రోజున నగదు/ అకౌంట్ ట్రాన్స్‌ఫర్ రూపంలో ధరావత్తు రూ.50,000/-లను బిడ్డరుదారులు సమర్పించాలి (సఫలీకృతంకాని బిడ్డరుదారులకు రీఫండ్ చేయబడును).

మరిన్ని వివరాలకు దయచేసి సంప్రదించండి: **9004565501**

**ట్రిలియన్ లోన్స్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్**
మేనేజర్/ అధీకృత సంతకందారు



**SPACENET ENTERPRISES INDIA LIMITED**
[CIN: L72200TG2010PLC068624]
Regd. Office: Plot No.114, Survey No.66/2, Street No.03, Raidurgam, Prasanth Hills, Gachibowli,Nav Khalsa, Serilingampally, Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.Tel: 040 29345781,E-mail: cs@spacenetent.com, Website: http://spacenetent.com/

**అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) & కటాఫ్ తేది & పుస్తక ముగింపు & ఇ-ఓటింగ్ ప్రకటన**

డియర్ మెంబర్స్,

1) ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే సమానుసారంగా సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ") (ఇకమీదట ఉమ్మడిగా "సర్క్యులర్లు"గా పేర్కొబడును) చే జారీచేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, తేది.13 మే, 2022తో మరియు ఇతర సంబంధిత సర్క్యులర్లతో చదవగల కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.లు 14/2020 తేది.8 ఏప్రిల్, 2020, 17/2020 తేది. 13 ఏప్రిల్, 2020, 20/2020 తేది.5 మే, 2020, 02/2021 తేది.13 జనవరి, 2021, 21/2021 తేది.14 డిసెంబర్, 2021 మరియు 02/2022 తేది.5 మే, 2022 మరియు జనరల్ సర్క్యులర్ నెం.లు 11/2022 తేది.28 డిసెంబర్, 2022 మరియు అందులోని రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని నియమాలను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి") /ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా శనివారం, 28 జనవరి, 2023న మ.02.00 (ఐఎస్‌టి) స్పేస్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ యొక్క సభ్యుల అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) నిర్వహించుటకు కంపెనీకి 30 సెప్టెంబర్, 2023 వరకు వీడియో కాన్ఫరెన్స్ ("వీసి") లేదా ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా ఇజిఎం నిర్వహించుటకు అనుమతి ఉంది.

2) ఎంసిఏ సర్క్యులర్లు, సెబీ సర్క్యులర్లు మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015ను అనుసరించి, సభ్యులకు ఇజిఎం నోటీసు యొక్క ఫిజికల్ కాపీలను పంపించుటకు అవసరమైన డిస్పెన్స్ చేయబడినది. రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) లేదా వారి సంబంధిత డిపాజిటరీలు (డిపిల)తో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిలకు అర్హ సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానంచే పంపబడును. ఇజిఎం నోటీసు కంపెనీ వెబ్‌సైట్: http://spacenetent.com మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotinginida.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

3. ఇ జిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ & ఇ-ఓటింగ్ కొరకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వీసి& ఓఏవిఎం ద్వారా ఇజిఎం సౌకర్యం కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్(ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)తో ఒప్పందంలోకి కంపెనీ ప్రవేశించింది.

4. సభ్యులు గమనించాల్సిందేమనగా:

ఎ) ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ & వీసి/ ఓఏవిఎం వసతి ద్వారా ఇజిఎంలో పాల్గొనుటకు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఇ-ఓటింగ్ నిమిత్తం సభ్యుల అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది, శనివారం, 21-01-2023.

బి) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: సోమవారం, 23-01-2023న ఉ.09.00 గం.లు (ఐఎస్‌టి).

సి) రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది & సమయం: శుక్రవారం, 27-01-2023న సా.05.00 గం.లు (ఐఎస్‌టి).

డి) కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం, 22.01.2023 నుండి శనివారం, 28.01.2023 వరకు (రెండు రోజులతో) మూసియుండును.

ఇ) కంపెనీ వాటాలు కొనుగోలుచేసిన మరియు ఇజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది శనివారం, 21-01-2023 నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, helpdesk.evoting@cdslindia.comకు అభ్యర్థను పంపించుటచే యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచును.

ఎఫ్) సభ్యులు వీసి/ఓఏవిఎం వసతి ద్వారా మాత్రమే ఇజిఎంలో హాజరుకావాలి మరియు పాల్గొనాలి మరియు ఇజిఎం వద్ద వీసి/ఓఏవిఎం & రిమోట్ ఇ-ఓటింగ్ &ఇ-ఓటింగ్ ద్వారా ఇజిఎంలో పాల్గొనుటకు సూచనలు ఇజిఎం నోటీసులో పేర్కొనబడినవి.

జి) కంపెనీ/ డిపాజిటరీలతో ఇమెయిల్/ మొబైల్ నెం.లను నమోదుచేయని అర్హ వాటాదారులకు విధానం:

1) భౌతిక వాటాదారుల కొరకు: దయచేసి అవసరమైన వివరాలు అనగా వాటాదారు పేరు, షేర్ సర్టిఫికేట్ స్కాన్‌చేసిన కాపీ (ఫ్రంట్ & బ్యాక్), పాన్ (పాన్ కార్డు యొక్క సెల్ఫ్-అటెస్టెడ్ స్కాన్‌చేసిన కాపీ), ఆధార్ (ఆధార్ కార్డు యొక్క సెల్ఫ్-అటెస్టెడ్ స్కాన్‌చేసిన కాపీ)లను ఇమెయిల్ ఐడి: cs@ spacenetent.com లేదా rta@cilsecurities.com లకు మెయిల్ ద్వారా పంపించాలి.

2) డిమాట్ వాటాదారుల కొరకు: మీ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)తో మీ ఇమెయిల్ ఐడి & మొబైల్ నెం.ను దయచేసి అప్‌డేట్ చేసుకోవాలి.

3) వ్యక్తిగత డిమాట్ వాటాదారులకు: మీ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)తో మీ ఇమెయిల్ ఐడి & మొబైల్ నెం.ను దయచేసి అప్‌డేట్ చేసుకోవాలి, ఇది డిపాజిటరీ ద్వారా ఇ-ఓటింగ్ & వర్చువల్ మీటింగ్‌లో పాల్గొను సమయంలో తప్పనిసరి.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టమ్ నుండి ఇ-ఓటింగ్ & ఇజిఎంకు హాజరుకు సంబంధించిన ఏదేని ప్రశ్నలు లేదా సమస్యలను మీరు కలిగియున్న విషయంలో helpdesk.evoting @cdslindia. comకు ఇమెయిల్ చేయాలి లేదా టోల్ ఫ్రీ నెం.1800 22 55 33 పై కాల్ చేయండి.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ వసతికి సంబంధించిన ఏదేని సాధకబాధకల వీరికి తెలియజేయండి: శ్రీ రాకేష్ దల్వి, సీనియర్ మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషిమార్గ్, ల్యోయర్ ప్యారెల్(ఈస్ట్), ముంబయి-400013 లేదా helpdesk.evoting@cdslindia.com కుమెయిల్ చేయండి లేదా టోల్ ఫ్రీ నెం.1800225533 పై కాల్ చేయండి.

5) పైన పేర్కొన్న అంశానికి సంబంధించి ఏదేని సహాయానికి లేదా ఏదేని విషయానికి సభ్యులు cs@ spacenetent.com కు ఇ-మెయిల్ వ్రాయుట ద్వారా సంప్రదించవచ్చు.

For Spacenet Enterprises India Limited
సం/-
ఎం. చౌడ రెడ్డి
కంపెనీ సెక్రటరీ

తేది : 06-01-2023
ప్రదేశం : హైదరాబాద్



**స్వాధీనతా ప్రకటన**

**ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీస్: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098.

ఏదైతే, సెక్యూర్డు క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (రూల్ 3)తో చదువగల సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఆ తరువాత, సెక్యూర్డు క్రెడిటర్స్, SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద అసైన్‌మెంట్ అగ్రిమెంట్‌ను అనుసరించి (ఇకమీదట "EARC" గా పేర్కొనబడును) యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో స్వంతగా/ వ్యవహరిస్తున్న ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి ఫైనాన్షియల్ అసెట్స్‌ను కేటాయించింది. సెక్యూర్డు క్రెడిటర్ యొక్క షూస్‌లోకి EARC ప్రవేశించింది మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్, గ్యారంటీలు, తాకట్టు క్రిందగల వాటితోపాటుగా ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించి సెక్యూర్డు క్రెడిటర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంట్రెస్ట్‌ను రుణగ్రహీత సంబంధించి EARC వారికి ఇవ్వబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని అన్ని హక్కులను EARC వినియోగిస్తుంది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న తేదిన దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత యొక్క శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఎవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

| క్ర. సం. | అసైనర్ పేరు | ట్రస్టు పేరు | రుణ ఖాతా నెంబరు | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత(ల) పేరు | మొత్తం & డిమాండ్ నోటీసు తేది | స్వాధీనతా తేది | స్వాధీనతా స్థితి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ | EARC TRUST SC 451 | LHYD0HL00000 68196 | 1. శ్రీ.వారణాసి సాయి దినాకర్ (రుణగ్రహీత) 2. శ్రీమతి రమ్య సాయి నోరి (సహ-రుణగ్రహీత) | 25.08.2022 and Rs. 24,41,936.28 | 03.01.2023 | లాంఛనప్రాయ స్వాధీనత |

**ఆస్తి యొక్క వివరాలు:** శ్రీ క్రిష్ణ దేవరాయ నగర్, మదీనగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వే నెం.117, 151 మరియు 152లోని ప్లాట్ నెం.35, 42 & 43 పైగల 852.6చ.గ.లకుగాను 22.00చ.గ.లు లేదా 18.39 చ.మీ.ల విస్తీర్ణపు విభజింపబడని స్థల భాగంతోసహా 665.00 చ.అ.ల నిర్మితమైన ఏరియాతో ప్రస్తుతం "తేజస్వి ఎస్టేట్స్"గా తెలిసిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.408 మొత్తం మరియు **పూర్తి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి స్థలం, **దక్షిణం:** ప్లాట్‌నెం.41& ప్లాట్ నెం.36, **తూర్పు:** 30-0" వెడల్పు రోడ్డు, **పడమర:** 30-0" వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.404, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** 5'-0" వెడల్పు కారిడార్.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 04-01-2023 ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

సంపాదకీయం

# అమెరికా స్పీకర్ ఎన్నిక - ఫాసిస్టు శక్తుల ముప్పు!

అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న పచ్చి మితవాదుల (అక్కడి మీడియా, వామపక్ష శక్తులు వారిని ఫాసిస్టులని వర్ణిస్తున్నారు) ప్రభావం మరోసారి వెల్లడైంది. రిపబ్లికన్ పార్టీ నేత డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలను గుర్తించేందుకు నిరాకరించి 2021 జనవరి 6న తన అనుచరులను వాషింగ్టన్ నగరంలోని పార్లమెంటు భవనంపై దాడిచేయించిన

> పార్లమెంటు వెలుపల ఉన్న ఫాసిస్టు బృందాలు కూడా మెకార్థీని ఖండిస్తూ ప్రకటనలు చేస్తున్నాయి. పైకి ట్రంప్ మాత్రం తన మద్దతు మెకార్థీకే అంటున్నాడు. స్పీకర్ ఎన్నిక జరగకుండా ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసేందుకు, వివిధ పార్లమెంటరీ కమిటీలను ఏర్పాటు చేసేందుకు, సమీక్షలు, విచారణలు జరిపేందుకు అవకాశం లేదు.

సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే శక్తులు పార్లమెంటులో మెజారిటీ సాధించటంతో స్పీకర్‌గా తమ చెప్పుచేతల్లో ఉండేవారిని ఎన్నుకోవాలని పట్టుబడుతున్నాయి. దాంతో 118వ ప్రజాప్రతినిధుల సభ (కాంగ్రెస్) చరిత్రలో అసాధారణ ఉదంతం పునరావృతమైంది. పార్లమెంటు ఎన్నికలు జరిగిన తరువాత కొత్త సభ స్పీకర్‌ను ఎన్నుకోవటం తెలిసిందే. దాని కోసం మంగళ, బుధవారాల్లో ఆరుసార్లు ఓటింగ్ జరిగినా అవసరమైన ఓట్లు రాకపోవటంతో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. తలెత్తిన వివాదం టీకప్పులో తుపానులా సమసి పోతుందా లేక మరికొన్ని రోజులు కొనసాగుతుందా అన్నది చూడాల్సి ఉంది.

1855లో 34వ పార్లమెంటు స్పీకర్ ఎన్నికలో తగినన్ని ఓట్లు రాక రెండు నెలల పాటు వాయిదా పడి తరువాత రాజీ మార్గంగా ఒక చిన్న పార్టీ సభ్యుడిని ఎన్నుకున్నారు. దానికి ఆ నాడు ఒక సైద్ధాంతిక ప్రాతిపదిక ఉంది. దేశంలో బానిసత్వం, విదేశీ వలసలను అడ్డుకొనే అంశాలపై తలెత్తిన వివాదంపై ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రధానంగా బానిసల కొనసాగింపునకు అనుకూలమా ప్రతికూలమా అన్న ప్రాతిపదికన సమీకరణలు జరిగాయి. నాటి సభలో 234 స్థానాలకు గాను డెమోక్రాట్లకు 83, ప్రతిపక్షాలకు 100, అమెరికన్ల పేరుతో ఉన్న పార్టీలకు 51వచ్చాయి. నాటి నిబంధనల ప్రకారం స్పీకర్‌ను ఎన్నుకొనేందుకు అవసరమైన 133ఓట్లు ఎవరికీ రాలేదు, దాంతో1855 డిసెంబరులో సమావేశమైన ప్రజాప్రతినిధుల సభలో స్పీకర్ పదవికి 21మంది పోటీ పడ్డారు. ఆ వివాదం రెండు నెలలు కొనసాగి 1856 ఫిబ్రవరి రెండున వివిధ పార్టీలకు చెందిన వారు ఒక చిన్న పార్టీ సభ్యుడిని ఎన్నుకున్నారు. తరువాత 1923లో రిపబ్లికన్ పార్టీలో తలెత్తిన ముఠా కుమ్ములాటల కారణంగా తొమ్మిది సార్లు ఓటింగ్ జరిగిన తరువాత



స్పీకర్‌ను ఎన్నుకున్నారు. ప్రస్తుతం సభలోని 435మంది సభ్యులకుగాను ప్రతిపక్ష రిపబ్లికన్లకు 222, అధికార డెమోక్రాట్లకు 213మంది ఉన్నారు. మరొక పార్టీకి ప్రాతినిధ్యం లేదు. ఎన్నికకు సాధారణ మెజారిటీ 218ఓట్లు వచ్చిన వారు స్పీకర్ అవుతారు. తాజా ప్రతిష్టంభనకు అధికార పార్టీలోని కుమ్ములాటలతో పాటు, రిపబ్లికన్ పార్టీలోని ఫాసిస్టుల పట్టు అన్నది స్పష్టం.

రిపబ్లికన్ పార్టీ నేతగా ఉన్న కెవిన్ మెకార్థీ సీనియర్ నేత, రద్దయిన సభలో ఆ పార్టీ నేతగా పని చేశారు. ఈ సారి మెజారిటీ వచ్చినందున స్పీకర్ పదవిలో కూర్చుంటారని అందరూ భావించగా జరిగిన పరిణామాలు ఎప్పటి నుంచో ఆ పదవి కోసం ఎదురుచూసిన మెకార్థీకి తీరని పరాభవాన్ని మిగిల్చాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల తరువాత స్పీకర్‌కే అధికారాలు ఎక్కువ. తాను పోటీ నుంచి తప్పుకొనేది లేదని మెకార్థీ చెబుతున్నప్పటికీ వెనక్కు తగ్గి స్టీవ్ కాలైజ్‌కు మద్దతు ఇస్తారని వార్తలొచ్చాయి. కాలైజ్‌కు మద్దతు ఇస్తారా అనడిగితే నవ్వి వెళ్లాడు. మెకార్థీతో సహా రిపబ్లికన్ పార్టీ మొత్తం మితవాదులతో నిండి ఉంది. సభలోని రిపబ్లికన్లు 222 మందికి గాను అతగాడికి తొలి రెండు దఫాలు 203రాగా మూడవ సారి 202ఓట్లు మాత్రమే వచ్చాయి. తరువాత పెరిగినప్పటికీ అవసరమైన మెజారిటీ రాలేదు. ఇతగాడు డోనాల్డ్ ట్రంప్ మద్దతుదారు. జో బైడెన్ ఎన్నికను గుర్తించరాదని ఓటు వేసిన వారిలో ఒకడు. అయినప్పటికీ రిపబ్లికన్ పార్టీ పూర్తిగా ఫాసిస్టుల పెత్తనంలో కొనసాగాలని కోరుతున్నవారు అతన్ని ససేమిరా అంగీకరించేది లేదంటున్నారు. మధ్యలో అసలు మెకార్థీ ఎందుకు, మనలో ఒకరే ఉంటే పోలా అని ఫాసిస్టులు రంగంలోకి దిగినట్లు కనిపిస్తోంది. పార్లమెంటు వెలుపల ఉన్న ఫాసిస్టు బృందాలు కూడా మెకార్థీని ఖండిస్తూ ప్రకటనలు చేస్తున్నాయి. పైకి ట్రంప్ మాత్రం తన మద్దతు మెకార్థీకే అంటున్నాడు. స్పీకర్ ఎన్నిక జరగకుండా ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసేందుకు, వివిధ పార్లమెంటరీ కమిటీలను ఏర్పాటు చేసేందుకు, సమీక్షలు, విచారణలు జరిపేందుకు అవకాశం లేదు. పార్లమెంటుపై దాడి తరువాత కాపిటొల్ హిల్ భవనంలో మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. మంగళవారంతో ఆ గడువు ముగిసింది. తిరిగి పునరుద్దరణ నిర్ణయం తీసుకోకపోతే ఎంపీలు తమ వెంట మారణాయుధాలను తీసుకుపోవచ్చు. ఆ నిబంధన విధించటంపై కొందరు ఫాసిస్టు ఎంపీలు బహిరంగంగానే మండిపడ్డారు. ఆ నిబంధన లేకుంటే గతంలో అంతర్యుద్ధ సమయంలో మాదిరి పార్లమెంటు ప్రాంగణంలో హింసాకాండ జరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని కొందరు గుర్తు చేస్తున్నారు. స్పీకర్ ఎన్నికపై తాజా పరిణామాలు మరింత ప్రమాదకర పోకడలు, పరిణామాలకు నాంది అని చెప్పవచ్చు.



## రాముడు, హనుమంతుడు పార్టీ కార్యకర్తలు కాదంటున్న "అక్కమ్మ"

కొంత మంది జనం దేవుళ్లుగా భావిస్తున్న రాముడు, హనుమంతుడు, కృష్ణుడు వంటి వారిని బీజేపీ తమ కార్యకర్తలుగా మార్చిందని, ఆలయాలకు పరిమితం కావాల్సిన వారిని వీధుల్లోకి తెచ్చిందని, ఓట్ల కోసం వాడుకుంటున్నదని ఎవరైనా అంటే తమ మనోభావాలను దెబ్బతీశారని, తమ దేవుళ్లను కించపరుస్తున్నారని ఆ పార్టీ నేతలు, హిందూత్వ శక్తులుగా చెప్పుకొనేవారు వీధులకు ఎక్కుతారు. కానీ బీజేపీ నేత, మధ్య ప్రదేశ్ మాజీ సిఎం, మాజీ కేంద్ర మంత్రి ఉమా భారతి "రాముడు, హనుమంతుడు బీజేపీ కార్యకర్తలు కాదు, బీజేపీకి వారి మీద మేథోపరమైన(పేటెంట్) హక్కు లేదు" అంటే ఎక్కడా మనోభావాలు దెబ్బతిన్న దాఖలాలు లేవు. వీధుల్లో నిరసనలూ, మీడియాలో ప్రకటనలు లేవు, సన్యాసినులుగా ఉన్నవారు అలా మాట్లాడతారు, పట్టించుకోనవసరం లేదని బీజేపీ నేత సమర్థనకు దిగారు. అంటే కాషాయదుస్తులు వేసుకున్నవారు, హిందూత్వ శక్తులుగా ఉన్న వారు ఏం మాట్లాడేందుకైనా వారికి పేటెంట్ హక్కు ఉన్నదని అనుకోవాలా?

అయ్యప్ప స్వామి పుట్టుక గురించి చాగంటి ప్రవచనాల్లో భక్తిపారవశ్యంతో చెప్పినా, నాస్తిక సంఘం కార్యకర్త బైరి నరేష్ మొరటుగా చెప్పినా భాష తేడా తప్ప పుట్టుక తీరుతెన్నులను, పురాణాల్లో చెప్పినదాన్ని ఇద్దరూ మార్చలేదు. ఒకరు శాస్త్ర విరుద్దమైన దాన్ని అందంగా చెబితే, మరొకరు శాస్త్ర విరుద్దంగా చేస్తున్న ప్రచారాన్ని కటువుగా అవహేళన చేశారు. చాగంటి ప్రవచించినదానిని ఆమోదిస్తున్నట్లు సభ్యసమాజం మౌనంగా ఉంది, అదే సమాజం నాస్తికుడు చెప్పినదాని మీద రచ్చ రచ్చ చేస్తున్నది. అందరినీ పుట్టించేదీ ఆ దేవుడే, అతడి లీలలు ఎప్పుడు ఎలా ఉండేదీ తెలియదు, ఎవరి పాపకర్మములను బట్టి వారికి ప్రాప్తం ఉంటుందని త్రికరణశుద్దిగా నమ్మే వారే నిజమైన హిందువులు అనుకుంటే... చాగంటిని, బైరి నరేష్‌ను పుట్టించిందీ ఆ దేవుడే, అదీ ఒకే గడ్డ మీద అని సరిపెట్టుకోలేదు. తాము నమ్మే విధాతకు వదలి పెట్టలేదు, కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొనేందుకూ చూశారు.

ఇక సన్యాసిని ఉమా భారతి సంగతికొస్తే... డిసెంబరు 25న ఆమె భోపాల్ పట్టణంలో లోధీ సామాజిక తరగతికి చెందిన వివాహ వయస్సు వచ్చిన యువతీ, యువకుల సమావేశంలో మాట్లాడారు. ఆమె ప్రవచించిన అంశాల వీడియో రెండు రోజుల తరువాత సామాజిక మాధ్యమంలో దర్శనమిచ్చింది. దాని మీద వచ్చిన వార్తలకు, తరువాత ప్రకటనల మీద మచ్చుకు కొన్ని శీర్షికలు ఇలా ఉన్నాయి. "ప్రభువు రాముడు, హనుమంతుడు బీజేపీ కార్యకర్తలు కాదు: కాషాయ పార్టీపై అలిగిన ఉమా భారతి ధ్వజం" ఇండియా టుడే. "ప్రభువు రాముడు, హనుమంతుడిపై బీజేపీకి పేటెంట్ లేదు : కేంద్ర మాజీ మంత్రి ఉమా భారతి" టైమ్స్ ఆఫ్ ఇండియా. "రాముడు, హనుమంతుడిపై పేటెంట్ హక్కు లేదు : బీజేపీపై ఉమా భారతి దురదగొండి వ్యాఖ్య" హిందూస్తాన్ టైమ్స్.

ఉమా భారతి ఆ సమావేశంలోనూ విడిగా ట్వీట్ల ద్వారా, ఇతరంగా వెలిబుచ్చిన అంశాల సారం ఇలా ఉంది.... "జన సంఘానికి (జనతా పార్టీ నుంచి ఏర్పడిన బిజెపి పూర్వ పార్టీ) ముందే మొఘలులు, బ్రిటిష్ వారు రాక ముందే ఈ దేవతలు ఉన్నారు. వారికి కులం, మతం లేదు. వారిని ఇతరులెవరూ పూజించ రాదనే తప్పుడు భావనను బీజేపీ వదులుకోవాలి. బీజేపీ వేదిక నుంచి అందరినీ ఓటు అడుగుతాను. లోధీ సామాజిక తరగతి అన్ని వైపులా పరికించి తమకు ఏది ప్రయోజనమో చూసుకొని ఏ పార్టీ వారికైనా ఓటు వేసుకోవచ్చు. మీరు బీజేపీ కార్యకర్తలు కాకుంటే రాజకీయ బంధాలేమీ లేవు. రాముడు, త్రివర్ణాలు, గంగ, ఆవు మీద తనలో భక్తిని పెంపొందించింది బీజేపీ కాదు, అది తనలో అంతకు ముందే అంతర్లీనంగా ఉంది. విశ్వాసాన్ని రాజకీయ లబ్దికి అతీతంగా చూడాలి."

లోధీ సామాజిక తరగతి బీజేపీకి ఓటు వేయాలన్న కట్టుబాటేమీ లేదన్న ఆమె ప్రకటన ఆ పార్టీకి శుభవార్త కాదు. లోధీ సామాజిక తరగతి సమావేశంలో మాట్లాడిన అంశాల మీద నాలుగు రోజుల తరువాత ఆమె స్పందిస్తూ అలా మాట్లాడినందున వాటిని ఖండించాల్సిన అవసరం లేదన్నారు. కొంతకాలంగా రాష్ట్ర బీజేపీలో ప్రచ్ఛన్న పోరు సాగుతోంది.

తాను తిరిగి మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి రావాలని చూసిన ఉమా భారతిని అక్కడి నేతలు అంగీకరించలేదు. దాంతో తాను 2019 ఎన్నికల్లో పోటీ చేసేది లేదని ఆమె బెట్టుచేశారు. ఇదే అదునుగా భావించి సరే మీ ఇష్టం మీ మనోభావాన్ని గౌరవిస్తున్నాం అన్నట్లుగా మరో మాట, బుజ్జగింపుల వంటివేమీ లేకుండా ఆమెను పక్కన పెట్టారు. తరువాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ నుంచి ఫిరాయింపులను ప్రోత్సహించి బిజెపి తిరిగి మధ్య ప్రదేశ్‌లో పాగావేసింది. మరోసారి ఉమా భారతిని వ్యతిరేకించే శివరాజ్ సింగ్ చౌహాన్ సిఎం గద్దెపై కూర్చున్నారు. అప్పటి నుంచి ఆమె తన నిరసన గళాన్ని వెల్లడిస్తూనే ఉన్నారు. ఈ పూర్వరంగంలో ఆమె లోధీ సామాజిక తరగతిని వేరే దారి చూసుకోమని చెప్పడానికి ఉపయోగించిన మాటలివి. ఇవి బీజేపీలో కుమ్ములాటలను మరింతగా పెంచుతాయి. రాష్ట్రంలో ఓబిసి తరగతుల్లో సగం మంది ఉన్న ఈ సామాజిక తరగతి బుందేల్ ఖండ్, ఇతర ప్రాంతాల్లో ఎన్నికలను ప్రభావితం చేసేదిగా ఉంది.

తనకు దక్కాల్సిన సిఎం పీఠాన్ని శివరాజ్ సింగ్ చౌహాన్ అధిష్టించారన్న కసితో ఉన్న ఉమా భారతి ఒక సందర్భంలో బచ్చా చోర్ అన్నారు. అంతే కాదు, నేను ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని మరొకరు నడుపుతున్నారంటూ బహిరంగంగానే చెబుతారు. ప్రధాని మోడీ గురించి కూడా ఆవిడ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇక్కడ గుర్తుచేసుకోవచ్చు. "అతను నాకు 1973 నుంచీ తెలుసు. అతను వికాస పురుషుడు కాదు వినాశ పురుషుడు. జీడీపీ వృద్ధి గురించి దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారిని ఎగువకు తెచ్చానని అతను చెప్పుకుంటున్నది బూటకం. గుజరాత్‌లో రాముడు లేడు రోటీ లేదు. వినాశ పురుషుడి బారి నుంచి దాన్ని విముక్తి చేయాలి. మీడియా కావాలని అతన్ని పెద్దగా చేసింది" అని మోడీ గురించి చెప్పారు. ఇవన్నీ తెలిసిన నరేంద్రమోడీకి ఆమెపట్ల సానుకూలత లేకున్నా బిసిల ఓట్ల కోసం మంత్రి పదవి కూడా ఇచ్చారు. మోడీ అయినా, ఉమాభారతి అయినా అవసరాలను బట్టి వ్యవహరించడంలో బీజేపీవారి తీరేవేరు కదా..!

- సత్య

# సంత్ కబీర్ మానవ వాద కవితలు

సాధారణ శకం పదిహేనవ శతాబ్దానికి చెందిన సంత్ కబీర్‌దాస్ బహుజన తాత్వికుడు, కవి. ఆనాటి సామాజిక స్థితిగతులపై తన దృఢమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చినవాడు. విచారించవల్సిన విషయమేమంటే ఆరు శతాబ్దాల తర్వాత, నేటి సమాజంలో జన బాహుళ్యం, ఆయన ఆలోచనలతో పోలిస్తే ఇంకా వెనకబడే ఉన్నారు. ఇంకా మూఢ నమ్మకాల్లో మునిగితేలుతున్నారు. ఇంకా బ్రాహ్మణవాద కుట్రల్లోంచి బయటపడలేక పోతున్నారు. సంత్ కబీర్ దాస్ తన భావాల్ని ఆనాటి హిందీ భాషలో నాటి స్థితిగతుల్ని 'దోహే' అనే కవితా ప్రక్రియలో ప్రకటించాడు. అందులో కొన్ని నేనిక్కడ పొందుపరుస్తున్నాను. హిందీ తెలిసిన వారికి అర్థం చేసుకోవడం సులభమే. చేసుకోని వారి కోసం నేను ఇక్కడ తెలుగు సారాంశం ఇస్తున్నాను. చేయవల్సిందల్లా ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవడమే. వైజ్ఞానిక ప్రగతి సాధించుకున్న 21వ శతాబ్దంలో జీవిస్తూ, అత్యాధునికులై ఉండి - ఈ కాలానికి తగినట్టు ఆలోచిస్తున్నారా? లేక ఆరువందల ఏండ్లకు పూర్వం జీవించిన సంత్ కబీర్ స్థాయిని కూడా అందుకోలేకపో తున్నారా? అన్నది ఎవరికి వారు ఆలోచించుకోవాల్సిందే!



డాక్టర్ దేవరాజు మహారాజు

**పాత్తర్ పూజే హరీ మిలే, తొమ్మై పూజూ పహాడ్‌॥**
**ఘర్ కి చాకీ కోయీన పూజే జొకొ పీస్ ఖాయే సంసార్‌॥**

రాయిని పూజిస్తే హరి (దేవుడు) దొరుకుతాడని అనుకుంటే, చిన్న రాయినే ఎందుకూ? నేను పెద్ద గుట్టనే పూజిస్తా. అయినా, దేవుడు కనబడడమన్నది అబద్ధం. అయితే, ఇంట్లో రోజూ ధాన్యాన్ని పిండిగొట్టి ఆకలి తీర్చే విసుర్రాయి కూడా రాయే. దాన్ని ఎవరూ గుర్తించరు. అవసరమైన వాటిని వదిలేసి, అనవసరమైన వాటికి ప్రాధాన్యమిస్తున్నారని సంత్ కబీర్ చెపుతున్నాడు. ప్రాణాన్ని నిలబెట్టేది, జీవితాన్ని కొనసాగించేది విసుర్రాయి. అది ఓ మూలపడి ఉంటుంది. విసుర్రాయితో పోలిస్తే పూజించే రాయికి ఏమాత్రం విలువలేదన్న సత్యాన్ని ఆయన స్పష్టంగానే చెప్పాడు.

**మాటీక ఏక్ నాగ్ బనాకె పూజేలోగ్ లుగాయా॥**
**జిందా నాగ్ జబ్ ఘర్ మె నికలే లేలాఠీ ధమ్ కాయా॥**

మట్టితో నాగుపాము బొమ్మ చేసుకుని ఇంట్లో పూజించే జనం - నిజంగానే పాము ఇంట్లో కొస్తే ఏం చేస్తారూ? పూజిస్తారా? కర్ర తీసుకుని బయటికి తరిమేస్తారు. లేదా చితక్కొట్టి చంపేస్తారు. తమ క్షేమం తాము చూసుకుంటారు. దీనితో ఏం అర్థమవుతుందీ? నిజాన్ని పారద్రోలి, అబద్దాన్ని పూజించడం మనుషుల లక్షణం - అని తెలుస్తోంది కదా? ఎందుకీ పిచ్చి ప్రవృత్తి? ప్రేమ, సమర్పణ భావం లేకుండా ఊరికే భయపడి దైవాన్ని పూజించడం మూర్ఖత్వం కదా? అన్నది కబీర్ భావన!

> ధీరే ధీరే రే మనా, ధీరే సబ్ కుచ్ హెూయ్‌।
> మాలీ సీంచే సౌ ఘడా, రుత్ ఆయే ఫల్ హెూయ్‌॥
> చెట్లకు తోటమాలి రోజుకు వందకుండల నీళ్ళు పోసినా, రుతువు రాకముందే ఫలాలు రావుకదా? అని చెప్పడం దేనికంటే... ఏదైనా క్రమ క్రమంగా జరుగుతుందని చెప్పడం కొరకే - మన తొందరకు ఏవీ ఉన్నఫళంగా అయిపోవు. వర్గపోరాటాలైనా, ఉద్యమాలైనా, ఏదైనా - దేనికి పట్టే సమయం దానికి పడుతుంది. లక్షల సంవత్సరాలుగా జీవపరిణామం కొనసాగుతూ వస్తేగానీ, ఆధునిక మానవుడికి ఈ రూపం రాలేదు. లక్ష్యసాధన కూడా అంతే! అయితే అది నిరంతరం చేస్తూ ఉండాల్సిందే!

**ఐసీ బాణీ బోలియే మనక ఆపా ఖోయ్‌।**
**ఔరన్ కొ శీతల్ కరే ఆపహు శీతన్ హెూయ్‌॥**


ఎదుటివాడు ఏ జాతివాడు, ఏ మతం వాడు, ఏ ప్రాంతం వాడు అనేది చూడకుండా మనిషిని మనిషిగా గుర్తించి ప్రేమతో, గౌరవంగా మాట్లాడితే - మీ ఇద్దరి మధ్య సంబంధం చల్లగా ఉంటుంది. అనవసరంగా ఎదుటి వాణ్ణి అగౌరవ పరుస్తూ కోపం వెళ్ళగక్కితే - ఎదుటివాడు కూడా అదే పని చెయ్యొచ్చు కదా? అప్పుడు మీ పరిస్థితి ఏమిటీ? మీ విలువ మీ గౌరవం ఎక్కడ ఉంటుంది? ఈ చిన్న విషయం పాటించకనే కదా మన సమాజంలో మనువాదులు మనుషుల మధ్య అగాధాలు పెంచిందీ?

**తిన్ క కబహూ న నీందియె జో పావన్ తర్ హోయ్‌।**
**కబహూం ఉడీ ఆంఖిన్ పడే తొఫిర్ ఘనేరి హెూయ్‌॥**

దేని విలువ దానికి ఉన్నట్టే, ఎవరి విలువ వారికి ఉంటుంది. ఎదుటివారిని హీనంగా చూస్తే, అది మనల్నే దెబ్బతీయొచ్చు. కాలికింద అణిగి ఉండే ఎండుగడ్డి ముక్క ఎగిరివచ్చి కంట్లో పడితే అది ఎంత బాధాకరంగా ఉంటుంది? ఇక్కడ కవి కబీర్‌దాస్ ఎండుగడ్డి గురించి మాత్రమే చెప్పడం లేదు. మనుషుల్ని బానిసలుగా మార్చిన అగ్రవర్ణం గురించి చెపుతున్నాడు. నిమ్నవర్గాలు బలహీనులే కావొచ్చు. వారు తిరగబడితే అగ్రవర్ణ భూస్వాములు తట్టుకోగలరా? ప్రపంచంలో జరిగిన అణచివేతలు, తిరుగుబాట్లను కబీర్ చిన్న గడ్డిపరకతో జ్ఞప్తికి తెచ్చాడు. ప్రపంచ చరిత్రను ఒక వాక్యంలో వర్ణించడం కేవలం ఒక్క కవికి మాత్రమే చేతనవుతుంది.

**జాతీన పూఛో సాధూకి, పూఛ్ లీజియే జ్ఞాన్‌।**
**మోల్ కరో తల్ వార్ క పడా రహన్ దొ మ్యాన్‌॥**

జ్ఞానులు సహజంగా అతి సామాన్యంగా ఉంటారు. వారిని అడిగి కొంత జ్ఞానం సంపాదించుకోవాలి గానీ, నీ జాతి ఏది? నీ దే కులం? నువ్వు ఎక్కడివాడివి అంటూ ప్రశ్నల వర్షం కురిపించే వాడు అజ్ఞానే అయి ఉంటాడు. ఆత్మరక్షణ కోసం ఖడ్గం (తల్‌వార్) పనికొస్తుంది గానీ, ఖడ్గం దూర్చే (మ్యాన్) ఒర ఎందుకు పనికొస్తుందీ? అది రత్నాలతో పొదిగినది కావచ్చు.




కానీ, అది రక్షించలేదు. మెదడులో సరుకేమీ లేనప్పుడు ఎంత డాబుగా కనపడినా లాభం ఉండదు. సర్వసంగ పరిత్యాగి అయిన సాధువును నీ జాతి ఏమిటని అడగడం ఎంత అవివేకం? జాతులుగా, వర్ణాలుగా మనుషుల్ని విభజించిన వైదిక ధర్మం మీద కబీర్ ఈ విధంగా తన కవితా ఖడ్గాన్ని ప్రయోగించాడు.

బ్రాహ్మణవాదం ప్రచారం చేసిన వర్ణ వివక్షను, మూర్ఖపు ఆచారాలను అలాగే కొన్ని జీవన సత్యాలను కబీర్ తన దోహాలలో స్పష్టం చేశాడు. అప్పటికి, నాస్తిక వాదం, హేతువాదం, మానవవాదం లాంటి పదాలే పుట్టలేదు. అయినా, క్రాంతి దర్శి, దార్శనికుడు అయిన బహుజన మేధావి సంత్ కబీర్ అవన్నీ అయ్యాడు. తన సమకాలీన ప్రజానీకాన్ని ఆలోచించమని కోరాడు. ఇన్నేళ్ళ తర్వాత, ఇప్పటికీ ఆదర్శంగానే నిలబడి 'ఇకనైనా మేల్కొనండి. మీరేమిటో మీరు గుర్తించుకోండి' అని మనల్ని హెచ్చరిస్తున్నాడు. 'మనుషులంతా ఒక్కటే అని గ్రహించండి. భేద భావం విడనాడండి. మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు నిలుపుకొండి' అని ఎలుగెత్తి చాటుతున్నట్టుగా అనిపిస్తుంది. ఈ కాలానికి కూడా ఆయన స్ఫూర్తి ప్రధాతే నన్నది మనం గుర్తించుకోవాలి!

**మల్ మల్ ధోయే శరీర్ కొ ధోయే న మన్ క మైల్‌।**
**నహాయే గంగా, గోమతి, రహే బైల్ క బైల్‌॥**

మనసులోని మైలను శుభ్రం చేసుకోకుండా గంగా, గోమతి వంటి నదులలో స్నానం చేస్తే పుణ్యం వస్తుందని, మోక్షం లభిస్తుందని జనాన్ని ఊదరగొట్టిన వైదిక మత ఆచారాలను ఎద్దేవా చేశాడు కబీర్ దాస్. మనసులోని కల్మషాన్ని పోగొట్టుకోకుండా, మనసు నిర్మలం చేసుకోకుండా వరుస బెట్టి నదీ స్నానాలు చేసినంత మాత్రాన ఏం లాభం? ఖరీదైన మల్ మల్ గుడ్డను ఉతికినట్టు సున్నితంగా, సుతారంగా ఈ శరీరాన్ని పైపైన ఉతికితే ఏం లాభం? ఎన్ని పవిత్ర

> కబీరా కహే యె జగ్ అంధా, అంధీ జైసీ గాయ్‌।
> బచ్ డా థా సౌ మర్ గయా, ఝూటీ చామ్ చటాయె॥
> సమకాలీన ప్రపంచంలో, ముఖ్యంగా మన దేశంలో ప్రభుత్వాల పనితీరుకు దీన్ని అన్వయించుకోవచ్చు. ఆవు దూడ చనిపోతే, గడ్డితో ఆవుదూడ బొమ్మను తయారుచేసి... ఆవును మోసం చేసి, పాలు పితుక్కుంటారు... కదా? అలాగే, ప్రజలకు అందివ్వాల్సింది అందివ్వకుండా, వారి నుండి లాక్కునేది లాక్కోవడం నేటి రాజకీయ వ్యవస్థ చేస్తున్న పని. దేశ ప్రజల ముందు గడ్డిబొమ్మలు పెట్టి, వారి నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేసే మోడీ ప్రభుత్వం ఒకటి వస్తుందని ఆరువందల ఏండ్లకు ముందే సంత్ కబీర్‌దాస్ ఊహించినట్టున్నాడు.

స్నానాలు ఆచరించినా ఎద్దు ఎద్దు లాగే ఉంటుందని ఎద్దేవా చేశాడు. ఎద్దు బలమైందే. బ్రాహ్మణవాదమూ బలమైందే... కానీ, వాటికి మనిషిలా ఆలోచించే మెదడు లేదు కదా?

**ధీరే ధీరే రే మనా, ధీరే సబ్ కుచ్ హెూయ్‌।**
**మాలీ సీంచే సౌ ఘడా, రుత్ ఆయే ఫల్ హెూయ్‌॥**

చెట్లకు తోటమాలి రోజుకు వందకుండల నీళ్ళు పోసినా, రుతువు రాకముందే ఫలాలు రావుకదా? అని చెప్పడం దేనికంటే... ఏదైనా క్రమ క్రమంగా జరుగుతుందని చెప్పడం కొరకే - మన తొందరకు ఏవీ ఉన్నఫళంగా అయిపోవు. వర్గపోరాటాలైనా, ఉద్యమాలైనా, ఏదైనా - దేనికి పట్టే సమయం దానికి పడుతుంది. లక్షల సంవత్సరాలుగా జీవపరిణామం కొనసాగుతూ వస్తేగానీ, ఆధునిక మానవుడికి ఈ రూపం రాలేదు. లక్ష్యసాధన కూడా అంతే! అయితే అది నిరంతరం చేస్తూ ఉండాల్సిందే!

**హిందూ కహే మొహీ రామ్ ప్యార్, తుర్క్ కహే ర హమాన్‌।**
**ఆపస్ మె దోవు లడీ ముయే, మరమ్ న కోవు జాన్‌॥**

హిందువులు తమకు రాముడు ఇష్టం - అని అంటారు. ముస్లింలు రెహమాన్ అని అంటారు. ఈ అభిప్రాయ భేదాలతో ఇరువర్గాలు తన్నుకు ఛస్తారు. పరిష్కార మార్గం వారికి తెలియడం లేదు. శతాబ్దాలుగా ఇది చూస్తూనే ఉన్నాం. మతాల పేరుతో ఘర్షణలు మాని, మతాలకు అతీతంగా, మానవ వాదులుగా మారడం ఒక్కటే పరిష్కారం!

**కబీరా కహే యె జగ్ అంధా, అంధీ జైసీ గాయ్‌।**
**బచ్ డా థా సౌ మర్ గయా, ఝూటీ చామ్ చటాయె॥**

సమకాలీన ప్రపంచంలో, ముఖ్యంగా మన దేశంలో ప్రభుత్వాల పనితీరుకు దీన్ని అన్వయించుకోవచ్చు. ఆవు దూడ చనిపోతే, గడ్డితో ఆవుదూడ బొమ్మను తయారుచేసి... ఆవును మోసం చేసి, పాలు పితుక్కుంటారు... కదా? అలాగే, ప్రజలకు అందివ్వాల్సింది అందివ్వకుండా, వారి నుండి లాక్కునేది లాక్కోవడం నేటి రాజకీయ వ్యవస్థ చేస్తున్న పని. దేశ ప్రజల ముందు గడ్డిబొమ్మలు పెట్టి, వారి నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేసే మోడీ ప్రభుత్వం ఒకటి వస్తుందని ఆరువందల ఏండ్లకు ముందే సంత్ కబీర్‌దాస్ ఊహించినట్టున్నాడు. కవి దార్శనికుడు కావడం అంటే ఇదే...

కబీర్ దాస్ కవితల్లో ఏ ఒక్కటీ తీసుకున్నా అది ఆనాటి సమాజ రుగ్మతల్ని చీల్చి చెండాడటం కనిపిస్తుంది. వందల ఏండ్లు గడిచినా ఆ రుగ్మతలు రుగ్మతలుగానే కొనసాగుతున్నందుకు మనమంతా సిగ్గుపడాలి. ఆయన కవితా చరణాల వెంట నడుస్తూ, అందులో భావం, భావుకత, అంతకు మించి సమాజ శ్రేయస్సుకు ఆయన ఎంత తపించారో అర్థం చేసుకోవాల్సి ఉంది. వారణాసికి చెందిన ఈ కవి ఆలోచనలు హిందువులని, ముస్లింలని, సిక్కులని బాగా ప్రభావితం చేశాయి. ఆయన జీవించిన కాలంలో ఆయనపై దాడులకు దిగిన హిందువులున్నారు, ముస్లింలూ ఉన్నారు. కానీ, ఆయన మరణానంతరం ఆయన తమ వాడేనని ఈ ఇరువర్గాలూ సిగ్గు వదిలేసి ప్రకటించుకున్నాయి. ఆయన మాత్రం తన రచనల్లో అన్ని మతాల మత పిచ్చిని తీవ్రంగా దూషించాడు. కబీర్ ఆలోచనలకు సిక్కు మత గురువు గురునానక్ ప్రభావితుడయ్యాడని చెపుతారు. అందుకే కాబోలు, వారి మత గ్రంథంలో ఆయన ఆలోచనలకు చోటు దొరికింది. విశ్వకవి రవీంద్రుడు కూడా కబీర్ భావాలకు ముగ్దుడై కొన్నింటిని అనువదించాడు. 'నిజాన్ని బతికించుకుంటేనే మనిషి ప్రశాంతంగా బతకగలడు' అన్నది కబీర్ బోధనల సారాంశం!

*వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.*

# 'పతంజలి' అశాస్త్రీయ వ్యాపార ప్రకటనలు

ప్రముఖ యోగా గురు రాందేవ్ బాబా నేతృత్వంలో నిర్వహించబడుతున్న "పతంజలి ఆయుర్వేద సంస్థ" మన దేశంలో పలు రకాల వ్యాధులకు ఔషధాలను విక్రయిస్తున్నది. బి.పి, షుగర్, ఆస్తమా, గుండె జబ్బులు, పక్షవాతం, ఊబకాయం, కేన్సర్ వంటి సాంక్రమికేతర, జీవనశైలి సంబంధిత వ్యాధులకే గాక, సాంక్రమిక వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, డెంగ్యూ, కరోనా వంటి వైరల్ వ్యాధులతో సహా పలురకాల వ్యాధులకు సైడ్-ఎఫెక్ట్స్ లేని సహజసిద్ధమైన విధానంతో చికిత్స పేరిట విస్తృతంగా పతంజలి మందులు చలామణీలో ఉన్నాయి. పతంజలి యోగ్ పీఠ్ ట్రస్ట్‌కు చెందిన దివ్య ఫార్మసి ఇలాంటి మందుల విక్రయం ద్వారా 2020-21 సంవత్సరంలో అక్షరాలా రూ.9783 కోట్లు టర్నోవర్ చేసింది.



డా॥ కె. శివబాబు

మందుల విక్రయంతో పాటుగా పతంజలి ఫుడ్స్ పేరిట నడుస్తున్న ఆహార, కాస్మొటిక్ ఉత్పత్తులు కూడా భారీగా టర్నోవర్ సాధిస్తున్నాయి. ఆవు నెయ్యి (రూ.1467 కోట్లు), కేశ్ కాంతి షాంపు (రూ.825 కోట్లు), దంత్ కాంతి టూత్ పేస్ట్ (రూ.940 కోట్లు), సబ్బు (రూ.574 కోట్లు)... ఇంకా తేనె, బిస్కట్లు, జామ్, కెచప్, డ్రై ఫ్రూట్స్, గోధుమపిండి, పప్పుధాన్యాలు, తల నూనె, ఫేస్ వాష్, అలోవేరా జెల్, అగర్బత్తి, ధూపాలు... వంటి ఉత్పత్తులను కల్గిన ఎఫ్.ఎమ్.సి.జి (ఫాస్ట్ మూవింగ్ కన్‌జూమర్ గూడ్స్) బిజినెస్ సెక్టార్‌లో అతిపెద్ద దిగ్గజంగా ఎదిగింది. పతంజలి మందుల పరిశ్రమతో పాటు ఇవన్నీ కలిపితే సుమారు 30వేల కోట్లకు పైగా టర్నోవర్ చేస్తున్నట్లు ఆ సంస్థ విడుదల చేసిన లెక్కల ద్వారానే తెలుస్తోంది. కోట్ల మంది ప్రాణాలను బలిగొన్న కరోనాను కూడా మూడు రోజుల్లో నియంత్రించ వచ్చుననే ప్రచారంతో "కరోనిల్" మాత్రలను కరోనా సమయంలో పెద్ద ఎత్తున విక్రయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శాస్త్రీయత ఉన్నా లేకున్నా, అత్యంత చాకచక్యంగా, దూకుడుగా ప్రజా కర్షక క్యాప్షన్లతో కూడిన ప్రకటనల ద్వారా రాందేవ్ బాబా తన వ్యాపారాన్ని విస్తరిస్తు న్నారు. తాజాగా కొద్ది సంవత్సరాల నుండి అల్లోపతి వైద్యంపైన అసంబద్ధ మైన వ్యాఖ్యలు చేస్తూ, అశాస్త్రీయ అంశాలతో ప్రకటనలు విడుదల చేస్తూ వివాదాలకు గురవు తున్నారు. కరోనా నేపథ్యంలో కూడా "కరోనిల్" మాత్రల అమ్మకం కోసం కరోనాకు అల్లోపతి వైద్యం వేస్ట్ అనీ, స్టుపిడ్ సైన్స్ అనీ అవాకులు చెవాకులు పేలారు. అనేకసార్లు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ (ఐ.ఎం.ఏ) జాతీయ సభ్యులు, పలువురు వైద్య నిపుణులు కూడా రాందేవ్ బాబా వ్యాఖ్యలనూ, ప్రకటనలనూ ఖండించారు. అయినప్పటికీ రాందేవ్ బాబా తన వ్యాపార ఎత్తుగడల్లో భాగంగా అల్లోపతి వైద్యంపై కువిమర్శలతో దాడి చేస్తూనే ఉన్నారు. కొద్ది నెలల ముందు "పతంజలి వెల్‌నెస్" పేరిట ప్రముఖ జాతీయ స్థాయి ఇంగ్లీషు పత్రికలలో సగంపేజీ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో పతంజలి మందులతో అనేక వ్యాధుల్ని నయం చేస్తామనీ, మొత్తానికే మందులు అవసరం లేకుండా వ్యాధిరహితంగా చేస్తామనీ పేర్కొంటూనే ఆయా వ్యాధులకు అల్లోపతి మందుల ద్వారా చికిత్స జరగకపోగా, అనేక నష్టాలు వాటిల్లుతున్నట్లు ప్రతి వ్యాధికి సంబంధించిన సమాచారంలో పేర్కొనడం జరిగింది.

ప్రజలలో అతి సాధారణంగా కనబడే బి.పి, షుగర్, థైరాయిడ్, కన్ను, చెవి సంబధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, కీళ్ల వ్యాధులు,



ఆస్తమా, సంతాన సాఫల్యత, మానసిక వ్యాధులు తదితర వ్యాధులన్నిటినీ పతంజలి వైద్యం ద్వారా నయం అవుతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పైగా ఆ ప్రకటనకు "అల్లోపతి ప్రచారం చేస్తున్న అపోహలు" అని హెడ్డింగ్ పెట్టారు. ప్రజలను గందరగోళపరచే ఇటువంటి ప్రకటనల నేపథ్యంలో అల్లోపతి లేదా ఇతర వైద్య విధానాల ఉపయోగాలు, పరిమితుల గురించి కొన్ని అంశాలు పరిశీలించాల్సి ఉంది. ఏ వైద్య విధానం కూడా పరిపూర్ణంగానూ, లోపభూయిష్టంగానూ ఉండదు. అల్లోపతి వైద్యవిధానంలో కూడా కొన్ని మందులకు సైడ్-ఎఫెక్ట్స్ ఉంటాయి. సాధారణంగా అల్లోపతి వైద్య విధానంలో ఏవైనా వ్యాధులకు చికిత్సగా పేర్కొనబడే ఔషధాలను ప్రజలు వాడేందుకు అనుమతించాలంటే కనీసం మూడు దశల్లో క్లినికల్ ట్రయల్స్ (పోస్ట్ మార్కెటింగ్ దశతో కలిపి నాలుగు దశలు) జరిపి ఆ అధ్యయనాల ఫలితాల్ని ఔషధ నియంత్రణ అధారిటీకి సమర్పించాల్సి ఉంటుంది. అవి పరిశీలన జరిగి, అధికారికంగా అనుమతి పొందిన తర్వాత మాత్రమే ఆ మందులు పబ్లిక్ మార్కెట్లోకి విడుదల చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు కోట్లాదిమంది ప్రాణాలను కాపాడిన యాంటిబయాటిక్స్, ఇన్సులిన్, యాంటి-మలేరియల్స్, క్షయవ్యాధి మందులు, వ్యాధినిరోధక వ్యాక్సిన్లు, శస్త్రచికిత్సలు వంటివి అల్లోపతి ఆవిష్కరణలే అన్న విషయం ఎవరూ కాదనలేనిది. అంతెందుకు. సాక్షాత్తూ పతంజలి సంస్థలో మరో కీలక భాగస్వామి, రాందేవ్ బాబా అనుంగు మిత్రుడైన ఆచార్య బాలకృష్ణ 2019లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడితే ఎయిమ్స్ (ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో చేరి చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే. కానీ కొన్ని దీర్ఘకాల వ్యాధుల చికిత్సలో అల్లోపతి వైద్యానికి ఉన్న పరిమితులు లేదా కొన్ని అల్లోపతి మందులకు ఉండే సైడ్-ఎఫెక్ట్స్ పట్ల ప్రజలలో ఉన్న భయాలనూ, సందేహాలనూ ఆసరాగా చేసుకుని అసంబద్ధమైన వ్యాఖ్యలతో ప్రకటనలు చేసి తమ ఉత్పత్తులకు

> వేలాది కోట్ల రూపాయల టర్నోవర్ చేసుకుంటున్న పతంజలి వ్యాపార సామ్రాజ్య మనుగడ వెనుక ప్రభుత్వాల, అధికారుల రాజకీయ, ఆర్థిక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయనేది దాగని సత్యం. ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్న ఇలాంటి అశాస్త్రీయ ఆరోగ్య వ్యాపార ప్రకటనల్ని ప్రజలు, మేధావులు, వైద్య నిపుణులు, ప్రజారోగ్య శ్రేయోభిలా షులు పెద్ద ఎత్తున నిరసించాలి. ప్రభుత్వాలు స్పందించి 'డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం-1940, డ్రగ్స్ అండ్ మేజిక్ రెమెడీస్ చట్టం-1954 కింద ఇటువంటి ప్రకటనలపై చర్య తీసుకుని ప్రజల హక్కుల్ని, ఆరోగ్య వ్యవస్థనూ కాపాడాలి.

మార్కెటింగ్ చేసుకోవడం గర్హనీయం. బి.పి, షుగర్, సంతాన సాఫల్యత వంటి వ్యాధులకు మందు గోళీల నుండి మొదలుకుని ఆవు నెయ్యి, తేనె, గోధుమ పిండి, సబ్బు బిళ్ల, టూత్ పేస్ట్, ఫేస్‌వాష్ వంటి గృహావసర, సౌందర్యోత్పత్తుల దాకా వేలాది కోట్ల రూపాయల టర్నోవర్ చేసుకుంటున్న పతంజలి వ్యాపార సామ్రాజ్య మనుగడ వెనుక ప్రభుత్వాల, అధికారుల రాజకీయ, ఆర్థిక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయనేది దాగని సత్యం. ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్న ఇలాంటి అశాస్త్రీయ ఆరోగ్య వ్యాపార ప్రకటనల్ని ప్రజలు, మేధావులు, వైద్య నిపుణులు, ప్రజారోగ్య శ్రేయోభిలా షులు పెద్ద ఎత్తున నిరసించాలి. ప్రభుత్వాలు స్పందించి 'డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం-1940, డ్రగ్స్ అండ్ మేజిక్ రెమెడీస్ చట్టం-1954 కింద ఇటువంటి ప్రకటనలపై చర్య తీసుకుని ప్రజల హక్కుల్ని, ఆరోగ్య వ్యవస్థనూ కాపాడాలి.



ఉద్యోగంలో మన పని మనం చేసుకుపోవడం కొంతమంది సహోద్యోగులకు నచ్చదు.. ప్రతిభకు తగ్గ గుర్తింపు, పదోన్నతులు వస్తుంటే వాళ్లు జీర్ణించుకోలేరు. ఇలాంటి ప్రతికూల ఆలోచనలు మనసులో పెట్టుకొని పైఅధికారుల దృష్టిలో మనల్ని చెడుగా చిత్రీకరించాలని చూస్తుంటారు. మనతో కలుపుగోలుగా ఉంటూనే వెనక గోతులు తవ్వుతుంటారు. ఇలాంటి వారినే 'వెన్నుపోటు పొడిచే వారు' అంటారు. అయితే ఇలాంటి వారు దాదాపు ప్రతి సంస్థలోనూ ఉంటారు. అలాగని వాళ్లతో మనలేక ఉద్యోగం వీడే కంటే వాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగడం ఉత్తమ ఉద్యోగి లక్షణం అని అంటున్నారు నిపుణులు. మరి అసలు పని ప్రదేశంలో వీరిని ఎలా గుర్తించాలి? మహిళలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. మరి వాళ్ల ప్రభావం మన కెరీర్‌పై పడకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం...

# ఇలాంటి వారితో కాస్త జాగ్రత్తగా



పని ప్రదేశంలో సహోద్యోగుల్ని వెన్నుపోటు పొడవాలనుకునే వారిని వారి ఆలోచనలు, చేతలతో ఇట్టే గుర్తుపట్టేయచ్చని చెబుతున్నారు నిపుణులు. అవసరమైన విషయాలను పక్కన పెట్టి అనవసర విషయాల గురించి మాట్లాడడం, ఎప్పుడు చూసినా అసంతృప్తికర వ్యాఖ్యలు చేయడం, ఎదుటివారిని కించపరిచేలా మాట్లాడడం.. వంటివి చేస్తుంటారు. చేసే పని విజయవంతమైతే బృందంలో వ్యక్తిగా అందులో పాలు పంచుకోవడానికి బదులు.. నా వల్లే ఈ ప్రాజెక్ట్ సక్సెసైందని, ఇదంతా నా క్రెడిటే అని గొప్పలు చెప్పుకుంటారు. అదే ప్రాజెక్ట్ విఫలమైతే మాత్రం.. ఇదంతా ఎదుటివారి వల్లే జరిగిందంటూ వారిని నిందించడంలో ముందుంటారు. తప్పంతా వారిదే అయినట్టుగా మాట్లాడుతుంటారు. ఐడియాలు, క్రియేటివిటీ ఇతరులవే అయినా.. వాటిని దొంగిలించి తనవేనని హెచ్చులకు పోతుంటారు. పుకార్లు పుట్టించడంలో వీరు ముందుంటారు. అబద్ధాలు, రూమర్స్‌ని వ్యాప్తి చేస్తూ విషయాన్ని మరింత పెద్దది చేస్తుంటారు.

## ఇట్టే గుర్తించవచ్చు

తెలివైన, సమర్థులైన నాయకుల్ని చూసి ఓర్వలేక.. తమ వక్ర బుద్ధి, కపట చేష్టలతో వారిని అణగదొక్కడానికి ప్రయత్నిస్తుంటారు. ఎలాగోలా వారిని ఆ సంస్థ నుంచి బయటికి పంపించడానికి తెగించేవారూ లేకపోలేదు. అలాగే కామ్‌గా తమ పని తాము చేసుకుపోయే ఉద్యోగులంటే వీరికి గిట్టదు. ఎలాగోలా వారిని తమ పని నుంచి మనసు మళ్లించి గొడవలకు ప్రేరేపించేలా చేస్తారు. ఇది చూసి లోలోపల సంతోషిస్తుంటారు. అప్పటిదాకా మీ గురించి ఇతర ఉద్యోగులకు చెడుగా చెబుతుంటారు. కానీ మీరు వాళ్ల దగ్గరికెళ్లే సరికి మాత్రం మాట మారుస్తుంటారు. ఇలాంటి సడెన్ మార్పును వాళ్ల ముఖంలో, మాటల్లో ఇట్టే గుర్తించచ్చు.



## కాస్త దూరం పెట్టండి

నిజానికి ఇలాంటి వాళ్లుంటారన్న విషయం తెలియక చాలామంది మోసపోతుంటారు. అయితే ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్టు వెన్నుపోటు పొడిచే వారిని దగ్గరగా ఉంటూనే ఎదుర్కోవాలంటున్నారు నిపుణులు. అదెలాగంటే... ఎదుటివారు మిమ్మల్ని మోసం చేస్తున్నారని తెలుసుకున్న మరుక్షణం నుంచి వారితో పూర్తిగా మాట్లాడడం మానేయకుండా.. కాస్త దూరం పెట్టాలి. ఇకపై వారితో పంచుకునే విషయాల్లోనూ జాగ్రత్త వహించాలి. మిమ్మల్ని వెన్నుపోటు పొడిచే వ్యక్తులుగా మీరు వాళ్లని గుర్తించినా.. వెంటనే వారిపై విరుచుకుపడకూడదు. కాస్త ప్రశాంతంగా ఆలోచించి మిమ్మల్ని ఎక్కడ, ఏ సందర్భంలో మోసం చేయాలనుకున్నారో.. వాటికి సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలు సంపాదించి ఆ తర్వాత వారిని నిలదీయచ్చు. అలాకాకుండా ముందే మీరీ పని చేస్తే అందరి ముందు వాళ్లు మిమ్మల్నే తప్పుడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రమాదం ఉంది.

## ఓపికతో పరిష్కరించుకోవాలి

ప్రాజెక్ట్ విజయంలో కీలక పాత్ర మీదే అయినా క్రెడిట్ మాత్రం వాళ్లు తీసుకున్నట్టయితే.. ఆ సమస్యనూ ఓపికతో పరిష్కరించుకోవాలి. ప్రాజెక్ట్‌కు సంబంధించి మీరు తీసుకున్న కీలక నిర్ణయాలు, ఇతర కంపెనీలు, సహోద్యోగులతో జరిపిన చర్చలకు సంబంధించిన ట్రాక్ రికార్డులు తప్పకుండా మీ దగ్గర ఉంటాయి. వాటిని మీ పైఅధికారులకు చూపి.. సున్నితంగానే వారిని ఫూల్ చేయచ్చు. మిమ్మల్ని వెన్నుపోటు పొడిచే వారితో మాట్లాడినప్పుడు, వారితో ఎక్కడికైనా వెళ్లాల్సి వచ్చినప్పుడు, పని విషయంలో.. ఇలా ప్రతిదీ రికార్డ్ చేసి.. బ్యాకప్ పెట్టుకోవడం మర్చిపోవద్దు. వారి నుంచి ఆపద పొంచి ఉన్న సమయంలో అవే మిమ్మల్ని కాపాడతాయన్న విషయం గుర్తుపెట్టుకోండి.

## మరింత కష్టపడండి

ఇలాంటి వారి గురించి పట్టించుకొని బాధపడకుండా.. ఇంతకుముందు కంటే పనిలో మరింత కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి. అంటే.. ఎదుటివారు మిమ్మల్ని దెబ్బతీయాలని చూస్తే.. మీరే వారిని దెబ్బకొట్టేలా సైలెంట్‌గా మీ పని మీరు చేసుకుపోవాలన్నమాట. ఇప్పటి వరకు ప్రాజెక్ట్‌కి సంబంధించిన మీ ఆలోచనల్ని మీ టీమ్‌తో పంచుకున్నప్పటికీ.. ఇకపై అలా చేయకుండా డైరెక్ట్‌గా మీ పైఅధికారులతోనే వాటిని పంచుకునే ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి వారి వల్ల మీకే కాదు.. ఇతర సహోద్యోగులకు, పైఅధికారులకూ ముప్పే. కాబట్టి వాళ్ల గురించి హెచ్చరికగా అందరికీ నాలుగు మాటలు చెప్పి.. వాళ్ల ప్రవర్తనను దగ్గర నుంచి గమనించమని చెప్పాలి. తద్వారా వాళ్లెంత చెడ్డవాళ్లో అందరికీ తెలిసిపోతుంది. మీ మంచికి తగిన గౌరవం దక్కుతుంది.

## సున్నితంగా తిప్పికొట్టాలి

సహోద్యోగులు, పైఅధికారులు.. ఇలా ఎవరి దగ్గరైతే మిమ్మల్ని చెడుగా చిత్రీకరించాలనుకున్నారో.. వాళ్లతో మరింత స్నేహభావాన్ని పెంచుకోవాలి. మీ పనితనాన్ని ప్రదర్శించాలి. ఇలా సున్నితంగానే వాళ్ల ప్లాన్‌ను తిప్పికొట్టాలి. మిమ్మల్ని వెన్నుపోటు పొడవాలని చూసే వాళ్లతో.. అసలు ఎందుకలా చేస్తున్నారని నేరుగా ఓసారి మాట్లాడి చూడండి. ఆ సమయంలో వాళ్లు అబద్ధం చెప్పడం, తిరిగి మిమ్మల్నే ఓ మాట అన్నా.. మీరు తిరగబడడం కాకుండా కూల్‌గా ఆ టాపిక్ అక్కడితో సద్దుమణిగేలా చూడాలి. సమయం వచ్చినప్పుడు వాళ్ల గురించి అందరికీ ఆధారాలతో సహా రివీల్ చేయాలి. దాంతో మీ ప్రొఫెషనలిజం, వాళ్ల పొగరు గురించి సంస్థలో ప్రతి ఒక్కరికీ తెలిసిపోతుంది.

## ఓ సారి చెప్పి చూడండి

వాళ్లలో మార్పు కోరుకోవడం కూడా ఉత్తమ ఉద్యోగి లక్షణం అంటున్నారు నిపుణులు. ఇలాంటి ప్రతికూల ఆలోచనల వల్ల అటు వ్యక్తిగతంగా, ఇటు వృత్తిపరంగా ఎదగలేరని వారితో ఓ మాట చెప్పి చూడండి. ఇతరులను చూసి ఈర్ష్య పడడం కాకుండా వారితో పోటీ పడమని చెప్పండి. ఇలా నాలుగు మంచి మాటలు చెప్తే అర్థం చేసుకొని మారితే సరే సరి.. లేదంటే వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వాళ్లే నష్టపోతారు.

# మొండితనాన్ని వదిలేయండి

స్నేహితుల మధ్య గొడవలు.. ప్రేమికుల మధ్య మనస్పర్థలు.. భార్యాభర్తల మధ్య అపార్థాలు.. ఇలా సందర్భమేదైనా ఇద్దరిలో ఒకరు ఇంకొకరిని హర్ట్ చేయడం, ఆ కోపంతో మనల్ని బాధపెట్టిన వారిని దూరం పెట్టడం, వారితో మాట్లాడడం పూర్తిగా మానేయడం.. వంటివి చాలామంది విషయంలో జరుగుతూనే ఉంటాయి. అయితే తమ తప్పు తెలుసుకొని అవతలి వాళ్లు క్షమాపణ కోరినా.. 'నాకు నచ్చని ఒకే ఒక పదం అది' అంటూ సీరియస్సైపోతారు కొంతమంది. ఇలాంటి మొండితనాన్ని వదులుకోమంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.

**స్వీయ పరిశీలన చేసుకోండి:** మిమ్మల్ని మీకంటే బాగా ఇంకెవరూ చదవలేరు. మీలోని సానుకూలతలు, ప్రతికూలతల గురించి మీకు మాత్రమే పూర్తి అవగాహన ఉంటుంది. మిమ్మల్ని హర్ట్ చేసిన వారిని మన్నించేటపుడు ఇవే కీలకం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే కొంతమంది 'తను చేసిన పని వల్ల నా మనసు విరిగిపోయింది.. తనను క్షమించడం ఈ జన్మలో జరగని పని' అంటూ మొండికేస్తుంటారు. ఇదిగో ఇలాంటప్పుడే మీలోని సానుకూల



అంశాలను ఒక్కసారి పునరావలోకనం చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవే మనసును ప్రతికూలతల నుంచి పాజిటివిటీ వైపు మళ్లిస్తాయి. మనం తలచుకుంటే జరగని పని అంటూ ఏదీ ఉండదు. మన్నించడం కూడా అంతే! నిజంగా వారు మిమ్మల్ని బాధపెట్టి, అది తప్పే అని వారు ఒప్పుకుంటే.. సానుకూల దృక్పథంతో ఆలోచించి వారిని క్షమించేయండి.. బంధాన్ని నిలుపుకోండి!

**అర్థం చేసుకోండి:** పశ్చాత్తాపాన్ని మించిన ప్రాయశ్చిత్తం లేదంటారు పెద్దలు. మిమ్మల్ని బాధపెట్టిన వారు క్షమాపణ కోరితే వారిపై కస్సుబుస్సులాడటం, చెప్పేది వినకుండా అక్కడ్నుంచి వెళ్లిపోవడం, 'జీవితంలో నీ మొహం నాకు చూపించకు'.. వంటి పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం సరికాదు. ఏ సమస్య అయినా మాట్లాడుకుంటేనే పరిష్కారమవుతుంది. కాబట్టి మిమ్మల్ని బాధపెట్టడానికి ఎదుటివారు అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో తెలుసుకోండి. వారు చెప్పే మాటలు పూర్తిగా విన్నాక.. అందులో ఇంకా సందేహముంటే వారిని నిలదీయచ్చు. దానివల్ల మీరెంత బాధపడ్డారో వారికి వివరించచ్చు. నిజానికి ఈ భావోద్వేగాలే ఇద్దరినీ తిరిగి దగ్గర చేస్తాయంటున్నారు నిపుణులు.

**మీ కోపం ఎలాంటిది:** కొంతమందికి కోపం క్షణాల్లో మాయమవుతుంటుంది. ఇక ఆ తర్వాత అంతా మామూలే అన్నట్టుగా ఎదుటివారిని మన్నించేస్తుంటారు. ఇక, మరికొంతమంది మాత్రం అదే విషయాన్ని పట్టుకు వేలాడుతుంటారు. అదే కోపాన్ని కొనసాగిస్తుంటారు. ఇలాంటి వారు ఎదుటివారిని ఎప్పటికీ క్షమించరు సరికదా.. తమ చుట్టూ ఉన్న ఇతర బంధాల పైనా ఈ తరహా ప్రవర్తనను చూపుతుంటారు. తద్వారా దీని ప్రభావం సామాజిక బంధాలపై పడుతుందని, ఇదే దీర్ఘకాలంలో వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఈ రెండింట్లో మీది ఏ తరహా కోపమో పరిశీలించుకొని.. ఎదుటివారి క్షమాపణను అంగీకరిస్తారో.. లేదంటే మీరే సమస్యల్ని కొనితెచ్చుకుంటారో నిర్ణయించుకోమంటున్నారు.

**కౌన్సెలింగ్ అవసరమైతే:** కొంతమంది ఎదుటివారి తప్పును క్షమించినా, క్షమించకపోయినా నిరంతరం దాని గురించే ఆలోచిస్తుంటారు. క్షమించి పొరపాటు చేశామా? వాళ్ల దృష్టిలో చులకనయ్యామా? అంటూ తమను తామే నిందించుకుంటుంటారు. ఎక్కడికెళ్లినా, ఎవరితో మాట్లాడినా ఇదే ధ్యాసలో ఉండిపోతారు. దీనివల్ల అటు మానసికంగానే కాదు.. శారీరకంగానూ నష్టపోతారు. మీరూ ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నారా? అయితే వెంటనే నిపుణుల కౌన్సెలింగ్ తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల సమస్య మీరకుండా, మీపై మీకు ప్రతికూల భావాలు ఏర్పడకముందే జాగ్రత్తపడమంటున్నారు. స్వీయ ప్రేమను పెంచుకోమంటున్నారు. ఇలాంటి సానుకూల దృక్పథం ఏర్పరచుకోగలిగితే.. అన్ని విషయాల్నీ పాజిటివ్ కోణంలోనే చూడగలుగుతారు. అనుబంధాల్ని కాపాడుకోవాలంటే ఇలాంటి పాజిటివిటీనే కావాలంటున్నారు నిపుణులు.

---

## తెలంగాణలో 2,99,92,941మంది ఓటర్లు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో ఓటర్ల సంఖ్య 31,08,068కి చేరింది. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలో 25,24,951 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 6,44,072 మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 1,42,813 మంది ఓటర్లతో అత్యల్ప ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా భద్రాచలం నిలిచింది. ప్రతి యేటా ఓటర్ల జాబితా సవరణ తర్వాత జనవరి నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రకటిస్తుంది. అందులో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ గురువారం ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

**ఆంధ్రప్రదేశ్‌లో..**

ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,84,868కి చేరింది. ఇందులో మహిళా ఓటర్లు 2,02,19,104 మంది, పురుష ఓటర్లు 2,01,32,271 మంది ఉన్నారు. రాష్ట్రంలో సర్వీసు ఓటర్లు 68,182 మంది ఉన్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది.

## బువ్వకు కష్టమే

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్ సమావేశాలు, అందులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేయబోయే ప్రకటనల పైనే అంతా ప్రాధాన్యత సంతరించుకున్నదని నిపుణులు చెప్పారు.

**'సబ్సిడీలలో కోతలకు దిగొద్దు'**

మోడీ సర్కారు తన ఆర్థిక లోటు భర్తీ చేసుకోవడానికి పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులపై భారం మోపడానికి సిద్ధమవుతున్నదని సామాజిక కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు ఆరోపించారు. కార్పొరేట్లు, బడా వ్యాపారవేత్తలకు రుణ మాఫీలు ప్రకటించే కేంద్రం.. పేదలు, రైతులపై భారం మోపకూడదని చెప్పారు. ఆహార, ఎరువుల సబ్సిడీలలో కోతలకు దిగొద్దని తెలిపారు. కరోనా సంక్షోభ కాలంలో మోడీ సర్కారుకు ముందు చూపు లోపించిన కారణంగానే ఈ పరిస్థితులు వచ్చాయని చెప్పారు.

## గ్రూప్-4కు 1.55 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -4 పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 1,55,022 దరఖాస్తులొచ్చాయి. ఆన్‌లైన్‌లో గతనెల 30వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 30న ఒకటి, 31న 19,535, ఈనెల ఒకటిన 13,324, రెండున 40,762, మూడున 30,262, నాలుగున 31,438, ఐదున 19,700 కలిపి మొత్తం 1,55,022 దరఖాస్తులొచ్చాయని వివరించారు. దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 19వ తేదీ వరకు ఉందని వివరించారు. 25 ప్రభుత్వ శాఖల పరిధిలో 8,039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఉపాధ్యాయ కొలువుల భర్తీ ఎప్పుడు?

(మొదటిపేజీ తరువాయి)

పొందారు. టెట్ ఫలితాలు వచ్చి ఇప్పటికే ఆర్నెల్లు దాటింది. అయినా పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు.సర్కారు తీరుపై ఉపాధ్యాయుల గుర్రు

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో బోధన, బోధనేతర పోస్టులు కలిపి 13,086 ఖాళీలను భర్తీ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో బోధనేతర సిబ్బంది పోస్టులు కూడా ఉన్నాయి. తెలంగాణలో పాఠశాలల్లో 18,588 ఖాళీలున్నాయంటూ ఇటీవల పార్లమెంటులో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. ప్రాథమిక విద్యలో 11,348, మాధ్యమిక విద్యలో 4,774 కలిపి మొత్తం 16,122 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటూ కేంద్ర ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ నివేదికను సమర్పించింది. కానీ పాఠశాల విద్యాశాఖ మాత్రం 9,370 ఉపాధ్యాయ ఖాళీలకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం గమనార్హం. కానీ ఉపాధ్యాయ సంఘాలు మాత్రం 22 వేల వరకు ఉపాధ్యాయ ఖాళీలున్నాయంటూ ప్రకటిస్తున్నాయి. ఈ గణాంకాలను బట్టి రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలెన్ని?అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఇంకోవైపు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపడతామన్న ప్రభుత్వ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదు. భాషాపండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ ప్రక్రియ పెండింగ్‌లోనే ఉన్నది. 5,571 ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం పోస్టులనూ ప్రభుత్వం మంజూరు చేయలేదు. 2019-20 విద్యాసంవత్సరంలో 15,661 మంది విద్యావాలంటీర్లను ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత కరోనా నేపథ్యంలో వారి సేవలను వినియోగించలేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ విద్యావాలంటీర్లను ప్రభుత్వం తీసుకోలేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సర్కారు బడుల్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకోవాలంటూ విద్యాశాఖ ఆదేశించింది. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపైనే అదనపు భారం పడుతున్నది. ఇలా అనేక సమస్యలతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంఈవో, డిప్యూటీఈవో, డీఈవో వంటి పర్యవేక్షణ అధికారుల పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి. అవి ఇన్‌ఛార్జీలతోనే నడుస్తున్నాయి. దీంతో ఉపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయ అభ్యర్థులు కూడా ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ఉన్నారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి వెంటనే ప్రభుత్వం అనుమతి ఇచ్చి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉపాధ్యాయ పోస్టులకు అనుమతి ఇవ్వాలి : రావుల రామ్మోహన్‌రెడ్డి**

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీఆర్టీ కోసం సుమారు నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మాత్రం అభ్యర్థులను పట్టించుకోకుండా టెట్ నిర్వహించి చేతులు దులుపేసుకుందని విమర్శించారు. ఎనిమిది నెలలైనా టీఆర్టీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఖాళీలకు అనుమతి ఇచ్చి వెంటనే వాటి భర్తీ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తాత్కాలిక ప్రయోజనం కాదు.. ప్రజల భవిష్యత్తు చూడండి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుందని విమర్శించారు.

బీజేపీ తమ తప్పులను కప్పిపుచ్చుకొని రాష్ట్రంలో మత విద్వేషాలు రగిల్చి బలపడాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఎర కేసులో తనకు సంబంధం లేదని చెప్పుకున్న బీజేపీ.. ఆ కేసును సీబీఐకు అప్పగించాలని ప్రయత్నం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు ఎన్నిక తర్వాత బీజేపీ కొంత స్పీడు తగ్గిందన్నారు. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే ఈనెల 7న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తుందని గుర్తు చేశారు. మతతత్వ బీజేపీకి వ్యతిరేకంగా టీఆర్‌ఎస్ పోరాడిందన్నారు. ఆ పార్టీని ఓడించేందుకే కేసీఆర్ టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చారని చెప్పారు. బీజేపీ ఆగడాలను అడ్డుకునే వారికి తమ పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రావలసిన నదీ జలాల విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేల్చక నాన్చుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల బతుకు భారంగా మార్చిందని, వాటిని మరిపించేలా అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వల్ల రాష్ట్రం వినాశం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న ఈ రాష్ట్రంలో ద్వేష భావం పెంపొందించేందుకు కుట్రలు చేస్తోందన్నారు. చివరకు చిన్న పిల్లల్లో కూడా విద్వేశాన్ని పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి ప్రమాదకరమైన రాజకీయం రావడం మంచిది కాదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. పోడు భూముల రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ నిబంధనలు ఉన్నాయని, పాత పద్ధతి ద్వారానే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు అందేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి గురించి తాము ఏ పార్టీతోనూ చర్చలు జరపలేదని, ఎన్నికలప్పుడే ఆ విషయం మాట్లాడుతామన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్ తదితరులు ఉన్నారు.

## పుర ప్రగతికి రూ.16 వేల కోట్లు..

(మొదటిపేజీ తరువాయి)

పట్టణాల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం ఎనిమిదేండ్లలో సుమారు రూ.16 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. పట్టణాల అభివృద్ధి కోసం ఇంత భారీగా నిధులను కేటాయించడం గొప్ప విషయమన్నారు. దేశంలో మరే రాష్ట్రం ఇంత పెద్దమొత్తంలో నిధులను కేటాయించలేదని స్పష్టం చేశారు. పరిపాలన సంస్కరణలు తీసుకొస్తూనే.. నూతన చట్టాలు, నిరంతరం నిధులు కేటాయిస్తూ పట్టణాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తమపై అత్యంత సులువుగా రాజకీయ విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాల్సిన అనివార్యతలో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో ఉత్తమ గ్రామపంచాయతీలు, పట్టణాలు, జిల్లాలన్నీ తెలంగాణలోనే ఉంటున్నాయన్న సంగతిని తాజాగా కేంద్రం గుర్తించి.. ప్రకటించిందని తెలిపారు. జిల్లా ర్యాంకులతోనూ మరోసారి ఇది నిరూపితమైందన్నారు. పురపాలక పట్టణాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఎవరు కాదనలేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలుసుకోవాలంటే ఇతర రాష్ట్రాలను పరిశీలించి రావాలని సూచించారు. పురపాలక శాఖను దేశంలోనే అత్యుత్తమ శాఖగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఉద్యోగులంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వార్డుకొక పురపాలక అధికారిని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. పట్టణాలకు నిరంతరం నిధులు ఇవ్వడంతో పాటు విప్లవాత్మకమైన మున్సిపల్ చట్టం, టీఎస్‌బీపాస్ వంటి చట్టాలను తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. నిర్దీత గడువులోగా భవనాలకు ఆన్ లైన్ లో అనుమతులు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ తప్ప దేశంలో ఇంకేది లేదని చెప్పారు. టీఎస్ బి పాస్ ద్వారా హైదరాబాద్ నగరాన్ని మినహాయించి దాదాపు 1,78,000 దరఖాస్తులకు పురపాలక శాఖ అనుమతులను ఇచ్చిందని తెలిపారు. ప్రతి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, మిషన్ భగీరథ, వైకుంఠధామాల నిర్మాణం, గ్రీన్ బడ్జెట్ అమలు చేయడం, ఆధునాతన దోబీ ఘాట్ల ఏర్పాటు, డంపు యార్డుల బయోమైనింగ్, మానవ వ్యర్థాల శుద్ధి నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటు, ప్రతి పట్టణానికి మాస్టర్ ప్లాన్లు తయారీ, డిజిటల్ డోర్ నెంబర్ కేటాయింపు వంటి కీలకమైన అంశాలను రోజువారి ఎజెండాలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా ఆయా అంశాల్లో సమగ్రాభివృద్ధి జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో 144 పురపాలక పట్టణాలు ఉంటే అందులో 42 ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ హోదా సాధించడం గొప్ప విషయమన్నారు. వ్యర్థాల శుద్ధి నిర్వహణలో అంతిమంగా జీరో వేస్ట్ మేనేజ్మెంట్ ఆచరణ వైపు దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. వచ్చేనెల 24న పట్టణ ప్రగతి దినోత్సవ నిర్వహణ జరపాలనీ, ఉత్తమ పనితీరు కనబర్చిన అధికారులకు వివిధ కేటగిరీల వారీగా అవార్డుల ప్రదానం చేయనున్నట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

**పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్‌ల నిర్మాణం, విస్తరణ, ప్రణాళికల రూపకల్పనపై నగర పోలీస్ అధికారులతో పాటు జీహెచ్ఎంసీ, సంబంధిత ఇతర శాఖల అధికారులతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు నూతన ప్రణాళికలను అమలుచేయడంతోనే అనేక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలమని సూచించారు. నగరంలో అనేక చోట్ల కొత్తగా ఫ్లై ఓవర్లు, ఇతర రోడ్ల నిర్మాణాలు పూర్తైన నేపథ్యంలో వాటికి అనుబంధంగా ప్రస్తుతమున్న రహదారులపైన ఫుట్ పాత్ ల నిర్మాణాన్ని కొనసాగిస్తూ పాదాచారుల నడకకు మరింత అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాహనాల సంఖ్య అనేక రెట్లు పెరిగిందని తెలిపారు.దీంతో రోడ్ల పైన భారీగా ట్రాఫిక్ ఏర్పడుతుందనీ, ప్రజలకు అనువైన ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ఈ సవాల్ ని ఎదుర్కోగలమని చెప్పారు. తక్కువ దూరాలకు వాహనాలను ఉపయోగించాల్సిన అవసరం లేకుండా నడక లేదా సైకిల్ వంటి పద్ధతులను కొన్ని నగరాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. పాదచారుల రక్షణ కోసం పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది అందించాల్సిన సహకారంతో పాటు నగరంలో ఏర్పాటు చేసిన సైక్లింగ్ ట్రాక్‌లు, నూతన ప్రాంతాల్లో సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. నగరంలో 60 జంక్షన్లను ఇప్పటికే జీహెచ్ఎంసీ అభివృద్ధి చేస్తున్నది, పాదచారులకు ప్రధాన కేంద్రంగా దాదాపు 12 జంక్షన్లలో మౌలిక వసతులను కల్పిస్తున్నట్టు మంత్రి వివరించారు.

## అంతా మీ ఇష్టం

(మొదటిపేజీ తరువాయి)

క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న విదేశీ విశ్వవిద్యాలయాలు తమ అడ్మిషన్ ప్రక్రియ, ఫీజు నిర్మాణం, వారి మాతృ క్యాంపస్‌లకు నిధులను స్వదేశానికి పంపించే స్వేచ్ఛను కలిగి ఉంటాయనియూజీసీ తెలిపింది. దేశంలోని క్యాంపస్‌లలో విద్యా నాణ్యత మాతృ క్యాంపస్‌లతో సమానంగా ఉండేలా ఇన్‌స్టిట్యూట్‌లు నిర్ధారించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యూజీసీ చైర్మెన్ ప్రొఫెసర్ ఎం జగదీశ్ కుమార్ మాట్లాడుతూ "దేశీయ విద్యార్థులకు దేశంలోనే అధిక నాణ్యత గల అంతర్జాతీయ విద్యను పొందడం" అనే లక్ష్యంతో రూపొందించబడిన నిబంధనలపై జనవరి చివరి నాటికి అభిప్రాయాలు తెలియజేయవచ్చని అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడంలో ఇది కీలక అడుగు అని ఆయన తెలిపారు. తొలుత పదేండ్ల పాటు అనుమతి ఇస్తామనీ, వారి కార్యకలాపాల తొమ్మిదో సంవత్సరం ముగింపులో, వారు ఆమోదం పునరుద్ధరణ కోసం ఫైల్ చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్లోబల్ ర్యాంకింగ్‌లో పాల్గొనే



విశ్వవిద్యాలయాలు దేశంలో క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి దరఖాస్తు చేసుకోవడానికి టాప్ 500లో స్థానం అవసరం, అయితే అలాంటి ర్యాంకింగ్‌లలో పాల్గొనని వారు తమ దేశాల్లో "అత్యంత ఖ్యాతి" పొందవలసి ఉంటుందని తెలిపారు. "క్యాంపస్‌లు తమ సొంత రుసుం, నిర్మాణాన్ని నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఫీజు నిర్మాణం పారదర్శకంగా, సహేతుకంగా ఉండాలని నిబంధనలు పేర్కొంటున్నాయి. అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అందించడానికి వారు స్వేచ్ఛను కలిగి ఉంటారని నిబంధనలు చెబుతున్నాయి" అని అన్నారు. విదేశాల నుంచి, దేశానికి చెందిన అధ్యాపకులు, ఇతర సిబ్బందిని నియమించుకోవడానికి విదేశీ సంస్థలకు పూర్తి స్వయం ప్రతిపత్తిని కూడా అందిస్తుందని తెలిపారు.

దరఖాస్తు ప్రక్రియ వెబ్ ఆధారితంగా ఉంటుందని, క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను స్వీకరించడానికి యూజీసీ ప్రత్యేక పోర్టల్‌ను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. "ఎంపికైన దరఖాస్తుదారులకు క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి సుమారు రెండేండ్ల సమయం ఇవ్వబడుతుంది" అన్నారు. అంతేకాకుండా, ఆన్‌లైన్ తరగతులు అనుమతించబడనందున వారు తప్పనిసరిగా ఆఫ్‌లైన్ మోడ్‌లో విద్యను అందించాలని తెలిపారు. నిధుల స్వదేశానికి తరలించడం, నిధుల ఇతర సరిహద్దు తరలింపు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్-1999తో నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. క్యాంపస్‌లను ఎప్పుడైనా తనిఖీ చేసే హక్కు యూజీసీకి ఉంటుందని, అవి ర్యాగింగ్ నిరోధక, ఇతర క్రిమినల్ చట్టాల పరిధి వెలుపల ఉండవని ఆయన చెప్పారు.

## పెద్దఅంబర్‌పేటలో 8 ఎకరాల పార్క్ స్థలం కబ్జా

● పోలీసులను ఆశ్రయించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-హయత్‌నగర్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో ఉన్న సుమారు 8 ఎకరాల పార్క్ స్థలం కబ్జాకు గురైందని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. గతంలో కలెక్టర్ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కార్యాలయం, పార్క్ కోసం 123, 124,197లో సర్వే నెంబర్ 8 ఎకరాల స్థలాన్ని 2021లో కేటాయించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు స్థలం చుట్టూ ఫెన్సింగ్‌ని వేసి, మొక్కలు నాటి గేటు కూడా పెట్టారు. కానీ స్థలంలో మంగళవారం రాత్రి చిన్ని క్రిష్టా రావు అనుచరులు కార్వి ప్రవీణ్ కుమార్, బానోతు ప్రవీణ్, షేక్ నజీర్, పీరల్ రవి మరికొందరు కలిసి అందులో వేసిన బోరును, మొక్కలను,ఫెన్సింగ్‌ను తీసివేసి చెట్లను ధ్వంసం చేసి టెంటు వేసుకొని కబ్జా చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని కొందరిని అదుపులోకి తీసుకున్నారు.

## కల్వర్టు పనుల్లో నిర్లక్ష్యం వద్దు

● కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

కల్వర్టు నిర్మాణ పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. హయత్‌నగర్ నుంచి మునుగనూర్ వెళ్లే రోడ్‌లో కల్వర్టు నిర్మాణ పనులను గురువారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. కల్వర్టు పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కల్వర్టు పనులను వేగవంతం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఈ దామోదర్, ఏఈ నరేంద్ర తేజ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సురేష్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో డ్రగ్స్ కంపెనీ వ్యర్థాలు డంప్

● అడ్డుకున్న గ్రామస్తులు ● కేసు నమోదు చేసిన పోలీసులు

● ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీ నిర్వాహకులు: సీఐటీయూ నాయకులు కిషన్



నవతెలంగాణ-తుర్కయాంజల్

కంకార్డు డ్రగ్స్ కంపెనీ వ్యర్థాలను బుధవారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా బ్రహ్మణపల్లి చెరువులో డంపు చేయడానికి ప్రయత్నించారు. గ్రామస్తులు అడ్డుకుని వ్యర్థ పదార్థాల లారీని హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. గురువారం మత్స్యకారులు, సీఐటీయూ, ఏఐటీయూసీ, నాయకులతో కలిసి గ్రామస్తులు కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కిషన్, ఏఐటీయూసీ నాయకులు యాదయ్య, మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహా మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డ్రగ్స్ కంపెనీని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ నిబంధనలను ధిక్కరించి ప్రాణాంతకమైన రసాయనాలను కలపడాన్ని వారు ఖండించారు. గతేడాది కూడా ఇదే విధంగా చెరువులో వ్యర్థాలను కలపడంతో లక్షల రూపాయలు విలువ చేసే చేపలు మృతి చెందాయని గుర్తు చేశారు. పొలాల్లో కూడా వ్యర్థాలను పారపోస్తున్నారని అధికారులకు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కంపెనీని మూసివేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డా.మహేష్ మాట్లాడుతూ పారపోసిన వ్యర్థాల శాంపిల్‌ను సేకరించామని అన్నారు. సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల, పీసీబీ అధికారుల ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ధర్నా కార్యక్రమంలో కౌన్సిలర్ కొండ్రు మల్లేష్, డైరెక్టర్ చాపల యాదగిరి, నాయకులు కొండ్రు శ్రీనివాస్, సంపతీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలి

● రవాణా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు

● సంఘర్ష యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వనస్థలిపురం

రవాణారంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు డిమాండ్ చేశారు. గురువారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ ఆటో స్టాండ్, సుష్మ థియేటర్ వద్ద రవాణారంగ కార్మికుల సంఘర్ష యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు, ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది పైగా కార్మికులు రవాణా రంగంలో పని చేస్తున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో ఈ రంగాల్లో స్వయంగా ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా.. వివిధ రంగాల్లో వేధింపులకు గురి చేస్తున్నాయని చెప్పారు. రవాణారంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డీజిల్, పెట్రోల్ రేట్లు తగ్గించాలని, అనువైన స్థలాల్లో అడ్డాలు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, ఊదరి రమేష్, రాములు, శంకర్ గౌడ్, బాల నరసింహ, అశోక్, శ్రీధర్, సుధాకర్, పెంటా రెడ్డి, మారయ్య, ఎస్.అశోక్, యాదగిరి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆటో స్టాండ్, సుష్మ థియేటర్ వద్ద

### అల్కాపురి, రామకృష్ణాపురం ఆటో స్టాండ్ వద్ద

**సరూర్‌నగర్:** సరూర్ నగర్ సర్కిల్ అల్కాపురి, రామకృష్ణాపురం ఆటో స్టాండ్ వద్ద రవాణారంగ కార్మికుల సంఘర్ష యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది పైగా కార్మికులు ఆటో ట్యాక్సీ, గూడ్స్, రవాణా, స్కూల్ బస్సుల్లో పనిచేస్తున్నారని చెప్పారు. రవాణారంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో ప్రారంభమైన సంఘర్ష యాత్ర జనవరి 11న సంగారెడ్డిలో ముగుస్తుందని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిని కోరారు. సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య మాట్లాడుతూ 12 లక్షల మంది పైగా పనిచేస్తున్న ఈ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేదన్నారు. కార్యక్రమంలో ఆటో రవాణా రంగం (సీఐటీయూ) నాయకులు కె కిరణ్ రెడ్డి, ఎం శ్రీనివాసరావు, అనంతయ్య, జనార్దన్ రెడ్డి, ఎం. శంకరావ్, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# పీర్జాదిగూడ సిగలో మరో నగ

● స్వచ్ఛ్ సర్వేక్షణ్-2022లో ఓడీఎఫ్ ++ సిటీగా గుర్తింపు

● పట్టణప్రగతి వర్క్‌షాపులో సర్టిఫికెట్ ప్రదానం చేసిన పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

● హర్షం వ్యక్తం చేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిగలో మరో నగ చేరింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో ఓడీఎఫ్ ++ సిటీగా అరుదైన గుర్తింపు లభించింది. గురువారం పట్టణప్రగతిపై ఎంసీహెచ్‌ఆర్‌డీఐలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్, సీడీఎంఏ సత్యనారాయణ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిషేక్ అగస్త్యా, కమిషనర్ డా.పి.రామకృష్ణకు ఓడీఎఫ్ ++ సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బహిరంగ మలమూత్ర విసర్జన పూర్తిగా నిషేధం. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 100 శాతం ఇండ్లకు టాయిలెట్స్ నిర్మాణంతో పాటు ప్రజల, బాటసారుల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం జరిగిన నేపథ్యంలో గతంలోనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పీర్జాదిగూడకు ఓడీఎఫ్‌తో పాటు ఓడీఎఫ్ ++ సిటీగా గుర్తింపు వచ్చింది. అయితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మలమూత్రాలను ఎక్కడ పడితే అక్కడ డంప్ చేయకుండ ఎఫ్ఎస్‌టీపీ (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మించి మలమూత్రాలను కూడా పునర్వినియోగం చేస్తున్న సంగతి విదితమే. ఈ క్రమంలో తాజాగా స్వచ్ఛ సర్వేక్షణ్ - 2022 లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఓడీఎఫ్ ++ సిటీగా గుర్తింపు పొందిందని మున్సిపల్ కమిషనర్ డా.పి.రామకృష్ణ తెలిపారు.

### సంతోషంగా ఉంది

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఓడీఎఫ్ ++ సిటీగా గుర్తింపు పొందడం సంతోషంగా ఉంది. మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించిన అనతి కాలంలోనే దేశంలోని అనేక ప్రధాన, మెట్రో నగరాలకు దీటుగా ఓడీఎఫ్ ++ సిటీగా గుర్తింపు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగింది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతాం. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఒక మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం.

-జక్క వెంకట్ రెడ్డి, మేయర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

# ఆపదలో ఉన్న మహిళల కోసం సఖి

● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

● వనస్థలిపురంలో రూ.60 లక్షలతో సఖి సెంటర్ నిర్మాణం



నవతెలంగాణ-వనస్థలిపురం

ఆపదలో ఉన్న మహిళలకు సఖి సెంటర్ అమ్మలాంటిదని, బాధల్లో ఉన్న మహిళలు, వేధింపులకు గురవుతున్న చిన్నారులు కోసమే రాష్ట్ర ప్రభుత్వం సఖి సెంటర్ ఏర్పాటు చేసిందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో రూ.60 లక్షలతో నిర్మించిన వన్‌స్టాప్ సఖి సెంటర్ భవనాన్ని ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సఖి కేంద్రాలు మహిళలకు రక్షణ కల్పించే కవచంలా పని చేస్తున్నాయని అన్నారు. సమాజంలో మహిళలు హింస, వేధింపుల నుంచి బయట పడేలా భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన బాలికలు, యువతులకు అండగా నిలిచి వారిలో మనోధైర్యాన్ని నింపి కొత్త జీవితం ప్రారంభించేలా సాయపడటంలో ఇతోధిక కృషి చేస్తున్నాయన్నారు. మానసికస్థితి సరిగ్గా లేని మహిళలకు వైద్య సాయంలో తోడుగా ఉంటోందని, మొత్తం మీద అతివల పాలిట అమ్మగా సఖి కేంద్రం మారిందన్నారు. మహిళలకు అత్యవసర పునరావాసం కోసం గదులు, పోలీస్ సాయం, న్యాయ సాయం, వైద్య సాయం వంటి అన్ని వసతులు కోసం దాదాపు రూ. 60 లక్షలతో నేడు ప్రారంభిస్తున్న భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.

గృహహింస, వరకట్నం, పనిచేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం మహిళ హెల్ప్ లైన్ 181 ఏర్పాటుచేశామని చెప్పారు. మహిళలకు ఏదైనా అన్యాయం, అవమానం జరిగినట్లయితే వెంటనే 1098, 100 టోల్ ఫ్రీ నంబర్లుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఈ విషయంపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అనంతరం ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా వికలాంగులకు బ్యాటరీ వీల్‌చైర్స్ ఇవ్వటంతో పాటు, అర్హులైన 35 మంది వికలాంగులకు రూ.26.5 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే జెండర్‌వాయిలెన్స్ మీద రూపొందించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి మోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, సీడీపీఓలు, లక్ష్మీదేవి, మూర్తి, అరవింద శర్మ, రిషి, వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, ఆనంద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### టీఎల్ఎం మేళా ప్రారంభం

**మీర్‌పేట్:** విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహేశ్వరం నియోజకవర్గ స్థాయి (కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, సరూర్ నగర్) టీఎల్ఎం మేళాను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎం ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన వసతులతోపాటు విద్యను అందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు చదువు పట్ల పోటీతత్వం పెంచాలని కోరారు. దేశంలో ఎక్కడైనా మన విద్యార్థులు నైపుణ్యంతో ముందుండేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, డీఈవో సుశీందర్రావు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, ఎంఈఓ కృష్ణయ్య, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

● లేకపోతే ప్రగతిభవన్‌కు తాళం వేస్తాం

● విద్య, వైద్యాన్ని జాతీయం చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సరూర్‌నగర్

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, లేకపోతే ప్రగతిభవన్‌కు తాళం వేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు నుంచి పట్నం వరకు తలపెట్టిన చదువుకోసం.. సామాజిక న్యాయం కోసం బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర గురువారం ఆర్కేపురం డివిజన్‌కు చేరుకుంది. బీజేఆర్‌భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం బీసీ విద్యార్థులు ప్రాణత్యాగాలు చేస్తే దొరలు ఏలుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ అంటే చదువుల తెలంగాణ కావాలి కానీ, బార్ తెలంగాణ వద్దని అన్నారు. ఉచిత విద్య, వైద్యం అందించేవరకు తమ పోరాటాలు ఆగదు అని స్పష్టంచేశారు. కార్పొరేట్ కళాశాలలో ఫీజుల దోపిడీ కొనసాగుతున్న ప్రభుత్వం నియంత్రణకు చర్యలు తీసుకోలేదన్నారు. విద్యార్థులను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తున్నారని, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోతే ప్రగతిభవన్‌కు విద్యార్థులే తాళాలు వేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, బీసీ సమాఖ్య అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా అధ్యక్షులు మణిమంజరి, నాయకులు విక్రమ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చింతకింది స్వామి, నరేష్, కిరణ్, చందు, స్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరెల్లిలో అక్రమ మట్టి దందా

● వీఆర్‌ఏలకు, మట్టి వ్యాపారుల మధ్య వాదోపవాదాలు

● టిప్పర్‌లు సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం భూమిలో నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను స్థానికులు/వీఆర్ఏలు అడ్డుకున్నారు. హయత్‌నగర్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లు, రెండు జేసీబీలను సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పజెప్పారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి రెవెన్యూ సర్వే నెం. 238లో కొంతమంది కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి అక్రమంగా టిప్పర్‌లలో మట్టిని తరలిస్తున్నా విషయం వెలుగులోకి వచ్చింది. బుధవారం అర్ధరాత్రి విషయం తెలుసుకున్న గ్రామస్తులు/వీఆర్ఏలు అక్కడకి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేశారు. కేసు రెవెన్యూ శాఖ సంబంధించిన కావడంతో వారికి అప్పజెప్పారు. కొంతకాలంగా మట్టి వ్యాపారం జరుగుతున్న, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోపక్క అక్రమ మట్టి వ్యాపారానికి స్థానిక ఎంపీటీసీ వారికి సహకరిస్తూ అధికారులతో మాట్లాడుదాం, పంచాయితీ ఎందుకంటూ అనడంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ భూములు/ఆస్తులు కాపాడాల్సింది పోయి, అధికారులకు ఫోన్ చెయ్యి మాట్లాడుకుందాం అనడం గ్రామంలో చర్చాంశంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. సీజ్ చేసిన ఐదు టిప్పర్లు, రెండు జేసీబీలను రెవెన్యూ అధికారులకు అప్పజెప్పి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గౌరెల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే 238లో జరుగుతున్న భూ అక్రమ మట్టిదందాపై వివరణ కోసం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ ఎత్తకపోవడం కొసమెరుపు. బాధ్యత గల అధికారులు బాధ్యతారాహితంగా వ్యవహరిస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# భూమి లాక్కోవద్దని రైతుల ఆందోళన



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 196లో గత ప్రభుత్వం రైతులకు జీవనోపాధి కోసం కొంత భూమిని కేటాయించింది. ఆ భూమిని అమ్ముకున్నారంటూ తహసీల్దారు గతంలో బోర్డులు కూడా పెట్టారు. క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నామంటూ గురువారం రెవిన్యూ అధికారులు సదరుభూమిలో చదువు చేస్తుండగా రైతులు అడ్డుకున్నారు. భూమిని తాము అమ్మలేదని అందులో వర్షాధార పంటలు వేస్తున్నామని, అందులో క్రీడా మైదానం ఏర్పాటు చేయొద్దని కోరుతూ ఆందోళన చేపట్టారు. అనంతరం రైతులు గంగి శంకర్, గంగి జగన్, గంగి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమి సర్వే నెంబర్ 196లో పంటలు వేస్తూ వాటిపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. సర్పంచి భర్త సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ భర్త వేణు తమపై కక్ష కట్టి కావాలని క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి తమ భూమిని తమకు ఇప్పించాలని కోరారు. దీనిపై కోర్టు నుంచి స్టే కూడా తెచ్చుకున్నామని, అందులో ఎలాంటి పనులు కొనసాగివద్దని కోర్టు ఆర్డర్ ఉందని తెలిపారు. దీనిపై తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన భూమిని గంగి జగన్, గంగి శంకర్ అమ్ముకున్నారని, డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని తెలిపారు. అందుకే అందులో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశామని కలెక్టర్ ఆదేశాల మేరకు అందులో క్రీడా మైదానం ఏర్పాట్లు చేసేందుకు సర్వే చేశామని వివరించారు.

## మైక్రో ఎస్ఈడీ, ఓఎస్ఈడీ లైన్‌అప్స్‌ని విడుదల చేసిన శాంసంగ్

నవతెలంగాణ- హైదరాబాద్

శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ దాని జీవనశైలి ఉత్పత్తులు, ఉపకరణాలతో పాటుగా సీఈఎస్ 2023కి ముందుగానే దాని కొత్త నియో క్యూ ఎల్ఈడీ, మైక్రో ఎల్ఈడీ, శాంసంగ్ ఓఎల్ఎస్ఈడీ లైన్‌అప్సని విడుదల చేసింది. ఈసందర్భంగా శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ విజువల్ డిస్ ప్లే బిజినెస్ ఈవీపీ ఛెయోల్గి కిమ్ మాట్లాడుతూ...2023లో తాము ఇన్నోవేషన్ సరిహద్దులను వినియోగదారులకు కేవలం ప్రీమియమ్ పిక్చర్ నాణ్యత అందించడం మాత్రమే కాకుండా మరింతగా, వారికి ఏమి అవసరమో, వారి కనెక్టెడ్ ఇంటి నుండి ఏమి కావాలో అనుకూలీకరించబడి హోలిస్టిక్, ప్రీమియమ్ పరికర అనుభవాన్ని అందించడానికి దాటుతున్నామన్నారు. స్మార్టింగ్స్ జీవితాని ప్రతిరోజు మరింత భరణీయంగా, ప్రాప్యతతో, ఆనందమయంగా చేయడానికి తమ సాంకేతికత అంతరాయం లేనిదన్నారు. సులభంగా తెలుసుకోగలిగేదన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం

● సైబర్ సెక్యురిటీపై స్పెషల్ ఫోకస్

● ల్యాండ్ మాఫియాపై నజర్

● పెట్రోలింగ్ వ్యవస్థ మరింత పటిష్టం

● రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో/హయత్‌నగర్

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్టు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ కట్టడి చేయడం, నేరం జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకొని, ఆ కేసును ఛేదించే లక్ష్యంగా ముందుకెళ్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. సామాన్య ప్రజలకు, చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్ అని, చట్టాన్ని అతిక్రమించి నేరం చేసే వారిపై పోలీసులు కఠినంగా ఉంటారని చౌహాన్ స్పష్టం చేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన మొదటి సారిగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌గా ఉన్నప్పుడు అల్వాల్ డీసీపీగా, సైబరాబాద్ జాయింట్ కమిషనర్‌గా ఇదే ప్రాంతంలో పనిచేశానని ఇప్పుడు అదే ప్రాంతానికి కమిషనర్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. తనపై ప్రభుత్వం ఉంచిన బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అదే తరహాలో పెట్టుబడులు సైతం వస్తాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ శాఖకు దిశా నిర్దేశం చేసిన విషయాన్ని గర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా పటిష్టమైన శాంతిభద్రతలు రాష్ట్రంలో ఉండడంతో అభివృద్ధి వేగంగా జరుగుతూ సామాన్య ప్రజలకు ఫలాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో పనిచేసిన సీపీ మహేశ్ భగవత్ పటిష్టమైన వ్యవస్థను, టీమ్‌ను ఏర్పాటు చేశారని, ఆయన బాటలో నడుస్తామన్నారు. దానితో పాటు ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా ప్రజల గుండెల్లో సేఫ్టి అండ్ సెక్యూరిటీ బావన ఉండేలా మెరుగైన పోలీసింగ్ చేస్తామన్నారు. హైదరాబాద్ అనేది దేశంలోనే అత్యంత సురక్షితమైన నగరమని గుర్తు చేశారు. కొత్త ఛాలెంజ్‌లు వస్తున్నాయని, వాటిని అధిగమించేందుకు ఇప్పటికే సిద్ధమయ్యామన్నారు. రోడ్డు భద్రతపై దృష్టి పెట్టి రోడ్డు ప్రమాదాలు కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనరేట్ పరిధిలో 23 లక్షల వాహనాలుండగా, మరిన్ని వచ్చిపోతుంటాయన్నారు. పాదచారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రెడ్‌లైట్ పడ్డా వాహనాలు ముందుకు వెళ్లి ప్రమాదానికి కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తాను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ప్రజల సేవ కోసమే తాము ఉన్నామన్నారు. ఇంకా పలు అంశాలపై ఆయన ఏమన్నారంటే...

### మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

మహిళలపై జరిగే వేధింపులలో సైబర్ పరంగా జరిగే సైబర్ స్టాకింగ్ పెరుగుతున్నాయన్నారు. మొబైల్, సోషల్‌మీడియాతో ఎంతో సమాచారం షేర్ అవుతుంది, అయితే దీనిని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, సోషల్‌మీడియా, ఫోన్లలో వేధించడం చేస్తుంటారు, అలాంటి నిందితులపై కఠిన చర్యలు తీసుకుటామన్నారు. అలాగే సైబర్‌స్టాకింగ్‌కు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహిళల భద్రతపై ప్రధాన దృష్టి పెట్టడంతో పాటు హాట్‌స్పాట్స్‌ను గుర్తించి అక్కడ పెట్రోలింగ్ వాహనాలు తిరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్కూళ్లు, కాలేజీలు, కార్యాలయాలు వదిలిన సమయంలో పెట్రోలింగ్ వాహనాలు ఆయా రూట్లలో తిరగడం ద్వారా విజుబుల్ పోలీసింగ్‌తో నేరగాళ్లలో బయం ఉంటుందన్నారు. నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, డయల్ 100, షీ టీమ్స్‌ను సంప్రదించాలని సూచించారు.

### టెక్నాలజీతో నేరాల నియంత్రణ

నేరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. నేరం జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎందుకు నేరం జరుగుతుందనే విషయాన్ని గుర్తించి తగిన చ్యలు తీసుకుంటామన్నారు. కీసర, ఘట్‌కేసర్ వంటి ప్రాంతాలలో పట్టణీకరణ పెరిగి గెటెడ్ కమ్యూనిటీలు పెరుగుతున్నాయన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసియేషన్స్ సహకారంతో నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గెటెడ్ కమ్యూనిటీలు, అపార్టుమెంట్లు, వాణిజ్య ప్రాంతాలు సెక్యూరిటీతో పాటు సీసీ కెమెరాలను తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు. కనీసం రెండు కెమెరాలైన పెట్టాలి, నేరం జరగకుండా ఉండేందుకు ఎంతో సహకరిస్తాయని, నేరం జరిగినా వెంటనే కేసు ఛేదించేందుకు వీలవుతుందన్నారు. రాచకొండలో సీసీ కెమెరాలు తక్కువగానే ఉన్నాయని నేను సైతం ద్వారా ప్రజల సహకారంతో మరిన్ని కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై తిరుగుతూ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతున్నారని, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

### భూ కబ్జాలు.. సివిల్ తగాదాలపై సీరియస్

రాచకొండలో భూ తగాదాలు, భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం, బ్లాక్‌మెయిలింగ్ ఘటనలు జరిగితే గతంలో సీపీ అలాంటి వాటిపై తగిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దానిని కొనసాగిస్తూ ఎక్కడైతే పోలీసు అవసరముంటుందో అక్కడకు వెళ్లి సామాన్య ప్రజలకు ఇబ్బంది కాకుండా వారికి సమస్య పరిష్కారానికి సూచనలు చేస్తామని, సివిల్ సంబంధం లేని విషయాలపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

## నేడు కీసరగుట్ట ఆలయ చైర్మెన్‌గా తటాకం రమేష్ శర్మ బాధ్యతల స్వీకరణ

**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

కీసరగుట్ట ఆలయ చైర్మెన్‌గా తటకం రమేష్ శర్మ నేడు (శుక్రవారం) బాధ్యతలను స్వీకరించనున్నారు. వంశపారంపర్య ధర్మకర్తలుగా ఉన్న సభ్యులు రొటేషన్ పద్ధతిలో ప్రతి సంవత్సరం ఒకరు చైర్మెన్‌గా బాధ్యతలు చేపడుతారు.

ప్రస్తుతం ఉన్న తటాకం ఉమాపతి శర్మ గడువు పూర్తి కావడంతో తటాకం రమేష్ శర్మ బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మల్లారెడ్డి ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. స్వామి వారి భక్తులు, వివిధ పార్టీల నాయకులు ప్రమాణ స్వీకారానికి వచ్చే అవకాశాలు ఉండటంతో ఆలయంలో తగిన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు.



## మంత్రి మల్లారెడ్డికి ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు

**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డిని కీసర మండల ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ, జడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, ఎంపీటీసీ కవితా శశికాంత్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు



సంతోషంగా ఉండాలన్నారు.

## ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ

**నవతెలంగాణ-కంటోన్మెంట్**

ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి బాధ్యతలు చేపట్టిన వేణుగోపాలాచారిని దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మినిస్ట్రీస్ క్వార్టర్స్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో తన అనుచరులు, సంఘం నాయకులతో కలిసి పాల్గొని వేణుగోపాలచారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు ముప్పిడి నవీన్. నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న నేతకు ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి దక్కడం సంతోషదాయకమని ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాదిగ అన్నారు. వేణుగోపాల చారి సార్‌కు తమ సంఘం



ఎప్పుడు అన్నివేళలా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్ర సాయి, బి.హరి, ఆకాష్, కలీమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ పౌరుల్లో ఆనందం... బోర్డు ఉద్యోగుల్లో ఆందోళన

**నవతెలంగాణ-కంటోన్మెంట్**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలను సివిల్ ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపేందుకు ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నెల రోజుల్లో కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో తిరిగి విధి విధానాలను తెలుసుకునేందు పర్యటన పర్యటించనుంది. ఇక్కడ పరిస్థితులను అధ్యయనం చేసి నెల రోజులుగా కేంద్రానికి నివేదిక కూడా ఇవ్వాలని ఆ కమిటీకి కేంద్రం సిఫార్సు చేసింది. ఆందోళన చెందుతున్న ఉద్యోగులు కంటోన్మెంట్ ప్రాంతం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయితే తమకు ఇబ్బంది కలుగుతుందని కంటోన్మెంట్ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ లక్షల్లో జీతం తీసుకుంటున్న అధికారులు జీహెచ్ఎంసీలో విలీనం అయితే వారి జీతం వేలల్లో ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా బోర్డులో ఉన్నత పదవిలో ఉన్న వారు ఆందోళన చెందటం గుసగుసలాడటం కనిపిస్తోంది. కంటోన్మెంట్




జీహెచ్ఎంసీలో విలీనం అయితే మురికివాడలో నివసిస్తున్న ప్రజలు కష్టాలు కూడా పోతాయని భావిస్తున్నారు. ఇంతవరకు లభించలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఈ సివిల్ ప్రాంతాలు వెళ్తే వారి కష్టాలు కూడా గట్టెక్కుతాయన్న ఆనందంతో మురికివాడ వాసులు ఉన్నారు. ఏదేమైనా మూడు నెలల లోపల విలీనం ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెప్పకనే చెప్తున్నారు. విలీనం అనంతరం ప్రస్తుతం ఎనిమిది వార్డుల్లో ఉన్న కంటోన్మెంట్ బోర్డులో ఎన్ని డివిజన్లు చేయాలన్న విషయాన్ని ఆలోచిస్తారని పేర్కొంటున్నారు.

## నిజాలను నిర్భయంగా రాసేది నవతెలంగాణ

### డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

**నవతెలంగాణ-జవహర్‌నగర్**

నిజాలను నిర్భయంగా రాసేది నవ తెలంగాణ పత్రికని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గురువారం కార్పొరేషన్‌లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి, పరిష్కరించడంలో నవతెలంగాణ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, బండకింది ప్రసాద్, నర్సింహా, జోన్ ఇన్‌చార్జి జహంగీర్, లక్ష్మన్



తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేసిన కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్. -నవతెలంగాణ,జవహర్‌నగర్




నవతెలంగాణ నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెంద్రశేఖర్. -నవతెలంగాణ,జవహర్‌నగర్

## అవగాహన కల్పించేందుకు యాత్ర




**నవతెలంగాణ-కంటోన్మెంట్**

అవయవదానంపై అవగాహన కల్పించేందుకు ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ మోహన్ ఫౌండేషన్ కలిసి 5500 కిలోమీటర్ల యాత్రను కొనసాగిస్తోంది. ఈ మేరకు గురువారం నాడు సికింద్రాబాద్ టివోలీ ప్రాంతంలో ఈ యాత్రను నిర్వాహకులు ప్రారంభించారు. 3 వారాల కార్యక్రమానికి భారతదేశ మొత్తం ఈ యాత్ర సాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజల్లో అవయవాల దానం చేసే విషయంపై అవగాహన కల్పించడానికి చేపట్టినట్లు, ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు చెప్పారు. జిందగీ ఎక్స్‌ప్రెస్ అని పిలవబడే ఒక రకమైన రిలే మారథాన్‌ను ప్రారంభించడం ద్వారా, వారి జీవిత బీమా సంస్థ దేశవ్యాప్తంగా దాదాపు 5,500 కిలోమీటర్లు పర్యటించనుంది అన్నారు. అవయవ దానంపై అవగాహన పెంచడానికి, తమ అవయవాలకు సంబంధించి సరైన ఎంపిక చేసుకోవడంలో ప్రజలకు సహాయపడటానికి-అవయవాలు అందించడాన్ని కొనసాగించండి అనే సందేశాన్ని అందిస్తుంది. అని తెలిపారు. వరుసగా 4వ సంవత్సరం ఈ జీవిత బీమా రాష్ట్ర సమస్త అవగాహన చేపడుతోందని రాష్ట్ర ప్రతినిధులు వివరించారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో అవార్డులు అందుకున్న మున్సిపల్ కమిషనర్లు





**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకుగాను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలకు అవార్డులను అందజేశారు. నగరంలో జరిగిన అవార్డుల పంపిణీలో కేటీఆర్ చేతుల మీదుగా నాగారం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ స్వామిలకు ప్రశంస పత్రాలను అందజేశారు. అవార్డుల పంపిణీలో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.

## శబరిమలకు సైకిల్ యాత్ర

**నవతెలంగాణ-జవహర్‌నగర్**

అయ్యప్పస్వామి దర్శనానికి ధర్మశాస్త్ర అయ్యప్ప సన్నిధి భజన సామ్రాట్ గురుస్వామి సదాచారి సైకిల్‌పై బయలు దేరారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ జమల్పూర్ నవీన్ కుమార్ స్వాగతం పలికి, మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలతో జవహర్ నగర్ ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలని కోరారు. గురువారం బొల్లారంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాల ధరించిన స్వాముల బృందం అయ్యప్పస్వామి దేవాలయానికి బయలు దేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ నవీన్‌కుమార్ వారికి వీడ్కోలు తెలిపారు. ప్రతి ఒకరూ భక్తిమార్గం అలవర్చుకోవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో మాల ధరించి చేసిన పూజలతో శుభాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## సంబురాలు నిర్వహించిన మంచి వికాస్ ప్రతినిధులు

**నవతెలంగాణ-కంటోన్మెంట్**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని సివిల్ ఏరియాలను మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీని వేయడంతో కంటోన్మెంట్ వికాస్ మంచి గురువారం నారు ఆనందాన్ని వ్యక్తం చేశారు టికెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాణా సంచాలను కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రజలకు సమస్యలుగా మారిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని నినాదంతో ఈ సంస్థ ఏర్పడి విలీనం విషయంపై రక్షణశాఖ అధికారుల చుట్టూ సమస్యలు పాటు తిరిగి విలీనాన్ని చేపట్టేందుకు చేసిన కృషి ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వారి కృషి వల్లనే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని, కమిటీని కూడా ఏర్పాటు చేయించిందని ఈ సందర్భంగా మంచి వికాస్ ప్రతినిధులు పేర్కొన్నా పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షుడు గడ్డం అబెల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, మహ్మద్ ఫసి, ప్రభు గుప్తా, అంబాల శ్రీనివాస్, అరుణ్ యాదవ్, డీబీ దేవేందర్, మురళి యాదవ్, నరసింహ, వెంకట్రావు, యాదగిరి, బల్వంత్ రెడ్డి, మీనా భాస్కర్ జ్ఞాన ప్రకాష్, గిరి, సాయి కుమార్, శ్యామ్ రావు, ఎమ్మార్పీఎస్ సునీల్ కుమార్.

---

**IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**O. S. No: 1009/2020**

**Between:**
**State Bank of India ... Plaintiff**
**AND**
**1) R Nirmala Mary W/o R Harry Sebastian, Aged 53 years, Occ: Employee, R/o 8-3-167/A/60, Vikas Nagar, A.G. Colony, S.R. Nagar Hyderabad - 500038.**
**2) R Harry Sebastian S/o. Ragavan, Aged 58 years, Occ: Employee, R/o 8-3-167/A/60, Vikas Nagar, A.G. Colony, S.R. Nagar, Hyderabad 500038. ...Defendant**

**Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 19.01.2023. Hence your are hereby directed to appear before the said court on 19.01.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.**

**//By order of the Court//**
**B. Sriram Kartik, S Kishore**
**Advocates, Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500 068.**

---

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**O. S. No: 3909/2021**

**Between:**
**State Bank of India ... Plaintiff**
**AND**
**1). Divya Joshi D/o. Hitgndra Joshi Aged 30 years, Occ: Business, R/o H. No3-6-677/2, Flat No.514, MSK Towers, Street No.11, Himayath nagar, Hyderabad -500029.**
**2) Hema Joshi W/o. Hitgndra Joshi Aged 50 years, Occ: Business, R/o H. No.3-6-677/2, Flat No514, MSK Towers, Street No.11, Himayath-nagar, Hyderabad-500029. ...Defendant**

**Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 20.01.2023. Hence your are hereby directed to appear before the said court on 20.01.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.**

**//By order of the Court//**
**B. Sriram Kartik, S Kishore**
**Advocates, Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500 068.**

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RAJENDRANAGAR, RANGA REDDY DISTRICT: AT: UPPARPALLY**
**O.S.NO.381 OF 2022**

BETWEEN:
M.ANITHA AND OTHERS ...PLAINTIFFS
AND
The Tahsildhar,Rajendrangar Mandal, Ranga Reddy District.
All concerned ...DEFENDANT

**PUBLICNOTICE**

TO,
All concerned

Please take notice that the above Suit is filed by the plaintiffs for Declaring the plaintiffs as legal heirs of late DANDLA YADAMMA died on 04-05-2022 and late DANDLA KISTAIAH who is the father of plaintiffs was died on 04-07-2020 for legal status. The Honble Court posted the above suit on 01-02-2023 for appearance interested persons in this regard on 01-02-2023 at 10:30 A.M. If any persons do not appear in person or through their counsel on the said date, the case will be heard and determined in their absence.

**(BY THE ORDER OF THE COURT)**
**BOYENI SRINIVAS**
**ADVOCATE**
O/o. H.No.9-1-43/53/17/c, Prashanth Nagr,Langar House, Hyderabad.

---

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT HYDERABAD**
**O.S. No. 3183 OF 2022**

Between:
Sri. Gundla Chalapathi, ....Plaintiff
And
Smt. T. Nagamani ..... Defendant
To:
Smt. T. Nagamani W/o Kameshswara Rao,R/o H.No.6-2-954, Chintalbasti, Khairatabad,Hyderabad-500024.

Please take notice that above name petitioners filed the suit for recovery of money against the Defendant herein on the file of this Hon'ble Court and this Hon'ble Court permitted to publish the notice against the Defendant mentioned above by way of paper publication and the suit is posted on 24-01-2023 for your appearance at 10.30am make yourself convenient to appear before the Hon'ble Court on the date and time mentioned supra, as otherwise the matter will be decided exparte.

**//BY ORDER OF THE COURT//**
**(P. MADHUSUDHAN REDDY)**
**ADVOCATE**
R/o. 2-2-24/BL/18-20
CHANDAN TARA RESIDENCY
PLAT NO: 502 5TH FLOOR
A212 BAGH DD COLONY
AMBER PET, Hyderabad- 500013
M-9866 415506

---

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION - III,AT: HYDERABAD**
**CC. No. 484 OF 2021**

Between:
KLC Constructions
Rep by its Managing Partner
Mr. K. Kishore Kumar .........Complainant
AND
M/s. Volvo Auto India Pvt Ltd.,
and another .......Opposite Parties
To
M/s. Talwar Cars Pvt Ltd
Rep by its Managing Director,
Mr. Sunil Talwar, Talwar Towers, H. No. 1-2-31/A,B31, Industrial Estate, Sanath Nagar,Hyderabad - 500 018

**NOTICE**

Please take notice that KLC Constructions, Rep by its Managing Partner, Mr. K. Kishore Kumar, S/o. Laxmichand Age: 42 Years, Occ.Business R/o. Flat No. 112, Sapphire Bloc, My Home Jewel, Madinaguda,Miyapur, Hyderabad- 500 049, has filed CC No. 484 of 2021 before the Hon'ble District Consumer Disputes Redressal Commission - III at Hyderabad against you.

That the above CC stands posted on 20-01-2023 for your appearance. You are called upon to appear before the Hon'ble Court. If you fail to appear either in person or through your pleader, the above CC will be decided on merits.

**(By order of the HON'BLE COMMISSION)**
**CMR VELU**
**Advocate**
Flat No## 102, Shyam Chabras Vihar.
Opp: Punjab National Bank, S.D.Road
Secunderabad-500003.
Mobile No.9848010678

---

**IN THE COURT OF THE HON'BL XVIIIth SR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**
**OS No. 312 of 2017**

Between :
State Bank of IndiaSmall & Medium Enterprises Centre (SMEC) ....Plaintiff
And
M/s. J.R. Systems,Rep. by its Proprietor Smt. K. Radhika & others ....Defendants
To
1. M/s. J.R. Systems,Rep. by its Proprietor,Smt. K. Radhika
2. Sudarshan Kandoori
3/o. Pandurangam,both 1 and 2 R/o. Flat No. 402, DMR Sahyadri, Tilak Nagar, New Nallakunta, Hyderabad

**NOTICE**

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs. 5,74,813/- (Rupees Five Lakhs Seventy Four Thousand Eight Hundred and Thirteen only) before the Hon'ble XVIIIth Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 17-01-2023 for your appearance. You have to appear before Hon'ble XVIIIth Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad, at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

**By order of the Hon'ble XVIIIth Sr. Civil Judge, City Civil Courts, at Hyderabad**
**M.P. SANJAY**
**Advocate for the Plaintiff**
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad – 500 009
Ph : 040-29558473, Cell : 8885625424

---

**IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL, JUDGE,RANGA REDDY DISTRICT, AT : IBRAHIMPATNAM**
**I.A. NO. 206 OF 2022**
**IN**
**I.A. NO. 24 OF 2022**
**IN**
**O.S. No. 1646 of 2016**

Between:
Kurma @Dulla Maheshwar
....Petitioner/Plaintiff
AND
Jaithwaram Buchi Reddy Died per LRs
Respondent/Defendant
Smt. J. Kalamma and others
....Respondents/Proposed Defendants
To.
Sudini Keerthana, W/o. Vishnu Vardharn Reddy,Aged major, Occ: Housewife, R/o. Thurka Yamjal Village,Abdullapurmet Mandal, Ranga Reddy District.
(respondent no.4)

**NOTICE**

It is hereby taken notice that the plaintiff herein has filed the Lrs petition to bring the legal heirs of Jaithwaram Buchi Reddy along with section 5 petition in above suit against you and other respondents/defendants in the above mentioned court and the above matters is posted on 20-01-2023 for your appearance and Counter. Therefore it is here by informed that, you should appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the abovementioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

**(BY ORDER OF THE COURT)**
**J. INDRAVARDAN GOUD**
Advocate,
Office at Flat no. 131, Ist
Sairam Nagar Colony,Chempapet,Hyd.

---

**IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL, JUDGE,RANGA REDDY DISTRICT, AT : IBRAHIMPATNAM**
**I.A. NO. 210 OF 2022**
**IN**
**I.A. NO. 27 OF 2022**
**IN**
**O.S. No. 1702 of 2016**

Between:
Kurma @Dulla Maheshwar
....Petitioner/Plaintiff
AND
Jaithwaram Buchi Reddy Died per LRs
Respondent/Defendant
Smt. J. Kalamma and others
....Respondents/Proposed Defendants
To.
Sudini Keerthana, W/o. Vishnu Vardharn Reddy,Aged major, Occ: Housewife, R/o. Thurka Yamjal Village,Abdullapurmet Mandal, Ranga Reddy District.
(respondent no.4)

**NOTICE**

It is hereby taken notice that the plaintiff herein has filed the Lrs petition to bring the legal heirs of Jaithwaram Buchi Reddy along with section 5 petition in above suit against you and other respondents/defendants in the above mentioned court and the above matters is posted on 20-01-2023 for your appearance and Counter. Therefore it is here by informed that, you should appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the abovementioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

**(BY ORDER OF THE COURT)**
**J. INDRAVARDAN GOUD**
Advocate,
Office at Flat no. 131, Ist
Sairam Nagar Colony,Chempapet,Hyd.

---

**IN THE COURT OF THE HONOURABLE IV METROPOLITAN MAGISTRATE-CUM-IV JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
**O.S.NO. 85 OF 2022**

BETWEEN:
1. Smt.Somsole Suguna Kumari, Wife of late Pirangi Nagaraju,Aged about 55 years, Occ: Employee,Resident of H.No.19-105/A,Vivekananda Nagar, Dilsukhnagar,Saroornagar Mandal, Ranga Reddy District.
2. Sakary Pirangi Dharani, Wife of Ch.Praveen,D/o. late Pirangi Nagaraju,Aged about 29 years, Occ: Software Employee,Resident of H.No.19-105/A,Vivekananda Nagar, Dilsukhnagar, Saroornagar Mandal, Ranga Reddy District.
3. Sakary Pirangi Karthik,Son of late Pirangi Nagaraju,Aged about 21 years, Occ: Student,Resident of H.No.19-105/A, Vivekananda Nagar, Dilsukhnagar, Saroornagar Mandal, Ranga Reddy District. ...Plaintiffs

- A N D -

1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District.
2. All concerned. ...Defendants

**SUMMONS**

The plaintiff herein filed the above suit for Declaration and to declare the plaintiffs as legal heirs of late Pirangi Nagaraju. The Honourable Court was pleased to order for publication of this notice for your appearance and the matter is posted to 18.01.2023 at 10.30 a.m. and therefore, you may appear before this Honourable Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicate in due process of law. Hence, this notice.

**BY ORDER OF THE COURT**
**[K. VENKATA REDDY]**
**M.R.DEEPAK RAJ**
**ADVOCATES**
202, RANJEETH TOWERS, OPP: PRAGATHI DEGREE COLLEGE FOR WOMEN DILSUKHNAGAR, HYDERABAD

---

**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRCT AT: L.B.NAGAR**
**I.A.No. 664 OF 2017**
**IN**
**O.S.No. 823 OF 2016**

Between:-
BURRA INDRASENA
.... PETITIONER/PLAINTIFF
AND
BURRA SIDDESHWAR GOUD &OTHERS ... RESPONDENTS/DEFENDANTS
TO
1. TANNIRU CHINNA S/O. T. KONDAIAH, Aged 41 Years,Occ: Business, R/o. H.No.13-6-448/A/30, Heera Nagar, Gudimalkapur, Hyderabad. -R12
2. GOVINDIGARI VENKATESH S/O. LATE G. KRISHNA Aged about: 29 years, Occ: Business, R/o. H.No.3-19-1, Kismathpur Village, Gandipet Mandal, Ranga Reddy District. -R13
3. G. ANURADHA W/O. G. PRABHAKAR, Aged about 38 Years,Occ: Housewife, R/o. H.No.8-3-168/B/11/A, Laxmi Nagar, Lane 1, Hyderabad District. -R14
4. GOTURI BALRAJ GOUD S/O. G. ANJAIAH GOUD, Aged 60 Years,Occ: Retd. Employee, R/o. H.No.402-A, Sri Sai Krupa Apts.,Madinaguda, Miyapur, Hyderabad District. -R15
5. BHARATHI CONSTRUCTIONS AND TENT HOUSE Rep. by its Partner: N. SHEKHAR S/O. LATE N. VITTALAIAH, Aged about: 38 years, Occ: Business, R/o.H.No.4-40,Kismathpur Village, Gandipet Mandal, Ranga Reddy District. -R16

**NOTICE**

Please take notice that the above named Petitioner / Plaintiff has filed IA.No.664 of 2017 under Order I Rule 10(2) of CPC to implead the proposed Parties as Defendants No.8 to 16 in the above Suit and the above IA is posted on 19-01-2023 for your appearance and Counter if any, as such you are hereby directed to appear before the Hon'ble Court on 19-01-2023 at 10.30 a.m. in person or through counsel,failing which the above matter will be heard and disposed off in accordance with law.

**(BY ORDER OF THE COURT)**
**I. NAGENDER RAO**
**Advocate (TS/259/1995)**
**Counsel for Petitioner / Plaintiff**
Residence:Flat No.104, 1 st Floor, Om Chaitanya Samrudhi Apts, Sangam Road, Langer House,Hyderabad - 500 008, T.S.Cell : 9949001407

---

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE: AT BHONGIR**
**C.M.A.NO. 13 OF 2021**

**BETWEEN:**
Navva Damaneswar Rao
...Appellant
AND
Maddiboina Ramesh
....Respondent

**NOTICE**

To
Maddiboina Ramesh, S/o. Late Laxmaiah, Age 49 years, Occ: Business, R/o. H.No.13-1-712, Mangalhat, Hyderabad, Managing Partner of M/s. Sri Vinayaka Estates, # Plot No.211, Budha Nagar, Uppal Depot, Madchal-Malkajgiri District.

That the above case posted on 19-01-2023 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 19-01-2023 at 10.30AM, the matter will be decided exparte.

**BY THE ORDER OF THE HON'BLE COURT**
**VALLAMDASU VENKATAIAHGOUD**
ADVOCATE
Yadadri Bhuvanagiri Dist.
Cell: 9885489102

---

**SUMMON**
**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA**
**A.A./C.F.No: 132 OF 2022**

BETWEEN:
Shriram Chits India Pvt Ltd, Nalgonda Branch, Rep by its Authorised Signatory N. Rajkumar, .....DISPUTANT
AND
1) Shaik Rahimbaba S/o. Yusaf Baba, DOB: 28-01-1987, Occ: Production Area II CTO - I, O/o. Dr. Reddy's Laboratories, Bollaram, Hyderabad. R/o. C-165, Main Road, Palakidu, Suryapet(dist), Pin Code.508218.
2) Md. Imam S/o. Md Khasim, DOB: 01-12-1964, Occ: Head Constable, Pc No.7240, O/o: Commissioner Of Police Hyderabad City Department. R/o. H.No. 10-3-285, Humayun Nagar, Hyderabad.
3) Md Ibrahim S/o. Razzaq, DOB: 16-10-1981, Occ: Senior Assistant, O/o: DE/OP/TSSPDCL, Miryalaguda, Nalgoda(dist). R/o. H.No.14-732, Shanthi Nagar, Miryalaguda, Nalgonda (dist).
4) Shaik Jahangir S/o. Mahaboob, DOB. 05-11-1965, Occ: Driver, Employee ID:209467, O/o. TSRTC, Kalyana Mandapam Depot, Hyderabad. R/o. Flot No.18/14, Block No. 14, Jannuram Colony, Cherlapally(vi), Ghatkesar(M), K.V Rangareddy(dist).
5) Md. Ghouse Pasha S/o. Sardar Ali, DOB: 18-06-1965, Occ: Business, O/o: Royal Fruit Merchants, Kondamallepally (Vi), Devarakonda (M), Nalgonda{dist). R/o. H-No.4-197/3, Kondamallepally (Vi), Devarakonda (M), Nalgonda (dist).
6) Pandiri Saidulu S/o. Narsaiah, DOB: 12-06-1983, Occ: Artisans, O/o: TSSPDCL, S S Indugula(vi), Thipparthy (M), Nalgonda(dist). R/o. H.No.4-40, Indugula (Vi), Thipparthy (M), Nalgonda(dist).
....OPPONENTS

Where as the above named petitioner has made an application for reference of dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act 1982 for the chit Series NMR03/23 which was sanctioned bearing Previous sanction Order No: 148/2017 and date on 28-03-2017 to be examined under the provisions of section 64 of chit Funds Act 1982. As on the date of filing disputed claim is Rs. 5,72,500-00 you are hereby directed to appear before Deputy Registrar of Chits/Arbitrator, NALGONDA at Municipal complex, Nalgonda in person duly on Date: 23.01.2023 at 11.00 A.M. in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above-mentioned date and time and no counter is filed. The case will be disposed on its merits as exparte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NALGONDA.**

## ఈ శ్రమ్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంగళరావు నగర్ డివిజన్, యూసుఫ్ గూడా లేబర్ అడ్డా వద్ద గురువారం అన్ని రకాల కార్మికులకు ఈ శ్రమ కార్డులు జారీ చేయుటకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ప్రమీల, సీఐటీయూ నాయకులు అశోక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది వివిధ రకాల కార్మికులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి కార్మికుడూ ప్రమాదవశాత్తు చనిపోతే రూ.రెండు లక్షల వరకు బీమా సౌకర్యం కలిగి ఉంటారనీ, ప్రతి కార్మికుడికీ అవగాహన కల్పించుటకు, ఈ విధమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## 46 ఏండ్లుగా వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం

నవతెలంగాణ-ముషీరాబాద్




వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఏ వన్ టీ కంపెనీ డైరెక్టర్ రఫియా బేగం పేర్కొన్నారు. గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఏ వన్ టీ కంపెనీ 9వ బ్రాంచ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్ల అభిరుచి, ప్రాధాన్యతకు అనుగుణంగా 70 రకాల టీ వేరియంట్లను, ముఖ్యంగా డార్జిలింగ్ నుంచి దిగుమతి చేసుకున్న టీ పౌడర్లను వినియోగదారులకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. అన్ని రకాల టీ పౌడర్ ఆన్‌లైన్‌తోపాటు హోమ్ డెలివరీ సౌకర్యాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జాకీర్ పటేల్, జాకీ పటేల్ పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణమే మనబస్తీ-మనబడి లక్ష్యం

- ఎంపిక చేసిన బడుల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- 'మనబస్తీ-మనబడి'పై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం మన బస్తీ-మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం మాసాబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన మన బస్తీ-మన బడి కార్యక్రమం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అవసరమైన ఫర్నీచర్, తాగునీటి సౌకర్యం, విద్యుత్, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు, తరగతి గదులు, పాఠశాల



భవనాల మరమ్మతులు, ప్రహరీగోడ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మనబస్తీ-మనబడి కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 26,065 పాఠశాలలు ఉండగా, మొదటి విడతగా 9,123 పాఠశాలలను ఎంపిక చేసి పనులు చేపట్టినట్టు తెలిపారు. నగరంలోని 15 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 690 పాఠశాలలు ఉండగా, 239 పాఠశాలలను ఎంపిక చేసినట్టు చెప్పారు. చేపట్టిన అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరిగేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఈవోలు వారంలో నాలుగు రోజులపాటు మీ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేసి పనులను పర్యవేక్షించడంతో పాటు అక్కడ నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం, తాగునీరు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల సంఖ్య, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి సమాచారంతో 11వ తేదీన జరిగే సమావేశానికి రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, సాయన్న, కౌసర్ మొహినోద్దిన్, మౌజం ఖాన్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి, డిప్యూటీ ఈవోలు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బకాయిల వసూళ్లపై దృష్టి సారించండి




- జలమండలి అధికారులకు ఎండీ ఆదేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏడాది కాలం, ఆపై నుంచి నల్లా బిల్లు చెల్లించని నాన్ డొమెస్టిక్, నాన్ ఫ్రీ వాటర్ కనెక్షన్ల బకాయిలను వసూలు చేయాలనీ, చెల్లించకపోతే వాటిని తొలగించాలని జలమండలి ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జలమండలి ఓ అండ్ ఎం, రెవెన్యూ, ఎంసీసీ, సింగిల్ విండో తదితర అంశాలపైన అధికారులతో గురువారం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కలుషిత నీరు, సీవరేజీ ఓవర్ ఫ్లో, మిస్సింగ్ మ్యాన్ హోళ్లపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. బకాయిల వసూలుపైనా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. నాన్ డొమెస్టిక్, నాన్ ఫ్రీ వాటర్ స్కీమ్ కనెక్షన్ల నుంచి బకాయిలు వసూలు చేయాలన్నారు. దీర్ఘ కాలికంగా బకాయిలు చెల్లించడంలో మొండికేస్తున్న వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. స్పందించని పక్షంలో వారి కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. డొమెస్టిక్ స్లమ్ వినియోగదారులను బిల్లు చెల్లింపు కోసం ఒత్తిడి చేయకూడదని సూచించారు. కొత్త కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే మంజూరు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీ, ఆపరేషన్ డైరెక్టర్ అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ మెట్రో రైల్‌లో టికెట్ కాస్ట్ మేనేజ్మెంట్ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు జె.కుమారస్వామి, కోశాధికారి ఆర్.వాణి, రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా జాయింట్ లేబర్ కమిషనర్‌కు గురువారం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. టికెటింగ్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులకు నాలుగున్నరేండ్లుగా వేతనాలు పెంచలేదనీ, గతంలో ఉన్న కాంటాక్ట్ ఏజెన్సీ కంపెనీ కనీస వేతనాలు చెల్లించకుండా దోపిడీ చేసిందని తెలిపారు. పనిలో ఒత్తిడి, భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. మెట్రో రైల్ కార్మికులకు కనీస వేతనాలు అనుసికిల్డ్ వారికి రూ.18,486, సెమీస్కిల్ ఉద్యోగులకు రూ.20,488, చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా క్యాజువల్ లీవ్‌తోపాటు సిక్ లీవులు మంజూరు చేయాలన్నారు. షిఫ్ట్ రోస్టర్‌ను వారానికోసారి మార్చి లేట్ ఫైన్ ను తొలగించాలని కోరారు. మెట్రో రైల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రయాణ సేవలను ఉచితంగా అందించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ జమలలో జరుగుతున్న ఒక తారకాలను తొలగించాలన్నారు. మెట్రో రైల్ ఉద్యోగులపై సూపర్వైజర్స్ హరాస్మెంట్స్‌ను నిరోధించాలని కోరారు.

## ఒక కొత్త పండుగ క్యాంపెయిన్ ప్రారంభించిన అర్బన్ కంపెనీ

నవతెలంగాణ- హైదరాబాద్

అర్బన్ కంపెనీ, పొంగల్, మకర సంక్రాంతి వంటి పండుగల సందర్భంగా తల్లీ కూతుళ్ళ మధ్య గల అందమైన బంధం సంబరాలు జరుపుకునే ఒక చిత్రం ద్వారా చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలపై దృష్టి సారిస్తూ ఒక పరివర్తన యాడ్ క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈసందర్భంగా క్యూఈడీ కమ్యూనికేషన్స్ క్రియేటివ్ డైరెక్టర్ హరిహర్ గోస్వామి మాట్లాడుతూ...తమ పిల్లలకు సాంప్రదాయాలను నేర్పించాలనేది ప్రతి తల్లి, తండ్రి ఆకాంక్షగా ఉంటుందన్నారు. అర్బన్ కంపెనీ, పండుగపూట శుభ్రం చేసుకునే పనిని ఒత్తిడి లేని అనుభవంగా ఎలా నెలకొల్పుతుందో చూపిస్తూ ఈ క్యాంపెయిన్ ప్రత్యక్షంగా ఈ భావోద్వేగ గ్రాహ్యతతో మొదలవుతుందన్నారు. అర్బన్ కంపెనీ మార్కెటింగ్ విభాగం వైస్ - ప్రెసిడెంట్ స్మిత్ శుక్లా మాట్లాడుతూ.. ఒక సంస్థగా తాము తమ వినియోగదారులు, భాగస్వాముల జీవితాల్ని మెరుగు చేసి, వారితో లోతైన స్థాయిలో అనుసంధానం ఏర్పరచుకోవడంపై నమ్మకం ఉంచుతామన్నారు.

## ఆటో ఎక్స్‌పో 2023లో ప్రేరేపిత భవిష్యత్ ప్రదర్శనను ఇవ్వనున్న కియా ఇండియా

నవతెలంగాణ- హైదరాబాద్

భారతదేశంలో అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదారు, కియా ఇండియా రాబోయే ఆటో ఎక్స్ పో 2023లో ప్రయాణం భవిష్యత్తును చూపించడానికి సిద్ధంగా ఉంది. ఆటోమొబైల్ లో నవ్యతను ప్రతిబింబించడానికి అభివృద్ధి చేయబడిన, రూపొందించబడిన బ్రాండ్ తమ కాన్సెప్ట్ ఈవీని ప్రదర్శిస్తుంది. ఈసందర్భంగా కియా ఇండియా ఎండీ అండ్ సీఈఓ టే జిన్ పార్క్ మాట్లాడుతూ... యువ కారు తయారీదారుగా, తమ పోషకులకు విలక్షణమైన అనుభవాన్నిఇవ్వడానికి తాము ప్రయత్నిస్తున్నామన్నారు. 4 సంవత్సరాలుగా ఎంతోమందికి తాము ప్రేరణగా నిలిచామన్నారు. ఆటో ఎక్స్ పో 2023 కూడా అటువంటిదేనన్నారు. తమ విభిన్నమైన ప్రోడక్ట్ ప్రదర్శన ద్వారా, సుస్థిరమైన భవిష్యత్తును తాము తమ సందర్శకులకు చూపిస్తామన్నారు. భవిష్యత్తు పై తాము దృష్టి సారించి వాస్తవికమైన ఆలోచనలతో స్థిరంగా నిలబడ్డామన్నారు. తమ వాహనాలతో తమ అన్ని టచ్ పాయింట్స్ లో కస్టమర్ అనుభవాన్ని పెంచడానికి తాము ఏ విధంగా లక్ష్యాన్ని కలిగి ఉన్నామో ప్రదర్శిస్తామన్నారు.

# రాజ్యాధికార సాధనే బీసీ ఉద్యమ అంతిమ లక్ష్యం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- బీసీ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అడిక్‌మెట్



దేశ జనాభాలో 50 శాతం జనాభా గల బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో యువజన సంఘం క్యాలెండర్‌ను కృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ సంఘాలు చిన్న, చిన్న రాయితీల కోసం సమయం వృధా చేసుకోకుండా రాజ్యాధికారం కోసం జరిగే పోరాటానికి నాయకత్వం వహించి ఉధృతం చేయాలన్నారు. బీసీ కులాల వారు వేల ఏండ్లుగా తమ కుల వృత్తుల ద్వారా దేశ సంపదను సృష్టించి సమాజాన్ని బతికించారు, నడిపించారని తెలిపారు. నేడు ప్రజాస్వామ్యవస్థలో జీవిస్తున్నాం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, కాంట్రాక్టర రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. పార్టీల మాటున అధికారం చాటున అగ్రకులాలు బీసీ కులాలను అణిచిపెట్టారన్నారు. ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్ని రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇచ్చారని తెలిపారు. రాజకీయ రంగంలో బీసీలకు 50శాతం వాటాను అన్ని స్థాయిలలో ఇచ్చారని తెలిపారు. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలు ఉంటే ఇందులో బీసీలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుందని ప్రశ్నించారు. 56 శాతం జనాభా గల బీసీలకు ప్రాతినిధ్యం ఏదని ప్రశ్నించారు. ఈ పరిస్థితిలు మారాలనీ, పేదరికం, ఆకలి అనుభవించిన వారు చట్ట సభల్లోకి వస్తే వాటి రూపుమాపే చట్టాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధా కర్, రాష్ట్ర కార్యదర్శి నరసింహ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెల్లి అంజి, తదితరులు పాల్గొన్నారు.

# విమర్శల కంటే ముందు అభివృద్ధిలో పోటీపడండి

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



విమర్శల కంటే ముందు అభివృద్ధిలో పోటీ పడాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. విమర్శలు చేసే ముందు అభివృద్ధిలో పోటీ పడాలని ప్రతిపక్ష పార్టీల నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని ప్రతాప్ నగర్‌లో నూతన రూ.24 లక్షలతో నిర్వహించనున్న సివరేజీ పైప్ లైన్ పనులను, రోడ్డు నెంబర్ 14లోని భాగ్యనగర్ స్టూడియో ప్రధాన రహదారి సీసీ రోడు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు రాములు చౌహన్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, బంజారా హిల్స్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నరసింహ రాజు, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారి విజయకుమార్, సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-మెహిదీపట్నం




ఖైరతాబాద్ జోన్ పరిధిలోని నాంపల్లి 12వ సర్కిల్‌లో రోడ్డు పక్కన అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చేశారు. అహ్మద్ నగర్ నుంచి ఫస్ట్ ల్యాన్సర్ వరకు రోడ్డు పక్కన నిర్మించిన అక్రమ నిర్మాణాలను అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణమూర్తి, సెక్షన్ అధికారి నర్సింగరావు నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చేశారు. ఈ కూల్చివేతలకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అభివృద్ధిని పట్టించుకోని గత పాలకులు



- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో సుమారుగా రూ.11 లక్షలతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ప్రేమ్ నగర్ లో ఇప్పటికే నూతన డ్రయినేజీ వ్యవస్థని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రూ.22 కోట్లతో నాలా వెడల్పు పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రేమ్ నగర్ లో నూతన సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. మిగతా అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబర్‌పేట నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో నూతన డ్రయినేజీ లైన్లు, మంచినీటి పైపులైన్లు, నూతన సీసీ రోడ్లు రోడ్లు వేసినట్టు తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేటర్‌గా తాను గెలిచిన తర్వాత ఎమ్మెల్యే సహకారంతో అంబర్‌పేట డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రేమ్ నగర్‌లో రూ.కోట్ల వ్యయంతో మంచి నీటి, డ్రయినేజీ పైపులైన్లు, నూతన సీసీ రోడ్లు, నూతన వీధి దీపాలు చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, రామారావు యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రవీణ్ పటేల్, శ్రీనివాస్ గుప్తా, మహేష్ ముదిరాజ్, జాకీ బాబు, రూబీ, సంతోష్ చారి పాల్గొన్నారు.

# నిరుపేదలకు, రోగులకు స్వచ్ఛందంగా సేవ



నవతెలంగాణ-ధూల్‌పేట్

స్వచ్ఛందంగా నిరుపేదలకు, రోగులకు తమవంతు బాసటగా సేవ చేస్తున్నామని స్వచ్ఛంద సేవా సంస్థ లవ్ యువర్ నైబర్ యాజ్ యువర్ సెల్ఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ గద్దె ప్రవీణ్ కుమార్ అన్నారు. మూడో వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్న సందర్భంగా అబిడ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ.. లవ్ యువర్ నైబర్ యాస్ యువర్ సెల్ఫ్ చారిటబుల్ ట్రస్ట్ హానరబుల్ బోర్డు మెంబర్ శనక్కాయల కృష్ణారావు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో వార్షికోత్సవం సందర్భంగా అరుగురు టీబీ పేషెంట్స్‌ను దత్తత తీసుకోన్నామన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మూడు మండలాలను ఎంపిక చేశామన్నారు. ఇక్కడ ఆరుగురు వ్యాధిగ్రస్తులను గట్టు, మల్కతాల్, ఈజా మండలముల వారి డాక్టర్‌తో సంప్రదించి వీరిని దత్తత తీసుకున్నట్టు తెలిపారు. రోగ బాధితులు త్వరగా కోలుకోవడానికి అవసరమైన పోషక ఆహార పదార్థాలను, వారి సంక్షేమ వరకు కృషి చేస్తామన్నారు. డాక్టర్ నవీన్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజు, డాక్టర్ మూర్తి నందన్, డాక్టర్ స్వరూప, డాక్టర్ నవాజ్, అధ్యక్షతన ఎంపీహెచ్ ఏఎన్ఎం లు పేషంట్స్ సమక్షంలో డాక్టర్లు నర్సులు వారి సహకారాన్ని మాకు అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలను అన్ని మండలాల్లో చేపడతామనీ, అందుకు అందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని సంస్థ ప్రతినిధులు వారిని కోరారు. సంస్థ సేవ అనే ఆయుధంతోనే భవిష్యత్తులో ముందుకు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జిల్లా కన్వీనర్ ప్రభాకర్, జ్యోతి, ప్రసాద్, విజయ, ఉదయ్, అభిషేక్, కపావరం సింధు, హర్షిత, రూతు, ఝాన్సీ, పలువురు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన భరత్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ చైర్మెన్ భరత్ కుమార్. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## యువ మనస్సులపై తీవ్ర ప్రభావం చూపుతున్న సెల్ ఫోన్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

చిన్న పిల్లలు, యువ మనస్సులపై నేడు సెల్‌ఫోన్ తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని స్లేట్ స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్ నాథ్ అన్నారు. గురువారం స్లేట్ స్కూల్ 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్కూల్ విద్యార్థులు ఆట, పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు, చిన్న పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. సెల్ ఫోన్ యువతరం శారీరక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందన్నారు. సెల్ ఫోన్‌ను హెల్ ఫోన్‌గా ఆయన అభివర్ణించారు. నేటి యువత, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచిగా చదువుకుంటేనే జీవితంలో రాణించగలుగుతారని ఆయన సూచించారు.

# కింగ్‌కోఠి జిల్లా హాస్పిటల్‌ను సందర్శించిన కాయకల్ప అసెస్‌మెంట్ బృందం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ఈ ఏడాదికి సంబంధించి కాయకల్ప అసెస్ మెంట్ కోసం జనగామ జిల్లా హాస్పిటల్‌కి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వైద్య విధాన పరిషత్ కింగ్ కోఠి హైదరాబాద్ జిల్లా ఆస్పత్రిని సందర్శించింది. కింగ్ కోఠి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, హెచ్ఓడీ డాక్టర్ జలజ వెరోనిక, ఆర్ఎంఓ డాక్టర్ సాధనతో కలిసి బృందం ప్రతినిధులు హాస్పిటల్‌లోని బయో మెడికల్ మేనేజ్మెంట్, శానిటేషన్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, డయాగ్నోస్టిక్ ల్యాబ్, రక్త నిధి కేంద్రం, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, నిబంధనల అమలులతోపాటు ఆపరేషన్ థియే టర్, గైనిక్, ఇతర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్‌కు దీటుగా హైదరాబాద్ జిల్లా హాస్పిటల్‌లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కొనియాడారు. పైసా ఖర్చు లేకుండా ప్రజలకు ఇక్కడి వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తాము చేసిన అసెస్‌మెంట్ నివేదికను రాష్ట్ర స్థాయి అధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ మహేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ స్వరూపారాణి, హెడ్ నర్స్ మరియమ్మ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఖాజా, క్వాలిటీ మేనేజర్ స్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ



ఈసీఐఎల్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి యూనియన్ రూపొందించిన క్యాలెండర్‌ను డిప్యూటీ మేయర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు రమణ, అబ్దుల్ రజక, గణేష్, మైస గౌడ్, వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ కొత్త ఆవిష్కరణలు

నవతెలంగాణ- హైదరాబాద్

సుస్థిరంగా జీవించడానికి ఒక కొత్త యుగాన్ని తీసుకువచ్చే రూపొందించబడిన ఆవిష్కరణలను శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ లిమిటెడ్ ప్రకటించింది. స్మార్ట్ థింగ్స్ ఎనర్జీ వంటి సేవలు ఇంటి పనులు సమర్థవంతంగా చేయడానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుండటంతో, శాంసంగ్ కొత్త గృహోపకరణాలు శక్తి, డబ్బు రెండింటినీ ఆదా చేయడానికి యూజర్స్ కు సాధికారత కల్పిస్తోంది. ఈ సందర్భంగా శాంసంగ్ ఈవీపీ అండ్ డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ ఆర్ అండ్ డీ టీమ్ ప్రధాన అధికారి మూహ్యాంగ్ లీ మాట్లాడుతూ... సీఈఎస్ 2023లో తాము విడుదల చేసే టెక్నాలజీలు యూజర్ అనుభవం కేంద్రంలో సుస్థిరత్వాన్ని పెంచుతాయన్నారు. అంతర్జాతీయంగా అత్యంత శక్తి సమర్థవంతమైన ఉపకరణంగా మారడమే తమ లక్ష్యమన్నారు. తమ కొత్త ఉత్పత్తులు, భాగస్వామ్యాలు మరింత మంది ప్రజలు, మరింతమంది సమాజాల కోసం సుస్థిరమైన జీవితాన్ని వాస్తవం చేస్తాయన్నారు.

# ఈ2 మెస్ సౌకర్యం కల్పించాలని విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-ఓయూ

ఈ2 వసతి గృహ విద్యార్థులకు వెంటనే మెస్ సౌకర్యాలు కల్పించాలనీ, వసతి గృహంలోని వాటర్, ఫ్యాన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు గురువారం ఓయూ పరిపాలనా భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. స్పందించిన నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.భీమా మూడు రోజుల్లో న్యాయం చేస్తామని హామీనివ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో ఈ2 వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులకు జేఈ వ్యాక్సిన్ పంపిణీ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

దేశంలో ఇప్పుడు జపానీస్ మెదడు వాపు వ్యాధి ఆందోళన కలిగిస్తున్న విషయం తెలిసిందే. ఇది దోమల ద్వారా వ్యాప్తి చెందే ప్రాణాంతక మైన ఇన్ ఫెక్షన్ నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో చిన్నారులకు జపానీస్ మెదడువాపు వ్యాక్సిన్ (జెఈ)డోస్‌ను ఇసామియా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నారులకు జేఈ(జపానీస్ మెదడు వాపు వ్యాధి టీకా ) అందిస్తున్నారు. ఈ వ్యాక్సిన్‌ను 9 నెలలు పూర్తి చేసుకున్న చిన్నారులకు మొదటి డోస్, రెండో డోస్16 నెలలు నుంచి రెండేండ్ల మధ్య ఉన్న చిన్నారులకు మరో డోస్ తీసుకోవాలని సూచించారు. దోమలు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎస్ విజయమ్మ, బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్, ఎం.క్రాంతి, ఆశా వర్కర్ సరిత, దుర్గేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జాంబగ్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ గౌడ్, గోషామహల్ నియోజకవర్గం మహిళా నాయకురాలు ప్రియా గుప్తా, జోగి గుప్తా, తదితరులు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

## శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద తన నివాసం వద్ద సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బాలరాజు చారి, వెంకటచారి, ఆంజనేయులుచారి, శేషచారి, సదానందచారి, పురుషోత్తం చారి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## జీవో 59ను తక్షణమే సవరించాలి

### బీఆర్ఎస్ నాయకులు జల్దా లక్ష్మీనాథ్ వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59 జీవో పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో తక్కువ గజాలకు పెద్ద మొత్తంలో డబ్బులు కట్టాలని రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో నోటీసులు వచ్చాయని, తక్షణమే సవరించి న్యాయం చేయాలని స్థానిక సంక్షేమ సంఘం నాయకులు బీఆర్ఎస్ యువ నాయకులు. జల్దా లక్ష్మీనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సంబంధిత సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అర్.డీ.ఓతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,తుమ్మ శ్రీనివాస్, ఆనంద్, సాయి పాల్గొన్నారు.



- ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ చర్యలు
- 24గంటల పాటు హెల్ప్‌లైన్
- రోజుకు 650 కాల్స్
- అధికారులకూ రివార్డులు, రిమార్కు

# సంతృప్తి 69శాతమే



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిటీజన్ సెంట్రల్ గ్రీవెన్స్ రీ-డ్రెసల్ సిస్టమ్ ద్వారా స్వీకరించిన విన్నపాలు సత్వర పరిష్కారం భేష్‌గా ఉన్నాయని నగరవాసులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వీకరించిన విన్నపాలను పరిష్కారం తర్వాత అర్జీదారునికి ఫోన్ చేసి సంతృప్తి, అసంతృప్తిపై కాల్ సెంటర్ నుండి ఫోన్ చేసి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారు. సంబంధిత వ్యక్తి సంతృప్తి పొందిన ప్రకారంగా గ్రేడ్ కూడా నిర్ణయిస్తారు. విన్నవించిన సమస్యను పరిష్కారం చేసిన తర్వాత ఫిర్యాదుదారులు అట్టి విన్నపాన్ని తప్పనిసరిగా తొలగించాలి.

♦ ప్రజల నుండి వివిధ మాధ్యమాల ద్వారా వచ్చిన, వ్యక్తిగత సామాజిక సమస్యలపై ఫిర్యాదులను పరిష్కరించి వారి స్పందన తెలుసుకోవడానికి ఒకసారి కాదు, మూడుసార్లు ఫోన్ చేసి సమస్య పరిష్కారంపై అర్జీదారుల నుండి పొందిన ఫీడ్ బ్యాక్‌ను తీసుకుంటారు. ఈ తరహా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, సంతృప్తిని (ఫీడ్ బ్యాక్) తెలుసుకోవడానికి జీహెచ్ఎంసీలో హెల్ప్‌లైన్ (కంట్రోల్ రూమ్) సిస్టం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వివిధ సమస్యలపై వచ్చిన విన్నపాలను సత్వర పరిష్కారం చేయడంమూలంగా ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్‌కు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలు వచ్చినా తనకు సంబంధం లేకున్నా ఇతర శాఖల విభాగాలకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

♦ సెంట్రల్ గ్రీవెన్స్‌గా ఉపయోగిస్తున్న కంట్రోల్ రూమ్ (హెల్ప్‌లైన్) ద్వారా వచ్చిన వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వచ్చిన విన్నపాలను సత్వర పరిష్కారం చేయడం మూలంగా ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నగరవాసుల నుండి హెల్ప్ లైన్ నెంబర్‌కు గాని, ట్విట్టర్‌గాని, మై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా గాని, డయల్ 100 ద్వారా గాని ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చిన విన్నపాలను పరిష్కరించడం ధ్యేయంగా రౌండ్ ది క్లాక్ 24 గంటలపాటు పనిచేస్తుంది.

♦ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివద్ధి శాఖ మంత్రి కేటీఆర్ నిర్దేశించిన ప్రకారంగా కమిషనర్ జీహెచ్ ఎంసీలో ఫిర్యాదుల స్వీకరణ, మానిటరింగ్, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ 24 గంటల పాటు పనిచేసే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆయా విభాగాలకు సంబంధించి సిబ్బంది మూడు షిఫ్టలలో 24/7 గంటల పాటు పనిచేస్తారు. వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారం కోసం ఫస్ట్ లెవెల్‌లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఆయా విభాగాల అధికారులకు పంపించి సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. సమస్యల పరిష్కారం కోసం ఆయా విభాగాల వింగ్ అధికారులు ఫస్ట్ లెవెల్ క్షేత్ర స్థాయిలో కూడా ఒక్కొక్క సర్కిల్‌కు ఒక్కొక్క విభాగం అధికారిని బాధ్యులను చేశారు. వారు వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కార చర్యలు తీసుకుని తిరిగి నివేదిక పంపిస్తారు. వారు పంపించిన నివేదిక ఆధారంగా అర్జీదారునితో మాట్లాడి అతను పొందిన ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. ఒక్కసారి ఫోన్‌కు స్పందించని పక్షంలో అలా మూడుసార్లు ఫోన్ చేసి తీసుకుంటారు.

♦ ముఖ్యంగా నగరవాసులు తమ సమస్యలను తెలియజేయడానికి కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జీహెచ్ఎంసీ యాప్ ద్వారాగాని డయల్ 100 ద్వారా విన్నవించినా విన్నపాలను స్వీకరించి పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. హెల్ప్‌లైన్ (కంట్రోల్ రూమ్) ద్వారా స్వీకరించిన విన్నపాలను స్వల్పకాలిక (షర్ట్‌టైం), దీర్ఘకాలిక (లాంగ్ టర్మ్) సమస్యలను గుర్తిస్తారు. అట్టి విన్నపాలను పూర్తి స్థాయిలో పరిష్కారానికి సంబంధిత విభాగం (వింగ్) వారీగా విభజించి పంపిస్తారు. అందులో పరిష్కారం అయినవి, కానివి సంబంధిత విభాగం హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్‌కు పంపిస్తారు. తొందరగా పరిష్కరించిన అధికారికిగాని, సిబ్బందికి గాని ప్రసంశ, సమస్య పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన అధికారి వివరాలు కూడా సంబంధిత విభాగపు బాధ్యత గల హెడ్‌కు పంపిస్తారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం చేసినట్లు సంబంధిత విన్నవించిన వారికి తెలియజేస్తారు సదరువ్యక్తి తాను చేసిన విన్నపాన్ని స్వయంగా తానే తొలగించు కోవాల్సి ఉంటుంది.

♦ **రోజుకు 650 కాల్స్**

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ (హెల్ప్ లైన్)కు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించిన తర్వాత విన్నపదారునికి ఫోన్ చేసి పరిష్కరించిన సమస్యపై సంతృప్తి, అసంతృప్తిపై అతని ఫీడ్ బ్యాక్‌ను తెలుసుకుంటారు. ఈ క్రమంలో రోజు వారీగా 63 శాతం అనగా 650 యావరేజ్‌గా కాల్‌చేసి ఫీడ్ బ్యాక్‌ను సేకరిస్తున్నారు. ఫీడ్ బ్యాక్‌లో కూడా అర్జీదారుని చేసిన ఫోన్ కనెక్ట్‌గాని వారికి మూడుసార్లు కాల్ చేసి వివరాలు తెలుసుకుంటారు. ఒక వేళ కనెక్ట్ అయిన చేసిన పరిష్కారంపై సంతృప్తి, అసంతృప్తి వ్యక్తం చేసిన అభిప్రాయాలను నమోదు చేసుకుంటారు. అసంతృప్తి వ్యక్తం చేసిన వారికి తిరిగి మరోసారి కాల్ చేసి రివ్యూ చేసుకున్న తర్వాత ప్రాసెస్ పూర్తి అవుతుంది.

♦ **సంతృప్తి 69 శాతమే**

గతేడాది జనవరి నుండి డిసెంబర్ వరకు 2,41,752 ఫీడ్ బ్యాక్ కాల్స్ చేశారు. అందులో 1,55,259 అర్జీదారులకు ఫోన్ కనెక్ట్ అయ్యింది. అందులో 1,18,662 మంది సంతృప్తి వ్యక్తం చేశారు. 36,597 మంది విన్నపదారులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. 86,493 మంది వారి ఫోన్‌కు స్పందించలేదు. మొత్తంగా ఏడాదిలో 69శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగా జనవరి మాసంలో 67 శాతం, అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 71 శాతం, మార్చిలో 68 శాతం, ఏప్రిల్ 75 శాతం, మే మాసంలో 69 శాతం, జూన్‌లో 74 శాతం, జూలైలో 72 శాతం, ఆగస్టులో 71 శాతం, సెప్టెంబర్‌లో 76 శాతం, అక్టోబర్‌లో 81 శాతం, నవంబర్‌లో 84శాతం డిసెంబర్‌లో 86 శాతం విన్నవించిన వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

♦ **మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమీక్ష**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మేయర్ క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైన సందర్భంలో ఉన్నతాధికారులతో సెల్ కాన్ఫరెన్స్ సమీక్ష చేశారు. పలుసార్లు కంట్రోల్ రూమ్ పరిశీలించి విన్నపాలను సత్వర పరిష్కారానికి కృషి చేశారు.

## ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో రూ.4కోట్ల 50లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశానవాటికల్లో జరుగుతున్న సుందరీకరణ, అభివృద్ధి నిర్మాణ పనులను మరియు ఎల్లమ్మబండ నుండి గాజుల రామారం వరకు చేపడుతున్న వంద ఫీట్ల రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశానవాటికల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనులు త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ప్రభుత్వ విప్ గాంధీ అధికారులకు తెలియచేశారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, శ్మశానవాటికల్లో సకల సదుపాయాలతో సుందరవనంగా మరో మహాప్రస్థానంలా తీర్చిదిద్దుతామని, ఈ స్మశానవాటికలో అంత్యక్రియల ఫ్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం, అంతర్గత రోడ్లు, టాయిలెట్లు, వాటర్ ఫౌంటైన్, స్నానాల గదులు, మనిషి జీవిత చరిత్ర సైకిల్ (మనిషి పుట్టుక నుండి మరణించే వరకు తెలిపే జీవిత చక్రం చిత్రాలతో కూడిన గోడను మరియు శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మిస్తున్నామని, అదేవిధంగా ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కల్పించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మనిషి మరణానంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కల్పించాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్లమ్మ బండ నుండి గాజుల రామారం వరకు చేపడుతున్న వంద ఫీట్ల రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, త్వరితగిన పూర్తిచేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎమ్‌సీ ఏఈ సుభాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, మోజెస్, చాగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ సభను విజయవంతం చేయండి

- డాక్టర్ ముజీబ్
- హాజరు కానున్న ఎమ్మెల్సీ కవిత, మంత్రులు, ఎమ్మెల్సీలు, చైర్మెన్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) ఆధ్వర్యంలో నేడు జరిగే ఆ సంఘం డైరీ, క్యాలెండర్-2023 ఆవిష్కరణ సభకు నాయకులను, ఉద్యోగులను, పాత్రికేయులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, పూర్వ కౌన్సిల్ చైర్మెన్ స్వామి గౌడ్, చైర్మెన్లు డాక్టర్ అయాచితం శ్రీధర్, మహమ్మద్ సలీం, గజ్జెల నగేష్, మహమ్మద్ మసియుద్దీన్, ఇంతియాజ్ ఇషాక్, ఆర్.శ్రీధర్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎం.రాజేందర్, కార్యదర్శి ఆర్.ప్రతాప్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్యోగులకు, సమాజ సేవకులకు సంఘం ద్వారా సన్మానం ఉంటుందని తెలిపారు.

అంతేకాకుండా జిల్లా సంఘం నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. కావున రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ముజీబ్ కోరారు.

## పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో పద్మశాలి కులస్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద .జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర (2023) క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కె.జగన్‌లు వారి వారి కార్యాలయాల వద్ద వేరువేరుగా ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం నాయకులు బేతి గోపాల్, మునిపల్లి జనార్దన్, రుద్ర అశోక్, యరమాద హరినారాయణ, జల్ల లక్ష్మీనాథ్‌ల నేతృత్వంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద. మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, నియోజకవర్గంలో పద్మశాలి సంఘం, అభివృద్ధికి 50.లక్షల రూపాయలు కేటాయిస్తానని ప్రకటించారు. జగద్గిరిగుట్ట మార్కండేయ మందిరం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ చేనేత రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పద్మశాలిల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం పద్మశాలి సంఘాల తరపున అధ్యక్షు లు బేతి గోపాల్, జగద్గిరి గుట్ట అధ్యక్షులు మునిపల్లి జనార్దన్,లు ఎమ్మెల్యే వివేకానందను కార్పొరేటర్ కొలుకుల జగన్‌లను శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు. గడ్డంజయరాం, రుస్తుంపేట రవీందర్, దయ్యవెంకటేష్, భోగ రాజేష్, వర్కల బాలాజీ, మాయ కోటి ప్రభాకర్,బోడ సాయిలు,సిహెచ్.ఎల్లయ్య, డాక్టర్ బోడ రాం ప్రసాద్, బి.రాము,బోడ రాజు, పొన్నగంటి అప్పారావు. విజయ్, నర్సింహ,సదాశివుడు,తదితరులు పాల్గొన్నారు,


**IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O. S. No: 387/2019**

Between:
**State Bank of India** ... Plaintiff
AND
Salagamsatty Srinivasa S/o. S Venkateswara Rao, aged about 41 years, Occ: Business, R/o. H. No. 8-3-167/K, Himagiri Towers, Kalyannagar, Motinagar Hyderabad-500018. ...Defendant

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **18.01.2023.** Hence your are hereby directed to appear before the said court on **18.01.2023 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//
**B. Sriram Kartik, S Kishore**
Advocates, Plot No.22,
Sri Sai Nagar Colony, Road No.4,
GSI Post, Hyderabad-500 068.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O. S. No: 3794/2022**

Between:
**State Bank of India** ... Plaintiff
AND
Mohammed Kasim S/o. Md Jahangeer, Aged 42 years, Occ: Employee, R/o H. No 16-2-748/42, Sapatha BaghMuntaz Colony, Saidabad, Hyderabad-500020. ...Defendant

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **19.01.2023.** Hence your are hereby directed to appear before the said court on **19.01.2023 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//
**B. Sriram Kartik, S Kishore**
Advocates, Plot No.22,
Sri Sai Nagar Colony, Road No.4,
GSI Post, Hyderabad-500 068.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O. S. No: 3796/2022**

Between:
**State Bank of India** ... Plaintiff
AND
B Sravan Kumar S/o. B Deshiya, Aged 32 years, Occ: Employee, R/o 18-2-197/313, RNB Colony, Falakunma Hyderabad 500053. ...Defendant

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **19.01.2023.** Hence your are hereby directed to appear before the said court on **19.01.2023 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//
**B. Sriram Kartik, S Kishore**
Advocates, Plot No.22,
Sri Sai Nagar Colony, Road No.4,
GSI Post, Hyderabad-500 068.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM II ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT MALKAIGIRI**
**E.P.NO. 112 OF 2022**
**IN**
**O.S.NO. 173 OF 2020**

Between:
Manne Krishna
And
Smt.B.Prameela and others
To,
1. Smt.B.Prameela W/o Sri B.Prem Kumar, Occ: House wife R/o. H.No.812, Sadar Bazar, Bolarum, Secunderabad-010 Judgment Debtors/Defendants Decree Holder/Plaintiff
2. Sri K.Karunakar S/o.K.N.Mathew, aged about 68 years, Occ Business, R/o. H.No.812, Sadar Bazar, Bolarum, Secunderabad-010
3. Sri K.Srinivas S/o.K.N.Mathew, aged about 59 yrs, Occ: Business R/o. H.No.812, Sadar Bazar, Bolarum, Secunderabad - 500 010

Please take notice that the Decree Holder/Plaintiff herein filed the above E.P. against all of you for execution and registration of Sale Deed in respect of E.P.Schedule Property ie.,Plot bearing No.24, adm.300.00 Sq.Yards, in Sy.No.30, 31 & 33, situated at Nagaram Village & Gram Panchayat, Medchal Tq. Ranga Reddy District (Now Medchal Mandal, Medchal-Malkajgiri District) and the said E.P. stands posted to 31-01-2023 for your appearance and Counter if any. If you fail to appear before the above said Court on 31-01-2023 at 10-30 A.M. the matter will be decided in your absence.

// By the Order of the Court //
**L.SRINIVAS PATEL**
**Advocate**
Office at H.No.8-1-110/111
Shivajinagar, Secunderabad-500 003
(Mobile No.9866648637)

**IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE: MAHESHWARAM: R.R.DIST. AT: MAHESHWARAM:**
**O.S. NO. 76 OF 2019**

Between:
Kallem Ashwini @ N.Ashwini .....Plaintiff
And
P.Swaroopa & Others ...Defendants
To
D-9. M/s.SSV. Builders & Developers, Rep. by Managing Partner Dr. Anil Kumar Kaza s/o K.Raj Rao, age: 54 Yrs.occ: Business.R/o Flat No. 501, Satya Lok towers .F.S. Lane, Nampally, Hyderabad.

Please take notice that the above plaintiff filed the above suit for Injunction in respect of suit schedule property and the court is posted the date of hearing on 18-1-2023 for your appearance please appear on the said day by party or through an advocate failing which the Court pass orders material available on record.

**(By order of the court)**
**Counsel for the Plaintiff**
**R.Prabhakar Advocate**
H.No.17-2-580/7,Madannapet,
saidabad-Hyd-59,Cell No,9247293324

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM IX ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**OP. NO. 230 OF 2020**

Between:
Keshavulu Gunda.. and others .....Petitioner
And
B V Murali Kumar and Others. ....Respondents
1. Pudari Satish Goud,S/o.P.Ramesh Goud.,Occ;Owner of XUV 500 car bearing No.TS 10 EL 0004,R/o.H.No.2-56, Gokul Nagar, Venkatapuram, Alwal, Secunderabad ............R2

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 9-1-2023 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
**A.MADHAVA REDDY,Advocate**
H.No.16-2-740/75/16118
Gaddi Annaram
,Dilsukhnagar,Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM X ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**OP. NO. 588 OF 2021**

Between:
Sheelam Pentaiah and others .....Petitioner
And
Chellamani Varadarajan.and Others. ....Respondents
1. Chellamani Varadarajan,Occ:Owner of the crime Vehicle bearing No.231/A, Dayanad Nagar, Opp:Canara Bank ATM Malkajgiri,Hyderabad ...........R1
2. Y Ram Reddy,S/o.Y.Mallareddy, ,Occ: Driver ,R/o.H.No.3-85/B-2,Boduppal Village Uppal Mandal,Medchal dist ..................R2

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 1-2-2023 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
**A.MADHAVA REDDY,Advocate**
H.No.16-2-740/75/16118
Gaddi Annaram
,Dilsukhnagar,Hyderabad.

**IN THE COURT OF HON'LE II ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT LB NAGAR**
**O.S. No. 1441 oF 2022**

BETWEEN:
Smt. D. Janabai & others .........Plaintiffs
AND
The Thasildhar & another ...Defendants
TO
All Concern
DefendantNo'2

**NOTICE**

The Plaintiffs filed the above Suit against you and Defendant No. 1 to declare them as Legal heirs of deceased D. Shanker @ Donken Shanker before the above Honourable Court and the said case is posted to 3O/01/2O23. If any person/s have objections or claims, he/she/they may appear before the above Honourable Court on 30/01/2023 at 10.30 AM before the above Honourable Court either in person or through your advocate, otherwise, the matter will be decided in your absence

**//BY ORDER OF THE COURT//**
**P.SAI RAO**
**ADVOCATE**
Plot No.45, Road No.1, Agriculture Colony, Hasthinapuram, Hyd.
Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, MAHESHWARAM, RANGA REDDY DISTRICT. AT:MAHESHWARAM.**
**O.S.NO. 28 OF 2022**

BETWEEN:
Garre Murali Mohan .........Plaintiff
AND
Kurella Srinivas & others ...Respondents
To: D.13 smt.Chalikanti AAdilakshmi w/o. C.Kotesh, aged About 40 years,Occ: Business, R/o.H.No.16-106,Sri Krishna nagar, Dilsukhnagar, Saroornagar, Hyderabad, Telangana.

Please take notice that, the Plaintiff has filed the suit for relief of Suit for 1/3rd share of partition and separate possession and also to declare the document and subsequent documents as null and void and not binding on the plaintiff. The Hon'ble junior civil Judge Court, Ranga Reddy District,At. Maheshwaram in O.S. No. 28/2022 and the same is posted for your appearance on 20-01-2023 at 10:30 am and all of you have to attend before the above said Hon'ble court by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

// **By order of the court**//
**M/S. KONDA SRINIVAS,**
**ALUGANI RAJESH GOUD,**
**ADVOCATES,**
H.NO.10-67/2,OPP:Meesevaa
Maheshwaram Village & Mandal
Ranga Reddy District.

**IN THE COURT OF THE HON'BLE III SENOR CIVIL JUDGE RANGA REDDY DIST, AT LB.NAGAR**
**E.P.No.39 OF 2017**
**IN**
**O.S.No. 423 OF 2011**

BETWEEN
M.RAJITHA ... D.Hr/Plaintiff
AND
G.ANASUJA ...J.Dr/Defendant
To
Gurukunta Anusuja W/o. G.Yadagiri
Aged about 47 years, Occ: Housewife
R/o.H.NO.2-2-185/24/36/B, Mallikarjuna Nagar Amberpet, Hyderabad
... J.Dr/Defendant

Take notice that the above named D.Hr/Plaintiff has instituted the above said EP.No.39/2017 in suit No.423/2011 against the above said defendant. You are the sole J.Dr/defendant was hereby summoned to appear before this Hon'ble Court in person on DT: 24-02-2023 at 10.30 am. In default of your appearance on the day aforementioned, the EP will be heard and determined in your absence.

// **By Order of the Court**//
V.VENKAT SRINIVAS
Counsel for Plaintiff

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. NO. 3370 OF 2021**

Between:
Canara Bank Ameerpet Branch,Hyderabad .........Plaintiff
and
M/s. Velpuree Narasimham and another ....Defendants
To
1. M/s. Velpuree Narasimham, (D.1) Rep. by its proprietor Sri Velpuree Narasimham,S/o. Sri Srimannarayana, a/a 58 yrs,R/o. D.No.2-1-15/A, Dr. Chary Lane,St.No.20, New Nallakunta, Hyd. - 500 044
2. Sri Velpuree Narasimham, (D.2) S/o. Sri Srimannarayana,a/a 58 yrs, Occ: Business,R/o. D.No.2-1-15/A, Dr. Chary Lane,St.No.20, New Nallakunta, Hyd. - 500 044

Please take notice that the above case is filed by the Plaintiff bank for recovery of Rs.9,77,214.99 ps., with interest and costs and the case is posted to 8.2.2023 for your appearance. If you fail to appear in the above said court on the above said day at 10:30 A.M, in person or thorough Advocate, the case will be decided in your absence as per Law.

**"BY ORDER OF THE COURT"**
**(A.V.S.S. PRASAD)**
**Advocate**
Flat No.103, 1st floor,
Jagannadh Residency,
St.No.6,Vidyanagar,Hyd-500044
Cell: 98490 38467.

**PUBLIC NOTICE**

The general public hereby informed that MOHAMMED ZAHEER AHMED S/O. LATE. MAHAMMED IBRAHIM SHAREEF aged about 56 years. Occu Business, Resident of H.No. 20-06-333, Rooplal Bazar, Hyderabad has approached the Shriram Finance Ltd., Miyapur Branch,Hyderabad has by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to MOHAMMED ZAHEER AHMED S/O.LATE. MAHAMMED IBRAHIM SHAREEF and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the respect of all that the Northern Portion of House property bearing No. 20-6-333, PTIN. No. 1052000956 admeasuring 100 Sq.Yds.,situated at Bazar Roopal, Hyderabad and bounded by:NORTH: Lane,SOUTH: Southern Portion of House H.No.20-06-333,EAST: Sub Road 15 ft. Wide
,WEST: House No.20-6-336

**By**
**R. VENKATESHWAR RAQAO**
**R. VENKATT**
ADVOCATE

**IN THE COURT OF THE HON'BL Ist JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : SECUNDERABAD**
**OS No. 251 of 2020**

Between :
State Bank of India
RACPC – I, Secunderabad ...Plaintiff
And
Mr. Chaitanya Venkata Kumar Naru ...Defendant
To
Mr. Chaitanya Venkata Kumar Naru,
S/o.N.Shankaraiah Plot No 8/1,
Progressive Colony, Mano Vikas Nagar,
Tirumalgiri,Secunderabad-500009.

**NOTICE**

The abovenamed plaintiff filed suit for **Money Recovery** against both of you for **Rs 1,35,926/- (Rupees One Lakh Thirty Five Thousand Nine Hundred and Twenty Six only)** before the Hon'ble Ist Jr. Civil Judge, City Civil Courts, at Secunderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 20-01-2023 for your appearance. You have to appear before Hon'ble Ist Jr. Civil Judge, City Civil Courts, at Secunderabad, at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

**By order of the**
**Hon'ble Ist Jr. Civil Judge,**
**City Civil Courts, at Secunderabad,**
**M.P. SANJAY**
**Advocate for the Plaintiff**
H.No. 31, Tarbund Bazar,
Tarbund, Secunderabad – 500 009
Ph : 040-29558473, Cell : 8885625424

**IN THE COURT OF THE HON'BLE PRINICIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL METROPOLITAN MAGISTRATE,MALKAJIGIRI,**
**O.S.No.1336 of 2022**

Between:
M/S DOORWIN TECHNOLOGIES PRIVATE LIMITED ,PLOT NO: 6/2, PART ,CIE EXPANSION PROGRAMME IDA , GANDHI NAGAR,HYDERABAD,RANGA REDDY DIST ,TELANGANA ........Plaintiff.
And
M/S HOPES AACESS HEALTH CARE SYSTEMS INDIA AND ANOTHER .......Defendant.
To,
(1) Hopes aacess health care systems india ,5-5-81/3/b, flat no: 101 ,plot no 37, 1st floor syr heights ,Kukatpally, hyderbad,medchal malkajigiri ,Telangana -500072 Rep by its **proprietor Mr.SAMROSE ALAM**
(2) MR SAMROSE ALAM proprietor , Hopes aacess health care systems india 5-5-81/3/b, flat no :101 ,plot no 37, 1st floor syr heights ,Kukatpally,hyderbad, medchal malkajigiri ,Telangana -500072 .

Whereas, the above Plaintiff has filed the above suit against you and others for **Recovery of Amount of Rs. 91,1773.00/-** ps and other reliefs and court to appearance before the court with 10 days from the date of this publication either in person or through an Advocate, failing which the suit will be heard and determined ex-parte.

**(BY ORDER OF THE COURT)**
**G,S,JAGANNATH , N,ANASUYA**
**ADVOCATE, HYDERABAD.**

# పోరాడినా..ఫ్ట్!

- రెండో టీ20లో భారత్ ఓటమి
- అక్షర్, సూర్య, మావి పోరాటం వృథా

టీ20 సిరీస్ 1-1తో సమం

**లక్ష్యం 207. 57 పరుగులే 5 వికెట్లు పడ్డాయి. ఇక మ్యాచ్‌పై ఆశలు వదులుకున్న పరిస్థితి. అక్షర్ (51), అక్షర్ (65) అర్థ సెంచరీలతో భారత్‌ను రేసులోకి తీసుకొచ్చారు. చివర్లో శివం మావి (26) వీరోచిత బ్యాటింగ్‌తో ఛేదన ఉత్కంఠగా మారింది. ఆఖరు 6 బంతుల్లో 21 పరుగులు అవసరం కాగా పోరాడినా భారత్‌కు పరాభవం తప్పలేదు. పుణె టీ20లో గెలుపొందిన శ్రీలంక సిరీస్‌ను 1-1తో సమం చేసింది. నిర్ణయాత్మక మూడో టీ20 ఆదివారం రాజ్‌కోట్‌లో జరుగనుంది.**

నవతెలంగాణ-పుణె

శ్రీలంక సిరీస్ సమం చేసింది. పరుగుల వరద పారిన పుణె టీ20లో శ్రీలంక 16 పరుగుల తేడాతో భారత్‌పై గెలుపొందింది. 207 పరుగుల ఛేదనలో భారత్ 20 ఓవర్లలో 190 పరుగులే చేసింది. ఓ దశలో 57/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న భారత్.. సూర్య కుమార్ (51, 36 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), అక్షర్ పటేల్ (65, 31 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సులు) అర్థ సెంచరీలతో రేసులోకి వచ్చింది. శివం మావి (26, 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) సైతం రెచ్చిపోయాడు. అయినా, భారత్ విజయానికి దూరంగానే నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 206 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ (52, 31 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులు), శనక (56 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సులు) అర్థ సెంచరీలతో చెలరేగారు. ఇన్నింగ్స్‌లో ఏడు నో బాల్స్ వేసిన భారత బౌలర్లు.. శ్రీలంక బ్యాటర్లు భారీ స్కోరు చేసేందుకు అవకాశం కల్పించారు.

**సూర్య, అక్షర్ మెరిసినా.. :** ఓటమి ఖాయమని భావించిన తరుణంలో జతకట్టిన సూర్య, అక్షర్ పటేల్ ఆరో వికెట్‌కు 91 పరుగులు జోడించారు. రనౌట్ ప్రమాదం నుంచి బయటపడ్డ అక్షర్ అక్కడ్నుంచి ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు.



హసరంగ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు బాదిన అక్షర్.. అదే ఊపులో 20 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. సూర్య సైతం సిక్సర్లు బాదటంతో భారత్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. సూర్య, అక్షర్ అర్థ సెంచరీలతో భారత్ ఆశలు చిగురించాయి. భారీ షాట్‌కు వెళ్లి సూర్య (51) వికెట్ కోల్పోవటంతో మ్యాచ్ మళ్లీ శ్రీలంక చేతుల్లోకి వెళ్లిపోయింది. కానీ శివం మావి సంచలన హిట్టింగ్‌తో ఛేదన ఉత్కంఠగా మారింది. చివరి 12 బంతుల్లో 33 పరుగులు చేయాల్సిన తరుణంలో భారత్ మ్యాచ్‌ను చేజార్చుకుంది. 20 ఓవర్లలో 190 పరుగులకే పరిమితమైంది.

**టాప్ విఫలం :** లక్ష్యం 207 పరుగులు. దూకుడుగా ఆడేందుకు చూసిన భారత్ కొత్త వ్యూహంలో బోల్తా కొట్టింది. ఓపెనర్లు కిషన్ (2), గిల్ (5), అరంగేట్ర రాహుల్ త్రిపాఠి (5) సహా కెప్టెన్ హార్దిక్ పాండ్య (12), దీపక్ హుడా (9) విఫలమయ్యారు. పిచ్ నుంచి స్వింగ్, సీమ్ రాబట్టిన శ్రీలంక పేసర్లు భారత బ్యాటర్లను గొప్పగా కట్టడి చేశారు. శ్రీలంక బౌలర్ల మెరుపులతో భారత్ 57 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఓటమి కోరల్లో చిక్కుకుంది.

**శనక, మెండిస్ మెరిసి :** టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు శ్రీలంక ధనాధన్ షాకిచ్చింది. తొలి ఓవర్ నుంచే ఎదురుదాడి చేసిన ఓపెనర్లు మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. పవర్‌ప్లేలో 55 పరుగులు పిండుకున్న ఓపెనర్లు.. భారీ స్కోరుకు గట్టి పునాది వేశారు. కుశాల్ మెండిస్ (52), నిశాంక (33) తొలి వికెట్‌కు 80 పరుగులు జోడించారు. నాలుగు సిక్సర్లు, మూడు ఫోర్లతో 27 బంతుల్లోనే అర్థ సెంచరీ బాదాడు మెండిస్. భారత పేసర్లు, స్పిన్నర్లు నో బాల్స్ వేయటం శ్రీలంకకు బాగా కలిసొచ్చింది. ఓపెనర్ల మెరుపుల అనంతరం భారత బౌలర్లు పుంజుకున్నారు. వరుస వికెట్లతో శ్రీలంకను కట్టడి చేసే ప్రయత్నం చేశారు. కానీ కెప్టెన్ శనక (56 నాటౌట్) విధ్వంసక ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. 138/6 వద్ద క్రీజులోకి వచ్చిన శనక.. అర్షదీప్ నో బాల్‌కు క్యాచౌట్ అయినా జీవనదానం పొందాడు. ఆ తర్వాత అతడిని ఆపటం సాధ్యపడలేదు. ఐదు సిక్సర్లు, రెండు ఫోర్లతో దండెత్తిన శనక 20 బంతుల్లోనే అర్థ సెంచరీ కొట్టాడు. శ్రీలంక తరఫున ఇదే వేగవంతమైన అర్థ శతకం. చివరి రెండు ఓవర్లలో అర్షదీప్, శివం మావిలపై చెలరేగిన శనక శ్రీలంకకు 200 ప్లస్ స్కోరు అందించాడు. 2010 తర్వాత భారత్‌పై 200 మార్క్ దాటడం శ్రీలంకకు ఇదే ప్రథమం. ఓవరాల్‌గా 64 టీ20ల అనంతరం శ్రీలంక 200 పరుగులు సాధించింది. భారత బౌలర్లలో మాలిక్ (3/48), అక్షర్ పటేల్ (2/24) వికెట్లు పడగొట్టారు. అర్షదీప్, మావి, మాలిక్ ధారాళంగా పరుగులు ఇచ్చారు.



**శ్రీలంక ఇన్నింగ్స్ :** నిశాంక (సి) త్రిపాఠి (బి) అక్షర్ 33, మెండిస్ (ఎల్బీ) చాహల్ 52, భానుక (బి) మాలిక్ 2, అసలంక (సి) గిల్ (బి) మాలిక్ 37, డిసిల్వ (సి) దీపక్ (బి) అక్షర్ 3, శనక నాటౌట్ 56, హసరంగ (బి) మాలిక్ 0, కరుణరత్నె నాటౌట్ 11, ఎక్స్‌ట్రాలు : 12, **మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 206.**

**బౌలింగ్ :** పాండ్య 2-0-13-0, అర్షదీప్ సింగ్ 2-0-37-0, శివం మావి 4-0-53-0, అక్షర్ పటేల్ 4-0-24-2, చాహల్ 4-0-30-1, ఉమ్రాన్ మాలిక్ 4-0-48-3.

**భారత్ ఇన్నింగ్స్ :** ఇషాన్ (బి) రజిత 2, గిల్ (సి) మహీశ్ (బి) రజిత 5, త్రిపాఠి (సి) మెండిస్ (బి) మధుశంక 5, సూర్య (సి) హసరంగ (బి) మధుశంక 51, పాండ్య (సి) మెండిస్ (బి) కరుణరత్నె 12, దీపక్ (సి) డిసిల్వ (బి) హసరంగ 9, అక్షర్ (సి) కరుణరత్నె (బి) శనక 65, మావి (సి) మహీశ్ (బి) శనక 26, మాలిక్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 14, **మొత్తం : (20 ఓవర్లలో 8 వికెట్లకు) 190.**

**బౌలింగ్ :** మధుశంక 4-0-45-2, రజిత 4-0-22-2, కరుణరత్నె 4-0-41-1, హసరంగ 3-0-41-1, మహీశ్ 4-0-33-0, శనక 1-0-4-0.

## హైదరాబాద్ ఎదురీత

- లక్ష్యం 401, ప్రస్తుతం 75/2
- ఆంధ్రతో రంజీ ట్రోఫీ మ్యాచ్



**విజయనగరం :** ఆంధ్రతో రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-బి మ్యాచ్‌లో కొండంత లక్ష్యం ముందుండగా హైదరాబాద్ ఎదురీదుతోంది. 401 పరుగుల రికార్డు ఛేదనలో హైదరాబాద్ 75/2 వద్ద నిలిచింది. కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ (21, 41 బంతుల్లో 3 ఫోర్లు), ప్రజ్ఞయ్ రెడ్డి (0)లు వికెట్ చేజార్చుకున్నారు. ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయిన హైదరాబాద్ విజయానికి మరో 326 పరుగుల దూరంలో నిలిచింది. ఆంధ్ర, హైదరాబాద్ రంజీ మ్యాచ్‌లో నేడు చివరి రోజు. ఆంధ్ర జట్టు విజయానికి 8 వికెట్లు అవసరం కాగా, హైదరాబాద్ 326 పరుగులు చేయాల్సి ఉంది. నేడు హైదరాబాద్ 8 వికెట్లు నిలుపుకుని గెలుపు దిశగా సాగుతుందా? ఒత్తిడికి చిత్తయి వరుసగా రెండో ఓటమి చవిచూస్తుందా? చూడాలి.

అంతకుముందు ఆంధ్ర రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగుల భారీ స్కోరు సాధించింది. రికీ భుయ్(116), కరణ్ షిండె (105 నాటౌట్) శతకాలకు తోడు భరత్ (89), జ్ఞానేశ్వర్ (72) రాణించారు.

# మళ్లీ భారత్, పాక్ ఢీ

- ఆసియా కప్ 2023



**దుబాయ్ :** ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు అత్యంత క్షీణ దశకు చేరుకోవటంతో ఐసీసీ, ఏసీసీ ఈవెంట్లలోనే ముఖాముఖి పోటీపడుతున్న దాయాది దేశాలు భారత్, పాకిస్థాన్. 2021, 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లలో సహా 2022 ఆసియా కప్‌లో సైతం భారత్, పాకిస్థాన్‌లు ముఖాముఖి తలపడ్డాయి. తాజాగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక క్యాలెండర్లు ఆవిష్కరించగా.. 2023 మెన్స్ ఆసియా కప్‌లో సైతం భారత్, పాకిస్థాన్ గ్రూప్ దశలో ధనాధన్‌కు సిద్ధం కానున్నాయి. గ్రూప్-1లో డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంకతో పాటు భారత్, పాకిస్థాన్ పోటీపడనున్నాయి. మరో గ్రూప్‌లో అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, ఓ క్వాలిఫయర్ జట్టు ఆడనుంది. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు సన్నాహక టోర్నీగా 2023 ఏసీసీ ఆసియా కప్‌ను నిర్వహించనున్నారు. గ్రూప్ దశలో ఆరు జట్లు రెండు గ్రూపులుగా ఆడనున్నాయి. రెండు గ్రూప్‌ల నుంచి టాప్-2 జట్లు సూపర్4 దశకు చేరుకుంటాయి. సూపర్4లో ప్రతి జట్టు ఇతర మూడు జట్లతో ఆడుతుంది. టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా ఫైనల్లో తలపడతాయి. గ్రూప్ దశలో ఆరు, సూపర్4లో ఆరు మ్యాచులు, ఫైనల్ సహా మొత్తం 13 మ్యాచులతో టోర్నీ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ గురువారం క్రికెట్ క్యాలెండర్ విడుదల చేసింది.

# గెలిస్తే భారీ నజరానా

- ప్రతి ఆటగాడికి రూ.1 కోటి బహుమానం
- హాకీ క్రీడాకారులకు ఒడిశా సీఎం ఆఫర్

భారత హాకీ క్రీడాకారులతో ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్ :** 2023 ఎఫ్ఐహెచ్ మెన్స్ హాకీ ప్రపంచకప్ ముంగిట భారత ఆటగాళ్లకు ఒడిశా సీఎం బంపర్ ఆఫర్ ప్రకటించాడు. జనవరి 13 నుంచి ఆరంభం కానున్న ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో భారత్‌కు పసిడి పతకం అందిస్తే జట్టులోకి ప్రతి ఆటగాడికి రూ. 1 కోటి చొప్పున నగదు బహుమానం అందిస్తామని సీఎం నవీన్ పట్నాయక్ ప్రకటించాడు. ప్రపంచకప్‌కు భారత్ 18 మందితో కూడిన జట్టును ప్రకటించింది. మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా ఎంపికవగా, ఒడిశా స్టార్ అమిత్ రోహిదాస్ వైస్ కెప్టెన్సీ దక్కించుకున్నాడు. మెగా ఈవెంట్ కోసం రౌర్కెలాలో ఆధునాతన సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన బిర్సా ముండా హాకీ స్టేడియం కాంప్లెక్స్‌ను గురువారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. వరల్డ్‌కప్ విలేజ్ ప్రారంభోత్సవం సందర్భంగా భారత హాకీ క్రీడాకారులతో పట్నాయక్ ఆప్యాయంగా మాట్లాడారు. హాకీ ప్రపంచకప్‌లో విజయం సాధించాలని కాంక్షించిన పట్నాయక్, భారత్ కచ్చితంగా పసిడి నెగ్గుతుందనే విశ్వాసం వెల్లడించారు. జనవరి 13న వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్‌లో స్పెయిన్‌తో భారత జట్టు తలపడనుంది.

# కేదార్ జాదవ్ 283

అస్సాంతో రంజీ మ్యాచ్



**పుణె :** మూడేండ్ల విరామం అనంతరం తొలిసారి రంజీ ట్రోఫీలో పునరాగమనం చేసిన కేదార్ జాదవ్ డబుల్ సెంచరీతో దండెత్తాడు. ఎలైట్ గ్రూప్-బిలో అస్సాంపై విశ్వరూపం చూపించిన కేదార్ జాదవ్ 21 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. 183 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా నిష్క్రమించిన కేదార్ జాదవ్.. మళ్లీ క్రీజులోకి వచ్చి ఖతర్నాక్ ద్వి శతకం సాధించాడు. బంతితో పరుగు పిండుకున్న కేదార్ జాదవ్ డబుల్ సెంచరీతో మహారాష్ట్ర 594 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. జాదవ్ వికెట్‌తో మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. తొలి ఇన్నింగ్స్‌లో అస్సాం 274 పరుగులు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 65/0తో ఆడుతోంది. అస్సాం మరో 255 పరుగుల తొలి ఇన్నింగ్స్ వెనుకంజలో కొనసాగుతోంది. మహారాష్ట్ర, అస్సాం రంజీ మ్యాచ్‌లో నేడు చివరి రోజు ఆట.

# గ్రామీణ క్రీడలకు పెద్దపీట

- శాట్స్ నూతన చైర్మెన్ ఆంజనేయ గౌడ్
- మంత్రుల సమక్షంలో బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-హైదరాబాద్



కవిత, శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో శాట్స్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆంజనేయ గౌడ్



బాధ్యతల స్వీకరణ అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్‌తో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్

'గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చాను. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన ఉంది. గ్రామీణ క్రీడలకు పెద్ద పీట వేస్తాం. గ్రామీణ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని' తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ ఈడిగ ఆంజనేయ గౌడ్ పేర్కొన్నారు. శాట్స్ నూతన చైర్మెన్‌గా నియమితులైన ఆంజనేయ గౌడ్ గురువారం ఎల్బీ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల సమక్షంలో ఆంజనేయగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. 'ఆంజనేయ గౌడ్ ఉద్యమ, విద్యార్థి నేతగా పని చేశారు. ఉద్యమ నేతకు పదవి దక్కటం సంతోషం. కెసిఆర్‌తో కలిసి ఉద్యమంలో పోరాడిన వారికి దశల వారీగా అవకాశాలు దక్కుతాయని, అందరికీ న్యాయం జరుగుతుందని' అభినందన సభలో ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ సహా ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గువ్వల బాలరాజు, ఎంపీ పి. రాములు, ఏపీ మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు, ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ తదితరులు ఆంజనేయ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. శాట్స్ చైర్మెన్‌గా ఆంజనేయ గౌడ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మహబూబ్‌నగర్, గద్వాల ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు సహా క్రీడాకారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శాట్స్ చైర్మెన్‌గా బాధ్యతలు అందుకున్న ఆంజనేయ గౌడ్ అక్కడి నుంచి నేరుగా ప్రగతి భవన్‌కు చేరుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులు పొందారు.

# నవచిత్రం



ప్రియ భవానీ శంకర్, సంతోష్ శోభన్

## ఉద్యోగం లేని భర్త కష్టాలు..

యువ కథానాయకుడు సంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా 'కళ్యాణం కమనీయం'. ఈ సినిమాలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈనెల 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. సకుటుంబంగా చూసే చిత్రంగా ఈ సినిమా మీద అంచనాలు

ఇప్పటికే భారీగా ఏర్పడ్డాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను అగ్ర కథానాయిక అనుష్క విడుదల చేశారు.

'శివ, శృతి ప్రేమ బంధం నుంచి వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు. పెళ్లైన కొత్తలో సంతోషంగా లైఫ్ లీడ్ చేస్తారు. శివకు ఉద్యోగం లేకపోవడం శృతికి ఇబ్బందిగా మారుతుంది. భార్యను సంతోష పెట్టేందుకు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుంటాడు శివ. ఆ ప్రయత్నాలు ఎలాంటి పరిస్థితులకు తీసుకెళ్లాయి?, శివ ఉద్యోగం సంపాదించి శృతిని హ్యాపీగా ఉంచాడా లేదా అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. శివకు ఉద్యోగం లేకపోవడం ఈ జంట మధ్య ఎలాంటి మనస్పర్థలకు దారి తీసింది అనేది కూడా ఎమోషనల్‌గా పిక్చరైజ్ చేశారు. ఇది ప్రతి భార్య కథ, ప్రతి భర్త కథ, ఇది ప్రతి పెళ్లి కథ అంటూ వేసిన క్యాప్షన్స్ స్టోరీకి యాప్ట్‌గా అనిపించాయి. మొత్తంగా అన్ని భావోద్వేగాలు ఉన్న ఓ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఇది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన మోషన్ పోస్టర్, ఓ మనసా, హో ఎగిరే లిరికల్ సాంగ్స్‌కు మంచి ఆదరణ దక్కుతోంది. ఇప్పుడు ట్రైలర్ కూడా ఇంప్రెసివ్‌గా ఉండటంతో అంచనాలు మరింతగా పెరిగాయి అని చిత్ర బృందం తెలిపింది.

## ఆసక్తికరంగా దీపిక పోస్టర్



'ప్రాజెక్ట్ కె'లో దీపిక లుక్

ప్రభాస్ నటిస్తున్న ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్ట్ కె'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో భారీగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బిగ్ బి అమితాబ్ బచ్చన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్ పుట్టినరోజుల సందర్భంగా ప్రీ-లుక్ పోస్టర్‌లను ఇదివరకే మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా దీపికా పదుకొణె పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టీమ్ చిత్రంలోని ఆమె ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది.సిల్హౌట్ ఇమేజ్‌లో దీపిక ఒక కొండపై నిలబడి ఉన్నట్లుగా చూడవచ్చు. పోస్టర్‌పై 'ఎ హోప్ ఇన్ ది డార్క్' అనే ట్యాగ్‌లైన్ పాత్ర ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 'ప్రాజెక్ట్ - కె' భారతీయ సినిమాల్లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్ట్, ఇతర ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీస్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇటివలే చక్రం తయారీని చూపించిన వీడియోకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చిత్ర బృందం సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించడానికి ఎంత కృషి చేస్తోందో ఈ వీడియో చెప్పకనే చెప్పింది. విజయవంతంగా 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకుంటున్న ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్విని దత్ నిర్మాణంలో ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

## థ్రిల్ చేసే పవర్‌ఫుల్ ఫైట్లు



దునియా విజయ్

బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మూవీ 'వీరసింహారెడ్డి'. శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో 'వీరసింహారెడ్డి'లో మెయిన్ విలన్‌గా నటించిన ప్రముఖ కన్నడ స్టార్ దునియా విజయ్ విలేఖరుల సమావేశంలో చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.

'దర్శకుడు గోపీచంద్ ఇందులో నా పాత్ర గురించి చెప్పినప్పుడే చాలా థ్రిల్ అనిపించింది. ఈ కథలో విలన్ పాత్ర ఒక పిల్లర్‌లా ఉంటుంది. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్ర. ఇంత మంచి పాత్రలో బాలకృష్ణ సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఇందులో నా లుక్ చాలా మొరటుగా ఉంటుంది. ఇందులో నా పాత్ర పేరు ముసలిమడుగు ప్రతాప్ రెడ్డి. బాలకృష్ణ గత సినిమాల్లో మాదిరిగానే ఈ సినిమాలోనూ ఫైట్లు చాలా పవర్‌ఫుల్‌గా ఉంటాయి. వేరే ఎనర్జీ ఉంటుంది. ప్రేక్షకులు ఆ ఎనర్జీని థియేటర్‌లో ఫీలౌతారు. వీరసింహా రెడ్డి..అభిమానులకు, ప్రేక్షకులకు గ్రేట్ ఎమోషనల్ జర్నీ. ఈ సినిమా సక్సెస్ తర్వాత మంచి పాత్రలు వస్తే విలన్‌గా కంటిన్యూ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రస్తుతం 'భీమా' అనే ఒక ప్రాజెక్ట్ చేస్తున్నాను.

## ఈ అజ్ఞాత వ్యక్తి ఎవరు?



కళ్యాణ్‌రామ్

కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న చిత్రం 'అమిగోస్'. డెబ్యూ డైరెక్టర్ రాజేంద్ర రెడ్డితో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమిగోస్' అంటే ఫ్రెండ్‌ను పిలిచే స్పానిష్ పదం. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కనిపించబోతున్నారు. సిద్ధార్థ్, మంజునాథ్‌గా విడుదల చేసిన రెండు లుక్స్‌కి ఫ్యాన్స్, ప్రేక్షకుల నుంచి చాలా మంచి రియాక్షన్ వచ్చింది. తాజాగా మూడో లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. కానీ ఈ పాత్రను అజ్ఞాత వ్యక్తి పాత్ర అని చెప్పారు. అసలు ఈ మూడు లుక్స్‌కి ఉన్న రిలేషన్ ఏంటి? అనేది తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 10న రిలీజ్ అయ్యే అమిగోస్ సినిమా చూడాల్సిందే అంటున్నారు దర్శక, నిర్మాతలు.

కళ్యాణ్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా నిర్మాణం ఫైనల్ స్టేజ్‌కు చేసుకుందని, ఈనెల 8న టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నామని నిర్మాతలు తెలిపారు.

## బర్నింగ్ పాయింట్స్‌తో రివేంజ్



బాబు పెదపూడి, ఎన్.శంకర్, వీరభద్రమ్ చౌదరి, రెట్టడి శ్రీనివాస్

ఆది అక్షర ఎంటర్టైన్ మెంట్స్ పతాకంపై బాబు పెదపూడి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'రివేంజ్'. నేహదేశ్ పాండే హీరోయిన్. రెట్టడి శ్రీనివాస్ దర్శకుడు. ఈ చిత్ర ట్రైలర్‌ను గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు ఎన్.శంకర్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీను నాకు మంచి మిత్రుడు. తను మంచి రైటర్, దర్శకుడు. ఈ సినిమాతో తనలో ఉన్న మరో కోణాన్ని మనకు పరిచయం చేయబోతున్నాడు. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమా అంటే విపరీతమైన ప్యాషన్ ఉన్న బాబుని ఒక మంచి నటుడుగా పరిచయం చేయాలన్న ఉద్దేశంతో దర్శకుడు తనకోసం ఒక మంచి క్యారెక్టర్‌ని డిజైన్ చేసి ఈ కథ అల్లుకున్నాడు. ఈ సినిమా సక్సస్ సాధించాలి' అని అన్నారు.

'త్రివిక్రమ్ 'అతడు', దశరథ్ 'శ్రీ' సినిమాల్లో మంచి పాత్రలు చేశాను. ఒక మంచి నటుడుగా నన్ను పరిచయం చేయడానికి నాకోసం దర్శకుడు శ్రీనివాస్ చాలా పాత్రలు రాశారు. తన డెడికేషన్ నచ్చి ఈ సినిమా తనకిచ్చాను. అద్భుతంగా తీశారు. ట్రైలర్ చూశాక ఇదొక సైకో కథ అనిపించవచ్చు. కానీ బర్నింగ్ పాయింట్స్‌తో తీసిన సినిమా ఇది. ప్రతి ఆడియన్ హార్ట్‌ని టచ్ చేసే కథ. మనం అమితంగా ఇష్టపడే వాళ్లకు ఏమైనా జరిగితే మనం ఎలా మారిపోతాం అనేది సినిమా. ఆర్టిస్ట్స్, టెక్నీషియన్స్ అంతా ప్రాణం పెట్టి పనిచేశారు. త్వరలో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం' అని హీరో, నిర్మాత బాబు పెదపూడి చెప్పారు.

దర్శకుడు రెట్టడి శ్రీనివాస్ మాట్లాడుతూ, "పొదరిల్లు, ఐపిసి సెక్షన్' రెండు సినిమాలు డైరెక్ట్ చేశాను. ఇది మూడో సినిమా. హీరో, నిర్మాత బాబు ప్యాషన్ చూశాక ఒక మంచి కథ రాయాలని డిసైడ్ అయ్యాను. చాలా పాత్రలు రాశాను. చివరిగా ఈ సినిమా తీశాం. బాబు అద్భుతంగా నటించాడు. కథలో ట్విస్టుల మీద ట్విస్టులు ఉంటాయి. ఇటీవలే మా మిత్రులకు షో వేసి చూపించాం. అందరూ మంచి రివ్యూస్ ఇచ్చారు. సినిమా అంతా పూర్తయింది. త్వరలో రిలీజ్ చేస్తాం' అని తెలిపారు.




Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

## 40 ఏండ్ల నిర్బంధం తర్వాత
# పాలస్తీనా ఖైదీ విడుదల



**ఆక్రమిత జెరూసలేం :** ఇజ్రాయిల్ జైళ్లలో సుదీర్ఘకాలం నిర్బంధించబడిన పాలస్తీనా ఖైదీ కరీం యూనిస్ ఎట్టకేలకు జైలు నుంచి విడుదలయ్యారు. 40ఏళ్ల పాటు జైలు శిక్షను అనుభవించిన కరీం యూనిస్ (66)ను గురువారం ఉదయం టెల్అవీవ్‌లోని హదరిమ్ జైలు నుండి విడుదల చేసినట్లు ఇజ్రాయిల్ జైలు అధికారులు తెలిపారు. 1983లో కరీంను అరెస్టు చేశారు. అంతకు మూడేళ్ల ముందు ఆక్రమిత సిరియన్ గోలన్ హైట్స్‌లో ఇజ్రాయిల్ సైనికుడిని హతమార్చాడంటూ కరీంపై అభియోగాలు మోపారు. పాలస్తీనా గ్రామం అరాకికి చెందిన కరీం విడుదల కాగానే బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలిపారు. వేర్వేరు పోలీసు కార్లలో అనేక ప్రాంతాలు తిప్పుతూ, ఎట్టకేలకు టెల్ అవీవ్‌కు ఉత్తరంగా గల పట్టణంలోని ఒక బస్ స్టేషన్‌లో తనను వదిలిపెట్టారని కరీం చెప్పారు. ఇజ్రాయిల్ ఆక్రమణలను ప్రతిఘటించినందుకే కరీంను అరెస్టు చేశారని పాలస్తీనా పేర్కొంది.

## సీఎం కేసీఆర్‌కు
# సర్ చోటూ రామ్ అవార్డు

- నిరంజన్‌రెడ్డికి ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ 'సర్‌చోటూరామ్' అవార్డును సీఎం కేసీఆర్‌కు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రైతు సంఘం ప్రతినిధులు అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రైతాంగ శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ మహాయజ్ఞం మొదలుపెట్టారని తెలిపారు. మన దేశం తన వనరులను సద్వినియోగం చేసుకుని ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ...రైతుల పోరాటానికి తలొగ్గి, నిస్సిగ్గుగా జాతికి క్షమాపణలు చెప్పి చట్టాలను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలన్న ఆలోచన మోడీకి తట్టలేదన్నారు. ఆ రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తర్వాత సాయం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మెన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, మూసీ రివర్ బోర్డ్ మేనేజ్‌మెంట్ చైర్మెన్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ఎస్‌కేఎం సభ్యులు సత్నాం సింగ్ బెహ్రూ, అఖిల భారత సలహాదారులు సుఖ్‌జిందర్ సింగ్ కాకా, రాచ్ పాల్ సింగ్ ఖల్సా, మీడియా కార్యదర్శి అవతార్ సింగ్ దుండా ఉన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల బందోబస్తుకు రాష్ట్రం నుంచి పోలీసు బలగాలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ డీజీపీతో మాట్లాడిన కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆర్కే భల్లా

**నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :** త్వరలో జరగనున్న ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల బందోబస్తుకు తెలంగాణ రాష్ట్రం నుంచి సాయుధ పోలీసు బలగాలు వెళ్లనున్నాయి. ఈ విషయమై కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆర్కే భల్లా వీడియో కాన్ఫరెన్స్‌లో గురువారం రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్‌తో మాట్లాడారు. త్వరలోనే నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు రాష్ట్రాల ఎన్నికల బందోబస్తు కోసం వివిధ రాష్ట్రాల నుంచి కేంద్ర హోంశాఖ సాయుధ పోలీసు బలగాలను సమీకరిస్తున్నది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల డీజీపీలతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి భల్లా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా ఏ మేరకు సాయుధ పోలీసు బలగాలను బందోబస్తు నిమిత్తం పంపించగలరనే విషయమై రాష్ట్ర డీజీపీని అడిగి తెలుసుకున్నారు. తమకు చెందిన టీఎస్-ఎస్పీ బెటాలియన్స్ నుంచి అవసరమైన సాయుధ బలగాలను పంపించడానికి సిద్ధంగా ఉన్నామని డీజీపీ అంజనీకుమార్.. భల్లాకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ఎస్పీ బెటాలియన్ అదనపు డీజీ అభిలాష బిస్త్ కూడా పాల్గొన్నారు.

## 26 నుంచి హాత్ సే హాత్
# యాత్ర : మధుయాష్కీ గౌడ్

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

ఏఐసీసీ జాతీయ నేత, ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో "హాత్ సే హాత్ జోడో" యాత్ర ఈనెల 26 నుంచి ప్రారంభమవుతుందని మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ వెల్లడించారు. ఆ యాత్ర ద్వారా స్ఫూర్తిని తెలంగాణలోని ప్రతి గడపకు తీసుకెళతామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. హాత్ సే హాత్ యాత్ర నేపథ్యంలో రాష్ట్రానికి కొత్త ఇంచార్జిగా మాణిక్‌రావు థాక్రే రావడం మంచి పరిణామన్నారు. ఆయన అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం కలిగిన నేత అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం ద్వారా పార్టీ నష్టపోతుందనే విషయం తెలిసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనకు అంగీకరించిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ పదాన్ని విస్మరించారని విమర్శించారు. కేసీఆర్ తీరుతో అమరుల ఆత్మ ఘోషిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను తాగుడుకు బానిసలను చేశారని తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం అవినీతికి కాదేది అనర్హం అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

# బైక్‌ను ఢీకొట్టి లాక్కెళ్లిన ట్రక్కు..


- ఎంబిబిఎస్ విద్యార్థిని మృతి
- మరో విద్యార్థికి తీవ్రగాయాలు



**భోపాల్ :** ఢిల్లీలో యువతిని కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన దారుణ ఘటన మరువక మునుపే అలాంటి తరహా మరొక ఘటన చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది.. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... మధ్యప్రదేశ్‌లోని షాదోల్ నివాసి రూబీ థాకూర్ జబల్‌పూర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ చదువుతోంది. తన క్లాస్‌మేట్ సౌరవ్ ఓజాతో కలసి జబల్‌పూర్‌కి 35 కిలోమీటర్లు దూరంలో ఉన్న భేదాఘాట్ జలపాతాన్ని చూసేందుకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ఒక పెద్ద ట్రక్కు వారిని దారుణంగా ఢీ కొట్టింది. బైక్ నడుపుతున్న సౌరవ్ 20 మీటర్ల దూరంలో పడిపోగా, వెనక కూర్చున్న రూబీ శరీరం ట్రక్‌లో చిక్కుకుపోవడంతో.. సుమారు 100 మీటర్లు ఈడ్చుకుని పోయింది. దీంతో శరీరం నుజ్జునుజ్జయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన సౌరవ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. దర్యాప్తులో హెవీలోడ్ ట్రక్కు వారి బైక్‌ని వెనుక నుంచి ఢీ కొట్టినట్లు తేలిందని, ఆ ట్రక్కుని కూడా గుర్తించామని చెప్పారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భారత్ వచ్చిన ప్రయాణికుల్లో 11 ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు

**న్యూఢిల్లీ :** వివిధ దేశాల నుంచి మనదేశంలోకి వచ్చిన ప్రయాణికుల్లో గుర్తించిన కరోనా వేరియంట్లు ఇప్పటికే మనదేశంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విమానాశ్రయాలు, ఓడరేవుల వద్ద డిసెంబర్ 24 నుంచి ఈ నెల 3 మధ్య అంతర్జాతీయ ప్రయాణికులకు నిర్వహించిన కరోనా టెస్టుల్లో 11 రకాల కరోనా వైరస్ వేరియంట్లు బయటపడినట్లు పేర్కొన్నాయి. ఇవన్నీ ఒమిక్రాన్ సబ్ వేరియట్లేనని వివరించాయి. ఇందులో కొత్త వేరియంట్లేమీ లేవని.. ఇవన్నీ గతంలో దేశంలో నమోదైనవేనని తెలిపాయి. 19,227 మంది



అంతర్జాతీయ ప్రయాణికులకు కోవిడ్ పరీక్షలు చేయగా, 124 మందికి పాజిటివ్‌గా తేలినట్లు పేర్కొన్నాయి. ఈ 124 మందిలో 40 మంది నమూనాల జీనోమ్ సీక్వెన్స్ ఫలితాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో 14 నమూనాల్లో.. ఎక్స్‌బిబి, ఒక శాంపిల్‌లో బిఎఫ్ 7.4.1 వేరియంట్ గుర్తించారు.

**గత 24 గంటల్లో 188 కొత్త కేసులు**

కేంద్ర వైద్యారోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం గడిచిన 24 గంటల్లో 188 కొత్త కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులు 2,554గా ఉన్నాయి. రికవరీ రేటు 98.8 శాతంగా ఉంది.

# 'మోర్ డాక్టర్స్' పునరుద్ధరణ

- వైద్య ఆరోగ్యంపై బ్రెజిల్ అధ్యక్షుడి ప్రత్యేక శ్రద్ధ



**బ్రసీలియా :** బ్రెజిల్‌లో మాజీ అధ్యక్షుడు బొల్సనారో హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న వైద్య ఆరోగ్య రంగాన్ని మెరుగుపరిచేందుకు ఇటీవల అధికారంలోకి వచ్చిన లూలా డసిల్వా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. 'మోర్ డాక్టర్స్' కార్యక్రమాన్ని పున: ప్రారంభించనున్నట్లు బ్రెజిల్ ప్రభుత్వం పేర్కొంది. దేశంలోని అన్ని మునిసిపాలిటీలలోనూ తక్షణమే వైద్యులను నియమించాలనుకుంటున్నామని ఆరోగ్య శాఖకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యదర్శి నెసియో ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో ఓటమిపాలైన మాజీ అధ్యక్షుడు బోల్సోనారో హయాంలో రద్దు చేయబడిన మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించనున్నట్లు నెసియో స్థానిక మీడియాకు తెలిపారు. బ్రెజిలియన్‌లకు తొలుత ప్రాధాన్యతనిస్తామని, ప్రాంతీయ కౌన్సిల్‌లో రిజిస్టర్ చేయబడిన, విదేశాల్లో శిక్షణ తీసుకున్న బ్రెజిలియన్‌లతో ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. ఆ తర్వాత ఇతర స్థానాల్లో విదేశీయులను నియమిస్తామని ప్రకటించారు.

బ్రెజిల్ అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ పరిపాలనా సమయంలో 2013లో మోర్ డాక్టర్స్ కార్యక్రమం ప్రారంభమైంది. దేశంలోని పలు నగరాల్లోని ప్రజలకు సంరక్షణ అందించడానికి, నిపుణుల సంఖ్యను పెంచడానికి ఈ మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. క్యూబా సహా 12కు పైగా దేశాల నుండి వైద్యులు బ్రెజిల్‌కు వచ్చారు. 2019లో మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని డాక్టర్స్ ఫర్ బ్రెజిల్ పేరుతో భర్తీ చేశారు. అప్పటి బోల్సోనారో అవమానకరమైన ప్రకటనలతో వైద్య నిపుణులు వెళ్లిపోయారు. ఆ ఖాళీలు ఇప్పటికీ భర్తీ కాలేదని నెసియో తెలిపారు.

# ఏడు కొత్త పోలీసు జోన్ల కింద రాష్ట్ర పోలీసు శాఖ పని విభజన

- ఒక్కో జోన్ పరిధిలో మూడు నుంచి నాలుగు జిల్లాలు

**నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :** రాష్ట్ర పోలీసు శాఖ పనితీరును మరింత మెరుగుపర్చడానికి, పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణను పెంచడానికి రాష్ట్రంలో ఏడు కొత్త పోలీసు జోన్లను ఏర్పాటు చేశారు. ఇది వరకున్న పాత జోన్లను రద్దు చేసి కొత్త పోలీసు జోన్లకు పోలీసు ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు. దీని ప్రకారం.. రాష్ట్రంలో మూడు ప్రధాన కమిషనరేట్లు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండలను వదిలి మిగతా జిల్లాలను కలిపి ఏడు పోలీసు జోన్లను ఏర్పాటు చేశారు. కాళేశ్వరం ను జోన్-1 గా, బాసర ను జోన్-2గా, రాజన్న సిరిసిల్లను జోన్-3గా, భద్రాద్రిని జోన్-4గా, యాదాద్రిని జోన్-5గా, చార్మినార్‌ను జోన్-6గా, జోగులాంబ గద్వాలను జోన్-7 గా నియమించారు. అలాగే, రామగుండం, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, సిద్ధిపేట కమిషనరేట్‌లను పోలీసు సర్వీసుల వ్యవహారంల విషయంలో ఈ జోన్ల పరిధిలోకి చేర్చారు. అలాగే, ఒక్కో జోన్‌ను డీఐజీ స్థాయి అధికారి కింద అప్‌గ్రేడ్ చేశారు.

తాజాగా ఈ కొత్త జోన్‌లలో యాదాద్రి జోన్‌కు రెమా రాజేశ్వరిని, రాజన్న సిరిసిల్ల జోన్‌కు రమేశ్ నాయుడును, గద్వాల జోగులాంబ జోన్‌కు ఎల్ఎస్ చౌహాన్‌లను డీఐజీలుగా నియమించారు. మిగతా జోన్‌లకు డీఐజీలను నియమించాల్సి ఉన్నది. కాగా, 1,2,3,4 జోన్లను మల్టిపుల్‌జోన్ ఐజీ షానావాజ్ ఖాసీం పరిధిలోకి, 5, 6, 7 జోన్‌లను ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పరిధిలోకి తీసుకొచ్చారు. కొత్తగా ఏర్పడ్డ జోన్ల డీఐజీలు మల్టిపుల్ జోన్ల ఐజీలతో ఒకట్రెండ్రోజుల్లో డీజీపీ సమావేశమై వారికి పాలనాపరమైన దిశానిర్దేశం చేయనున్నారని తెలిసింది.

# ప్రముఖ కవి రేగులపాటి కిషన్‌రావు ఇకలేరు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కరీంనగర్‌కు చెందిన రేగులపాటి కిషన్ రావు (77) అనారోగ్య కారణాలతో గురువారం మరణించారు. ఆయన ఇప్పటికే నాలుగు నవలలు ఆరు కథా సంకలనాలు 13 కవిత్వ సంకలనాలు వెలువరించారు. సంఘసంస్కరణ అభ్యుదయ భావాలతో ఆయన రచనలు సాగాయి. 1976లో ఆయన రాసిన ఆమె వితంతువు కాదు, 1978లో పతివ్రత ఎవరు, 1981లో సంఘర్షణ, 1982లో ప్రేమకు పెళ్లెప్పుడు అనే నవలలు ఆ కాలంలో గొప్ప పేరు తెచ్చాయి. కిషన్‌రావు ఈ రకంగా విరివిగా కథలు రాసేవారు. గత ఏడేండ్లుగా అనారోగ్యంతో దాదాపు మంచంపైనే ఉన్నారు. ఆయన సతీమణి రేగులపాటి విజయలక్ష్మి కూడా ఆయన స్ఫూర్తితో రచనలు చేశారు. ఆయన 1946, డిసెంబర్ ఒకటిన ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చింతల టానాలో జన్మించారు. 1970 నుంచి 2004 వరకు ఉపాధ్యాయునిగా పనిచేసి కరీంనగర్ రాంనగర్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఆయన రచనలపై ఒక పీహెచ్‌డీ కూడా వెలువడింది.

**తెలంగాణ సాహితి సంతాపం**

ప్రముఖ నవలాకారుడు, కథా రచయిత రేగులపాటి కిషన్‌రావు మరణం సాహిత్య రంగానికి తీరని లోటని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కె ఆనందాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# కర్నాటకలో హంగ్ !

## అత్యధిక స్థానాలతో మొదటి స్థానంలో కాంగ్రెస్

- కీలకం కానున్న జేడీ(ఎస్)
- పీపుల్స్‌పల్స్ సంస్థ -'సిస్రో' సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ :** కర్నాటకలో వచ్చే ఏప్రిల్, మే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోటీ జరగనుందని పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ నిర్వహించిన మొదటి ట్రాకర్ పోల్ సర్వేలో వెల్లడయ్యింది. 'సౌత్ ఫస్ట్' న్యూస్ వెబ్‌సైట్ కోసం పీపుల్స్‌పల్స్ సంస్థ - 'సిస్రో' తో కలిసి తాజాగా ఈ సర్వే నిర్వహించింది. రాష్ట్రంలోని మొత్తం 224 స్థానాల్లో, మెజారిటీ రాకపోయినా... కాంగ్రెస్ అత్యధిక స్థానాలు సాధిస్తుందని, మొత్తమ్మీద హంగ్ ఏర్పడే అవకాశాలున్నాయని ట్రాకర్ పోల్‌లో వెల్లడయింది. పీపుల్స్‌పల్స్ డైరెక్టర్ ఆర్.దిలీప్‌రెడ్డి గురువారం మొదటి ట్రాకర్‌పోల్ ఫలితాలను విడుదల చేశారు. మొదటి ట్రాకర్ పోల్ 2022 డిసెంబర్ 22 నుంచి 31 వరకు నిర్వహించారు. పది రోజుల పాటు జరిగిన తాజా సర్వే గణాంకాలను శాస్త్రీయంగా అన్వయించి విశ్లేషించి, సిస్రో వ్యవస్థాపక డైరెక్టర్ ధనుంజయ్ జోషి ఆధ్వర్యంలో నివేదికను రూపొందించినట్టు తెలిపారు. పీపుల్స్ పల్స్-సిస్రో రీసెర్చ్ సంస్థలు నిర్వహించిన సర్వే ప్రకారం 224 అసెంబ్లీ స్థానాల్లో 101 స్థానాలు (ప్లస్/మైనస్ 9 స్థానాలు) సాధించి కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. అధికార బీజేపీ 91 స్థానాలకు (ప్లస్/మైనస్ 7 స్థానాలు) పరిమితమవుతుందని, జేడి (ఎస్) 29 (ప్లస్/మైనస్ 5 స్థానాలు), ఇతరులు మూడు స్థానాలు సాధించవచ్చని ట్రాకర్‌పోల్‌లో తేలిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 113 స్థానాల మెజార్టీ సంఖ్యను ఏ పార్టీ సాధించలేకపోతోంది. 2018 ఎన్నికల తర్వాత రెండు పార్టీల కూటమి ప్రభుత్వం మరోసారి ఏర్పడే అవకాశాలున్నాయి. రాబోయే ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా మారనున్నామని జేడీ(ఎస్) ఇప్పటికే చెబుతూ వస్తోంది. వాస్తవిక ఫలితాలు సర్వే అంచనాల ప్రకారంగానే ఉంటే, అదే నిజమై జేడీ(ఎస్) కీలకం కానుంది. 2018 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ రెండు శాతం ఓట్లను పెంచుకొని 22 స్థానాలను అధికంగా సాధిస్తుందని తేలింది. 2018లో 38 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ ఈసారి 40 శాతం సాధిస్తుందని రహస్య బ్యాలెట్ ద్వారా నిర్వహించిన సర్వేలో తేలింది. అదే సమయంలో బీజేపీకి, 2018 ఎన్నికలతో పోలిస్తే 0.2 శాతం ఓట్లు తగ్గే ఆస్కారం కనిపిస్తోంది. 2018లో 36.2 శాతం ఓట్లు సాధించిన ఆ పార్టీ ఇప్పుడు 36 శాతం ఓట్లు సాధిస్తుంది. ఈ స్వల్ప వ్యత్యాసంతో ఆ పార్టీ 13 స్థానాలు కోల్పోనుంది.

కర్నాటకలో గత మూడున్నర దశబ్దాలుగా అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా వరుసగా తిరిగి విజయం సాధించలేదు. దక్షిణ భారత దేశంలో కర్నాటక రాష్ట్రంలో మాత్రమే అధికారంలో ఉన్న బీజేపీ, ఇక్కడ అధికారం నిలుపుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. హిమాచల్ ప్రదేశ్‌లో అధికార మార్పు సంప్రదాయం కొనసాగినట్టే ఇక్కడ కూడా అధికార పార్టీ పరాజయం పాలయ్యి, తాము అధికారంలోకి వస్తామని కాంగ్రెస్, జేడీ(ఎస్) పార్టీలు ధీమాతో ఉన్నాయి. అవినీతి, ఉద్యోగ నియామకాలలో కుంభకోణాలు, నిరుద్యోగం, పెరిగిన ధరలు, ద్రవ్యోల్బణం అంశాలు బీజేపీకి అడ్డంకులుగా ఉన్నాయని ఈ ట్రాకర్‌పోల్ సర్వేలో తేలింది. రైతులలో 40 శాతం, నిరుద్యోగులలో 41 శాతం కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్‌కు 8 శాతం ఆధిపత్యం లభిస్తుండగా, బీజేపీకి పట్టణ ప్రాంత్రాల్లో కేవలం ఒక శాతం మాత్రమే ఆధిక్యం కనిపిస్తుంది.

## వారంలో రాష్ట్రానికి మాణిక్‌రావు ఠాక్రే

- మాజీ మంత్రి షబ్బీర్ అలీ

**హైదరాబాద్ :** కొత్తగా నియమితులైన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే వారం రోజుల్లో రాష్ట్రానికి రానున్నారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ చెప్పారు. పార్టీ నిర్వహించిన శిక్షణా తరగతులలకు నేతలందరూ హాజరయ్యారని తెలిపారు. సమావేశాలకు అందరూ రావడం అనేది జరిగే పని కాదని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయనీ, ఎవరికి ఉండే ప్రాధాన్యత వారికి ఉంటుందని చెప్పారు. అందరితో చర్చించి పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. కామారెడ్డిలో రైతులు రోజు రోడ్ల మీద ధర్నాలు చేస్తుంటే, ప్రభుత్వానికి కొంచెం కూడా చలనం లేదని విమర్శించారు.

## కంటోన్మెంట్ విలీనంపై కమిటీ వేయడం మంచి పరిణామం

- కాంగ్రెస్ నగర అధ్యక్షులు రోహిన్‌రెడ్డి

**హైదరాబాద్ :** కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం మంచి పరిణామమని ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి చెప్పారు. కంటోన్మెంట్ ప్రజలు అనేకసార్లు ఈ విషయాన్ని రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఆయన కూడా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారని గుర్తు చేశారు. అయితే తమ పార్టీ వల్లే కమిటీ ఏర్పాటు చేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కొత్త కమిటీలో మేయర్‌తో సహా ఎనిమిది మంది సభ్యులు ఉంటారని చెప్పారు. మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

# దాడులపై ప్రధాని పెదవిప్పరేం?

- మేఘాలయ క్రైస్తవ సంఘాల ఆందోళన

**న్యూఢిల్లీ :** దేశంలో క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని దాడులు రోజురోజుకూ పెరుగుతున్నా, ప్రధాని స్పందించకపోవడంపై మేఘాలయకి చెందిన ప్రముఖ క్రైస్తవ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా మూగనోము వీడాలని డిమాండ్ చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో ఈ నెల 2న చర్చిని ధ్వంసం చేశారని పేర్కొన్నాయి. ఈ దాడిలో జిల్లా ఎస్‌పితో సహా పలువురు గాయపడ్డారు. స్థానిక బిజెపి నేతతో సహా ఐదుగురిని ఆ మరుసటి రోజు అరెస్టు చేశారు. చర్చిల సంఖ్య, మత మార్పిడులకు సంబంధించిన సమాచారంతో సహా మొత్తంగా ఏడు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంపాదించాల్సిందిగా పోలీసు అధికారులు అస్సాంలోని జిల్లాలకు డిసెంబరు 16న లేఖ జారీ చేయడంపై ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. షిల్లాంగ్‌కి చెందిన ఖాసి జైంటియా క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్ (కెజెసిఎల్ఎఫ్) ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్రైస్తవులపై, చర్చిలపై సుదీర్ఘకాలంగా దాడులు పెరుగుతున్నా ప్రధాని మోడీ వాటిని పట్టించుకోకపోవడం గమనార్హమని ఆ ప్రకటన పేర్కొంది. అస్సాం పోలీసులు జారీ చేసిన లేఖ ఆందోళనకరంగా వుందని షిల్లాంగ్ కేథలిక్ అసోసియేషన్ తెలిపింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ కోరిన వివరాలు క్రైస్తవులను బెదిరించేలా ఉన్నాయని పేర్కొంది. క్రిస్టియన్లు లక్ష్యంగా జరుగుతున్న దాడులను ఆపాలని, మత సామరస్యాన్ని కాపాడాలని ప్రధానికి విజ్ఞప్తి చేసింది.

**బిజినెస్**

## అమెజాన్‌లో 18వేల మంది ఉద్యోగులకు కోత

- ఆర్థిక మాంద్యం భయాలు




**వాషింగ్టన్ :** ప్రముఖ టెక్ దిగ్గజం అమెజాన్ 18వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇంతక్రితం నవంబర్‌లోని అంచనాల కంటే 80 శాతం మందికి అదనంగా ఉద్వాసన పలుకుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం భయాలకు తోడు నష్టాలను తగ్గించుకోవడంలో భాగంగా ఈ చర్యకు దిగుతున్నామని ఆ కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ బుధవారం ఉద్యోగులకు రాసిన లేఖలో తెలిపారు. ఇప్పటికే చాలా కంపెనీలు వ్యయాలు తగ్గించుకునే చర్యల్లో భాగంగా తొలగింపులను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని గడిచిన నవంబర్‌లోనే ప్రకటించాము. ప్రస్తుతం 18,000 సిబ్బందిని ఇంటికి పంపించాలని ప్రణాళికలు రూపొందించాము. ఈ ఉద్యోగాల తొలగింపు చాలా మందిని ప్రభావితం చేస్తాయని మాకు తెలుసు. కానీ కంపెనీ భవిష్యత్తును దష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది." అని ఆండీ జాస్సీ తెలిపారు. "తొలగింపబడిన వారికి ఆర్థిక ప్యాకేజీ సహా ఆరోగ్య బీమా ప్రయోజనాలు, వేరే కంపెనీలో ఉద్యోగం కోసం కావాల్సిన మద్దతు వంటి ప్యాకేజీలను అందిస్తాము. ఎవరిని తొలగించారనేది జనవరి 18 నుంచి తెలుస్తుంది." అని ఆండీ జాస్సీ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్‌లో మూడు లక్షల మంది ఉద్యోగులుండగా.. తాజా నిర్ణయాలతో 6 శాతం మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. 2022 నవంబర్‌లోనే ఉద్యోగుల తొలగింపును ప్రకటించినప్పటికీ కొంత మందికి ఉద్వాసన పలకగా.. పండగ సీజన్ నేపథ్యంలో మరికొంత మంది విషయమై వేచి చూసే ధోరణీ అవలంభించినట్లు తెలిపింది. దీంతో పండగ సీజన్ ముగియడంతో కంపెనీ అవసరాలు తీరడంతో తాజా చర్యకు పాల్పడినట్లయ్యింది. బిజినెస్ సాఫ్ట్‌వేర్ సంస్థ సేల్స్‌ఫోర్స్ సైతం 8,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఇది ఈ కంపెనీ మొత్తం సిబ్బందిలో 10 శాతానికి సమానం. కంపెనీ చరిత్రలో ఇదే అతిపెద్ద తొలగింపు ప్రక్రియ. గూగుల్ మాతృసంస్థలో అల్ఫాబెట్‌లో మొత్తంగా 1.86 లక్షల మంది పని చేస్తుండగా.. ఇటీవల వారిలో 5.35 శాతం మందిని తొలగించింది. ఇదే బాటలో మెటాలో 13 శాతం మంది, ట్విట్టర్‌లో 50 శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే.

## 2024లో బిఎస్ఎన్ఎల్ 5జి సేవలు

- మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి




**భువనేశ్వర్ :** ప్రభుత్వ రంగంలోని బిఎస్ఎన్ఎల్ వచ్చే ఏడాది 2024లో తన 5జి సేవలను అందుబాటులోకి తేనుందని కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. గురువారం ఆయన ఒడిస్సాలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి ప్రయివేటు టెల్కోల 5జి సేవలను లాంచనంగా ప్రారంభించారు. బిఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్‌ను 5జికి ఆధునీకరించేందుకు ఇప్పటికే టిసిఎస్, సి-డాట్‌తో ఒప్పందానికి సిద్ధమయ్యిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏడాదిలో దేశ వ్యాప్తంగా 5జి సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.

## దక్కన్ హెల్త్‌కేర్ నుంచి ఆయుర్వేదిక్ జెల్ క్విట్‌పెయిన్



**హైదరాబాద్:** న్యూట్రాస్యూటికల్, కాస్మెస్యూటికల్ ఉత్పత్తుల కంపెనీ దక్కన్ హెల్త్‌కేర్ తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం కలిగించే ఆయుర్వేదిక్ జెల్, క్విట్ పెయిన్‌ను విడుదల చేసింది. ఈ జెల్‌తో నొప్పుల నుంచి ఉపశమనం పొందడం సులభమని ఆ కంపెనీ పేర్కొంది. క్విట్ పెయిన్‌లో అత్యున్నత సామర్థ్యం కలిగిన జెల్ ఉందని..ఇది తొమ్మిది రకాల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుందని పేర్కొంది. కండరాల నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, బెణకడం వంటి సమస్యల నుంచి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుందని దక్కన్ హెల్త్‌కేర్ సిఎండి డాక్టర్ మింటో పురుషోత్తం గుప్తా తెలిపారు. సహజసిద్ధమైన పదార్థాలతో ఇది తయారుచేయబడటం వల్ల, నొప్పులు, వాపు నుంచి దీర్ఘకాలిక ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. పురాతన భారతీ ఆయుర్వేద విజ్ఞానం, సమకాలీన శాస్త్రీయ పరిశోధనలను అత్యుత్తమంగా మిళితం చేసిన ఒక శక్తివంతమైన ప్యాక్ట్ జెల్‌గా దీనిని అందిస్తున్నామన్నారు.

## గెలాక్సీ ఎఫ్04 ఆవిష్కరణ



**న్యూఢిల్లీ :** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఫ్ సీరిస్ స్మార్ట్‌ఫోన్లలో గెలాక్సీ ఎఫ్04ను విడుదల చేసింది. భారత్‌లో దీని ప్రారంభ ధరను రూ.9,499గా నిర్ణయించింది. రెండు రంగుల్లో లభించే ఈ ఫోన్ జనవరి 12 నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది. 13 ఎంపి, 2ఎంపి వెనుక కెమెరాతో పాటు 5ఎంపి సెల్ఫీ కెమెరాను అమర్చింది.

## వృద్ధి 5.5 శాతమే : హెచ్ఎస్‌బిసి

**ముంబయి :** వచ్చే ఆర్థిక సంవత్సరం 2023-24లో భారత వృద్ధి రేటు 5.5 శాతానికి పడిపోనుందని హెచ్ఎస్‌బిసి సెక్యూరిటీస్ అండ్ కాపిటల్ మార్కెట్స్ (ఇండియా) చీఫ్ ఎకనమిస్ట్ ప్రంజుల్ భండారి అంచనా వేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా మందగిస్తుందన్నారు. 2022 మార్చితో ముగిసిన ఏడాదిలో భారత జిడిపి 8.7 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతానికి పరిమితం కావొచ్చని అంచనాలు వెలుపడుతున్నాయి. కాగా 2023-24లో 6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. దీంతో పోల్చితే లేదా గత ఆర్థికసంవత్సరంతో పోల్చిన జిడిపి భారీగానే తగ్గనుందని హెచ్ఎస్‌బిసి ఎకనామిస్ట్ అంచనా వేశారు.

## 'బిల్కిస్' పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన బిల్కిస్ బానో లైంగికదాడి ఘటన దోషుల ముందస్తు విడుదలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను భారత సర్వోన్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. సీపీఐ(ఎం) నేత సుభాషిణీ అలీ, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా, తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం. త్రివేదీల ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. కాసేపటికే ఈ విషయమై గతంలో బిల్కిస్ బానో వేసిన పిటిషన్‌పై విచారణ నుంచి గత డిసెంబర్ 13న జస్టిస్ త్రివేదీ తప్పుకున్న విషయాన్ని ఆమె తరపు న్యాయవాది శోభా గుప్తా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాంతో న్యాయమూర్తులిద్దరూ కాసేపు చర్చించుకున్నారు. అనంతరం ఈ విచారణ నుంచి ఆమె (త్రివేదీ) తప్పుకుంటున్నట్టు జస్టిస్ రస్తోగి చెప్పారు. ఆమె స్థానంలో మరొక న్యాయమూర్తితో కలిసి ఫిబ్రవరి నుంచి విచారణ కొనసాగుతుందని వివరించారు. తాజా పిటిషన్లను బిల్కిస్ ఇప్పటికే దాఖలు చేసిన పిటిషన్‌కు కలిపి విచారిస్తామని చెప్పారు.

## నివాస భవనంపై ఉక్రెయిన్ దాడి

**ఆరుగురు మృతి, 37మందికి గాయాలు**

**మాస్కో :** రష్యాలో ఇటీవల విలీనమైన జపోర్‌జియా రీజియన్‌లోని వాసిలెవ్‌కా నగరంలోని నివాస భవనంపై ఉక్రెయిన్ బలగాలు దాడులు జరిపాయని ఆ ప్రాంత తాత్కాలిక గవర్నర్ బుధవారం తెలిపారు. ఈ దాడిలో ఆరుగురు మృతి చెందగా, 37మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా వుందని పేర్కొన్నారు. "ప్రస్తుతం వాసిలెవ్‌కా నగ రంలో పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. దాడులు ఆగలేదు. ప్రజలకు సాయం చేసేందుకు అన్ని అత్యవసర సర్వీసులు పనిచేస్తున్నాయి." అని గవర్నర్ తన టెలిగ్రామ్ చానల్‌లో తెలిపారు. నగర వీధుల్లో ధ్వంసమైన వాహనాలు, భవనాల ఫోటోలను ఆయన షేర్ చేశారు. ఈ దాడి జరపడానికి అమెరికా సరఫరా చేసిన ఎం142 హిమ్రాస్ బహుళ రాకెట్ లాంచర్‌ను కీవ్ వాడిందని సీనియర్ ప్రాంతీయాధికారి తెలిపారు. వీధుల్లో ఎవరూ తిరగవవద్దని, అంద రూ రక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని వాసిలెవ్‌కా మేయర్ కోరారు.

నవతెలంగాణ

# డెయిరీ లో పాలు

## సకాలంలో అందని పాలబిల్లులు

- రాష్ట్రం మొత్తం వచ్చినా ఖమ్మంలో ఆలస్యం
- పక్షానికోసారి ఐదారు రోజులు లేటు
- డీడీని అడిగితే మేనేజర్లపై నెపం
- రైతుల ఆందోళన






**నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం విజయ డెయిరీ లోపాల పుట్టగా తయారైంది. అస్తవ్యస్త విధానాలతో సకాలంలో బిల్లులు అందక రైతులు అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పక్షం రోజులకోసారి రావాల్సిన బిల్లులు ఖమ్మం డెయిరీలో మాత్రం ఐదారు రోజులు ఆలస్యమవుతుండటంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడు తున్నారు. సకాలంలో బిల్లులు ఇవ్వాలని కేంద్రాల నిర్వా హకులు డెయిరీ ఉపసంచాలకులను నిల దీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మంలోని విజయ డెయిరీ ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు.

### ప్రశ్నిస్తే కేసులు..

డెయిరీ ఉపసంచాలకుల తీరు, ల్యాబ్‌టెక్నీషియన్ వైఖరీ కారణం గానే బిల్లులు ఆలస్యమవుతున్నాయని సొసైటీ నిర్వాహకులు ఆరోపించారు. ఇదే విషయమై పాడిరైతుల పరిరక్షణ రాష్ట్రవ్యాప్త వాట్సాప్ గ్రూప్ లోనూ కొన్ని పోస్టులు పెట్టారు. ల్యాబ్ టెక్ని షియన్లు బంధువుల పేర్లతో మిల్క్ పార్లర్లు నిర్వహిస్తూ దొడ్డిదారిలో పాలు తరలిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఉపసంచాలకులు చూసీ చూడ నట్టు వ్యవహరిస్తు న్నారని వివిధ పాడి రైతు సొసైటీల అధ్యక్షులు మండి పడ్డారు. వీటిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత సొసైటీల నిర్వాహకులపై ల్యాబ్‌టెక్నీషియన్ ఖమ్మం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టారని బాధితులు తెలిపారు. వారం రోజుల పాటు స్టేషన్ చుట్టూ తిప్పినట్టు వాపోయారు. తిరిగి రైతులు కూడా డీడీ వి.సత్యనారాయణ, ల్యాబ్‌టెక్నీషియన్ నాగశ్రీపై కేసు పెట్టడంతో చివరికి ఇరువర్గాలు రాజీకి వచ్చాయి.

### అస్తవ్యస్త విధానాలే కారణం?

డెయిరీ నిర్వహణలో అస్తవ్యస్తత నెలకొనడం తోనే బిల్లులు ఆలస్యమవుతున్నాయని సొసైటీ నిర్వా హకులు ఆరోపిస్తున్నారు. డెయిరీ లాస్‌లో నడుస్తుందనే నెపంతో బిల్లులు ఆలస్యం చేస్తున్నారని, రైతులు పోసిన పాలకే బిల్లులు ఇస్తున్నప్పుడు ఈ కారణం సహేతుకం కాదని అంటున్నారు. ల్యాబ్ నిర్వహణలోని లోపాలు, టెక్నీషియన్ల ఇష్టారాజ్యం, మేనేజర్లు, డీడీ మధ్య సమన్వయలోపం వెరసి పాలన అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపిస్తున్నారు. పాడిలేని చైర్మెన్ వెంకటయ్య కూడా ఇందుకు మరో కారణమని చెబుతున్నారు. గతంలో డీడీగా ఉన్న భరతలక్ష్మిని పక్కకు పెట్టి ఆమె స్థానంలో రవికుమార్‌ను నియమించారు. కొద్దిరోజులకే రవికుమార్‌ను హైదరాబాద్ బదిలీ చేశారు. ఆయన స్థానంలో సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. భరతలక్ష్మిని మేనేజర్‌గా నియమించారు. ఆమె గత నెల సిక్ లీవ్ తీసుకోవడంతో ఇన్‌చార్జి మేనేజర్‌గా రవికుమార్‌ను నియమించారు. తిరిగి ఆమె 4వ తేదీన విధుల్లో చేరారు. రవికుమార్ హైదరాబాద్ వెళ్లారు. బిల్లులు చేయాల్సిన మేనేజర్, డీడీల మధ్య సమన్వయలోపమే బిల్లుల ఆలస్యానికి ప్రధాన కారణంగా సెంటర్ల బాధ్యులు ఆరోపిస్తున్నారు.

### బిల్లుల ఆలస్యంపై రైతులు నిలదీస్తున్నారు..

**ఇమ్మిడి శ్రీను, లాలాపురం సొసైటీ ప్రెసిడెంట్, డెయిరీ డైరెక్టర్**



బిల్లులు ఆలస్యమవుతుండటంతో రైతులు ఇబ్బంది పెడుతున్నారు. ఇదే విషయమై డీడీని ప్రశ్నిస్తే మేనేజర్లపై నెపం వేస్తున్నారు. ల్యాబ్‌టెక్నీషియన్ల వైఫల్యం కూడా దీనికి తోడైంది. దీనివల్ల బిల్లులు ఆలస్యమవుతున్నాయి. దీనిపై డీడీకి తరచూ ఫోన్ చేస్తున్నానని నా నంబర్ బ్లాక్ చేశారు. ఆవేదన చెప్పుకుందామని డెయిరీకి వచ్చాం. మా గోడు వినిపించుకునే పరిస్థితి లేకపోవడంతో ధర్నా నిర్వహించాం. తిరిగి గురువారం రాత్రి కల్లా బిల్లులు పడకపోతే తిరిగి శుక్రవారం ధర్నా నిర్వహిస్తాం.

### నెలరోజులుగా కొంత ఆలస్యమవుతోంది..

**వి.సత్యనారాయణ, ఉపసంచాలకులు, విజయ డెయిరీ, ఖమ్మం**

నెలరోజులుగా వివిధ కారణాలతో బిల్లులు ఆలస్యమవుతున్నాయి. బుధవారమే చేసి పంపించాం. గురువారం రాత్రికి బిల్లులు పడతాయి. ఇటువంటి పరిస్థితి మరోమారు పునరావృతం కాకుండా చూస్తాం.

### నెలరోజులుగా ఆలస్యం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 15 రోజులకోసారి పాడిరైతులకు బిల్లులు చెల్లిస్తుంటారు. తొలి పక్షం రోజులకు సంబంధించి 30, 31 తేదీల్లో బిల్లులు చేసి హైదరాబాద్‌లోని సమాఖ్య కార్యాలయానికి పంపితే 1 లేదా 2 తేదీలోగా అకౌంట్లలో డబ్బులు పడతాయి. రెండో పక్షం రోజులకు చెందిన బిల్లులు 16, 17 తేదీల్లో చెల్లిస్తారు. కానీ డిసెంబర్ నెలకు సంబంధించిన మొదటి పక్షం రోజుల బిల్లులు ఆరు రోజులు ఆలస్యంగా 22వ తేదీన పడ్డాయి. రెండో పక్షం రోజుల బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా 2వ తేదీ నాటికి అకౌంట్లలో జమ అయ్యాయి. కానీ ఖమ్మం జిల్లా పాడి రైతుల బిల్లులు మాత్రం 5వ తేదీ సాయంత్రం వరకూ జమ కాలేదు. బిల్లులు ఆలస్యమవ్వడం వల్ల జిల్లా వ్యాప్తంగా 230 సెంటర్లకు చెందిన పదివేల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోరైతుకు రోజుకు కనిష్టంగా రూ.300 గరిష్టంగా రూ.10వేల వరకు ఖర్చు వస్తుండటంతో ఆర్థికంగా సతమతమవుతున్నారు. ఫ్యాట్ లెవల్ 7 వస్తే రూ.50, 7.2 వస్తే రూ.72 చొప్పున జిల్లా వ్యాప్తంగా రూ.కోటి వరకు పక్షం రోజుల బిల్లులు రైతులకు అందాల్సి ఉంది.

## ప్రయివేటు విద్యుత్ బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా




**నవతెలంగాణ- ఖమ్మం**

ప్రయివేట్ విద్యుత్ బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్‌లో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎంపీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్ ప్రారంభించారు. ఈ ధర్నానుద్దేశించి జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు వై.విక్రమ్, రమ్య, వెంకన్న మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలని, బిల్ కలెక్టర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్లకు ఇస్తున్న అన్ని సౌకర్యాలూ బిల్ కలెక్టర్లకు ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ వసూళ్ల ద్వారా తగ్గిపోయిన ఉపాధిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రూరల్ డివిజన్ కార్యదర్శి ఎన్.సీతయ్య మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో బిల్ కలెక్టర్ల జిల్లా అధ్యక్షులు బి. ప్రభాకర్, జి.గురునాథం, సిహెచ్.శ్రీనివాసరావు, పాశం నాగేశ్వరరావు, హరి, కోటేశ్వరరావు, పి.సత్యనారాయణ, దినేష్, భరత్, నరేష్, రహీం, వినోద్ కుమార్, జానీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌లో జాతీయ పక్షుల దినోత్సవం

- పక్షుల గుర్తింపు, గణన



**నవతెలంగాణ-జన్నారం**

జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోని కవ్వాల్‌టైగర్‌జోన్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో బర్డ్‌వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందనపల్లి రేంజ్‌లోని మైసమ్మకుంట వద్ద పక్షుల లెక్కింపు చేపట్టారు. అటవీ శాఖ సిబ్బందికి పక్షుల గుర్తింపు, వాటి ప్రవర్తన, ఆవాసం ఉండే పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బైనాక్యులర్ ద్వారా పకులను వీక్షిస్తూ వాటి పేర్లను గుర్తించారు. దాదాపు 40కి పైగా పక్షి జాతులను గుర్తించారు. నమోదు చేయబడిన కొన్ని పక్షి జాతులు, గ్రే హేడేడ్ ఫిష్ ఈగల్, కింగ్ ఫిషర్, రామచిలుకలు, దార్టర్, కామన్ మైనా, పైడ్ మైనా, బార్న్ స్వాల్, పాండ్ హెరాన్, ఓపెన్ బిల్ నమోదు చేసినట్టు జన్నారం ఎఫ్‌డీఓ మాధవరావు, ఎఫ్ఆర్ఓ ఆఫీస్ ఉద్దీన్, రత్నాకర్ రావు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్

- కాలేజీ ఎదుట విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన
- ఆకతాయిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**నవతెలంగాణ-ఘట్‌కేసర్**

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని ఓ ప్రయివేట్ ఇంజినీరింగ్‌లో విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్‌పై ఉద్రిక్త ఏర్పడింది. తమ ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరించడాన్ని నిరసిస్తూ విద్యార్థినులు నిరసనకు దిగారు. ఆకతాయిలను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం కాలేజీ ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వివరాల్లోకెళ్తే.. గుర్తు తెలియని ఆగంతకుడు ప్రయివేట్ ఇంజినీరింగ్ కాలేజీ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థినుల ఫోన్ నెంబర్స్ సేకరించి తద్వారా వాట్సాప్ గ్రూపులో ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేశాడు. ఆ ఫొటోలను అదే కళాశాల విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి దాని ద్వారా విద్యార్థినులను బెదిరిస్తున్నాడు. దీనిపై గతేడాది నవంబర్ 9న ప్రిన్సిపాల్‌కు, ఈనెల 4న రాత్రి హాస్టల్ వార్డెన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ నాయకులు గురువారం కళాశాల గేటు ముందు ధర్నాకు దిగారు. పోలీ సులు అక్కడికి చేరుకొని వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతేడాది నవంబర్ 9 నుంచి కళాశాలలో ఫొటోలను మార్ఫింగ్ చేస్తున్నారని విద్యార్థినులు ఫిర్యాదులు చేసినా యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపించారు. హ్యాకర్ ప్రస్తుతం వేర్వేరు నెంబర్లతో ఫోన్ చేసి ఇప్పటికీ బెదిరిస్తున్నారని తెలిసిందన్నారు. ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుందని చెప్పారు. విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్ చేసిన నిందితున్ని త్వరలో పట్టుకుంటామని, ఇప్పటికే రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినట్టు మల్కాజిగిరి ఏసీబీ నరేష్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల పంట

- 4 స్టార్ రేటింగ్‌లో తొలి మూడుస్థానాల్లో రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి
- 3 స్టార్, 2 స్టార్ రేటింగ్స్‌లోనూ మొదటి స్థానంలో తెలంగాణ పల్లెలే
- అధికారులు, సిబ్బందికి మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 4 స్టార్, 3 స్టార్, 2 స్టార్ రేటింగ్ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో తెలంగాణకు మొదటి స్థానాల్లో అవార్డులు రావడం పట్ల అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందనలు తెలిపారు. అచీవర్స్ 3 స్టార్ రేటింగ్‌లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలువగా జగిత్యాల జిల్లా రెండవ స్థానాన్ని సాధించిందన్నారు. పెర్ఫార్మర్స్ 2 స్టార్ రేటింగ్ లోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి స్థానాన్ని సాధించిందని తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేసి చూపెడుతున్నారని చెప్పారు. పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో గుణాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. కేంద్రం రాష్ట్రం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నా, నిధులు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నా అభివృద్ధి విషయంలో అవార్డులు రావడం కేసీఆర్ గొప్ప నిర్ణయాల వల్లనే సాధ్యమవుతున్నదని చెప్పారు.

## బీజేవైఎం కార్యకర్తలు, పోలీసు పరీక్ష అభ్యర్థుల అరెస్టును ఖండిస్తున్నాం : బండి

హైదరాబాద్‌లో బీజేవైఎం కార్యకర్తలు, పోలీసు పరీక్ష అభ్యర్థులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల మంది పోలీస్ అభ్యర్థుల విన్నపాన్ని వినే సమయం సీఎంకు లేదా? అని ప్రశ్నించారు. బీజేవైఎం కార్యకర్తల పట్ల విచక్షణ రహితంగా వ్యవహరించిన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు పరీక్షల్లోని నిబంధనలను సవరించి అన్యాయానికి గురైన అభ్యర్థులకి న్యాయం చేయాలని కోరారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిబంధనలను మార్చాలని డిమాండ్ చేశారు.

## అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపాలి : ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌పై కొందరు బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని, అరచకాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. వారు పాఠశాలల్లోకి చొరబడి ఉపాధ్యాయులపైనా దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో ఆ ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పిల్లలకు దేవుడు లేడంటూ పాఠం చెబుతున్నాడనీ, సరస్వతీదేవిని నిందించాడనీ, అభూత కల్పనలు సృష్టించి బడిలో ఆందోళన చేపట్టారని వివరించారు. ఆ ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా గుడికి తీసుకెళ్లి అతని అభీష్టానికి వ్యతిరేకంగా బొట్టుపెట్టి క్షమాపణ చెప్పించి అవమానించారని పేర్కొన్నారు. ఇటువంటి అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు కొమ్ముకాశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను అణచివేయాలని డిమాండ్ చేశారు.

### గుగులోత్ సూర్యపై మతోన్మాదుల దాడికి ఖండన

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ సూర్యపై మతోన్మాదులు దాడి చేయడాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో పోస్టు ఆధారంగా తీవ్ర పదజాలం వాడుతూ సూర్యపై మతోన్మాద గూండాలు దాడి చేశారని తెలిపారు. దాడి జరిగిందంటూ కేసు పెడితే సూర్యపైనే పోలీసులు దాడి చేశారని పేర్కొన్నారు. హక్కులను కాపాడాల్సిన పోలీసులు న్యాయం కోసం వచ్చిన వారిపై నిర్బంధం ప్రయోగించడం సరైంది కాదని తెలిపారు. ఆ పోలీసులపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను నిర్మించాలి

- యుద్ధం, హింసలేని సమాజం ఏర్పడాలి: ఏఐపీఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్




**నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా పేట్రేగిపోతున్న సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని, యుద్ధం.. హింస లేని సమాజం ద్వారానే మానవాళి మనుగడ ప్రశాంతంగా కొనసాగుతుందని ఏఐపీఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏఐపీఎస్ఓ రెండో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచశాంతి వర్ధిల్లాలి అంటే విద్యార్థులు కీలకమైన భూమిక పోషించాలన్నారు. శాంతి అనేది ప్రపంచ సమస్య.. శాంతి సమాజం ఏర్పడితేనే మానవాళి మనుగడ కొనసాగుతుందన్నారు. సామ్రాజ్యవాద, పెత్తందారితనానికి వ్యతిరేకంగా విప్లవాత్మక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. మనదేశంలో గాంధీ, నెహ్రూ, వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు పనిచేశారనీ గుర్తుచేశారు. ఇప్పుడు మత ఛాందస వాద ప్రమాదగంటికలు మోగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి నిరోధకులు చతుర్‌వర్ణ వ్యవస్థకు బీజాలు వేస్తున్నారని చెప్పారు. మత రాజ్యం కోసం తపన పడుతున్నారని, దీనిని కట్టడి చేయకపోతే శాంతి నశించి హింస ఉన్మాదం చెలరేగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన విద్యా విధానంతో మతాన్ని బలవంతంగా మనపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచవ్యాప్తంగా చీకటి ఏర్పడిందని, దశాబ్దాలు గడిచినా వాటి ఆనవాళ్లు పోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, పౌరసత్వ బిల్లు, కార్మిక కోడ్‌లు అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో దోపిడీ దొంగల బీభత్సం

- దాడిలో వ్యక్తి మృతి, మరొకరికి గాయాలు

**నవతెలంగాణ-గండిపేట్**

రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. గురువారం బైక్‌పై వెళ్తున్న వారిని అడ్డుకుని, వారిపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, మరొకరు గాయపడ్డారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషోర్ కుమార్(44), తన స్నేహితుడు తులసితో కలిసి బైక్‌పై నార్సింగికి వెళ్తున్నాడు. నార్సింగి పోలీస్‌స్టేషన్ సమీపంలోని రక్త మైసమ్మ టెంపుల్ వద్ద ఔటర్ రోడ్డు పక్కన వీరిని దోపిడీ ముఠా అడ్డుకుంది. వీరిపై దొంగలు తల్వార్‌తో విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర కత్తిపోట్లకు గురైన కిషోర్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. తులసి వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఆయన వెంట పడి మరీ అతనిపై తల్వార్‌తో దాడి చేశారు. ఆ దాడిలో అతని నాలుగు చేతివేళ్లు తెగి పోయాయి. గాయాలతో తల్లడిల్లుతుంటే తన వద్ద ఉన్న రూ.15వేలు దొంగలు లాక్కున్నారు. ఈ క్రమంలోనే అతను వారి నుంచి తప్పించుకుని నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. వెంటనే పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## పునరావాసం కల్పించాకే ఖాళీ చేయించండి

### 50 వేల మందిని రాత్రికి రాత్రే తరలించొద్దు

- హైకోర్టు తీర్పు నిలిపివేత.. హల్ద్వానీ బాధితుల కేసులో సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** పునరావాసం కల్పించాకే ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో నిర్వాసితులను ఖాళీ చేయించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రైల్వే స్థలాల నిర్మాణాలను తొలగించేందుకు చేపట్టిన ప్రయత్నా లను సుప్రీంకోర్టు గురువారం నిలిపే సింది. 50 వేల మందిని రాత్రికి రాత్రే ఖాళీ చేయించకూడదనీ, వారి కోసం ఆచరణ సాధ్యమైన ఏర్పాట్లు చేయాలని సూచించింది. వీరందరికీ సంపూర్ణ పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ భూము ల్లో కొత్తగా ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని స్పష్టం చేసింది. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలోని బన్ భూస్‌పురలో 29 ఎకరాల రైల్వే భూములో దాదాపు 4,365 ఇండ్లు, కొన్ని మసీదులు, దేవాలయాలు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలను నిర్మించారు. వీటిలో సుమారు 50,000 మంది నివసిస్తున్నారు. ఈ నిర్మాణాలను తొలగించాలని 2013 లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖ లైంది. దీనిపై విచారణ జరిపిన ఉత్తరాఖండ్ హైకోర్టు 2022 డిసెం బరులో తీర్పు ఇచ్చింది. రైల్వే భూము లను ఖాళీ చేయాలని తీర్పు స్పష్టం చేసింది. దీంతో అక్కడ నివసిస్తున్న వారు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమా లను చేపడుతున్నారు. వీరికి వివిధ రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. ఉత్తరాఖండ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీలును గురు వారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా సుప్రీంకోర్టు ధర్మా సనం విచారించింది. ఏడు రోజుల్లో 50 వేల మందిని ఖాళీ చేయించ రాదని పేర్కొంది. హైకోర్టు తీర్పు అమలును నిలిపేసింది. "ఈ కేసు మానవీయ కోణంతో ముడిపడి ఉంది. కొన్ని దశాబ్దాలుగా వారంతా అక్కడే ఉంటున్నారు. 1947 తరువాత కొంత మంది ఈ స్థలాన్ని వేలంలో దక్కిం చుకుని అక్కడ నివాసం ఏర్పరుచు కున్నారు. 60-70 సంవత్సరాల నుంచి అక్కడ ఉంటున్నవారిని ఖాళీ చేయించే పద్ధతి ఇది కాదు. ఇలాంటి ఉత్తర్వులను మేం ప్రోత్సహించబోం. వారికి తప్పనిసరిగా పునరావాసం కల్పించాలి.

భూమిపై ఎలాంటి హక్కులు లేనివారికి కూడా పునరా వాసం కల్పించే ఖాళీ చేయించిన సందర్భాలున్నాయి. బాధితులను దృష్టిలో పెట్టుకుని సమస్యను పరిష్క రించాలి. ఇందులో మొత్తం భూమి రైల్వే శాఖదేనా? ప్రభుత్వానికి ఏమైనా స్థలం ఉందా? అన్న విషయాలపై స్పష్టత ఉండాలి" అని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో చాలా అంశాలు ఉన్నాయని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అన్నారు. అక్కడి ప్రజలు అనేక సంవత్సరాలుగా నివసిస్తు న్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కూడా ఉన్నాయని, ఏడు రోజుల్లో వీటన్నిటినీ తొలగించాలని ఎలా చెబుతారని ప్రశ్నించారు. అడిషినల్ సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) ఐశ్వర్య భాటి వాదనలు వినిపిస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం రైల్వే భూముల్లోని ఆక్రమణలను తొలగిం చడం చాలా ముఖ్యమని తెలిపారు. దీనిపై జస్టిస్ కౌల్ స్పందిస్తూ రైల్వేల అవసరాలను గుర్తిస్తూనే, ఈ భూమి లో ఉన్నవారిలో ఎవరు అర్హులు ? ఎవరు అర్హులు కాదు? ఇప్పటికే ఉన్న పునరావాస పథకాలు ఏమిటి? వంటివాటిపై ఆచరణ సాధ్యమైన ఏర్పాట్లు అవసరమని చెప్పారు. పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ అవి కోవిడ్ కాలంలో జారీ చేయబడిన ఎక్స్-పార్టీ ఉత్తర్వులని పేర్కొన్నారు. పిటిషనర్లు తమ భూమిని తమదేనని, వారు పునరావాసం కోరలేదని ఎఎస్‌జీ ఐశ్వర్య భాటి అన్నారు. కొంతమంది పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయ వాది కోలిన్ గోన్సాల్వేస్ వాదనలు వినిపిస్తూ, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఈ భూమి పిటిషనర్ల కుటుంబాల వద్ద ఉందని, వారికి అనుకూలంగా అమలు చేయబడిన ప్రభుత్వ లీజులు తమ ఆధీనంలో ఉన్నాయని పేర్కొన్నారు.

సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కూడా చాలా మంది పిటిషనర్లు ప్రభుత్వ లీజులను తమకు అనుకూలంగా అమలు చేశారని నొక్కి చెప్పారు. నాజుల్ భూముల్లో చాలా ఆస్తులు ఉన్నాయని సీనియర్ న్యాయవాది సల్మాన్ ఖుర్షీద్ పేర్కొన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, "ఆచరణాత్మక పరిష్కారం" కనుగొన వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖను కోరారు. దీనిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం, రైల్వేశాఖకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 7కి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం, రైల్వే భూముల నుంచి ఆక్రమణదారులను ఖాళీ చేయించే ప్రక్రియ జనవరి 10 నుంచి ప్రారంభం కావలసి ఉంది. ఇదిలావుండగా, ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ న్యాయస్థానం ఆదేశాల ప్రకారమే ప్రభుత్వం నడుచుకుంటుందని చెప్పారు.

## ఐడీసీ చైర్మెన్‌గా వేణుగోపాలచారి బాధ్యతల స్వీకరణ

- పలువురు మంత్రుల అభినందన



**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) చైర్మెన్‌గా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి బాధ్యతలను స్వీకరించారు. హైదరా బాద్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఉదయం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

దీనికి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీ సి. మురళీధర్, సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండేతో పాలు పలువురు సీనియర్ నాయకులు, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు ప్రముఖులు తరలివచ్చారు.

వేణుగోపాలచారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వేణుగోపాలచారి సొంత జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి అనేక మంది నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేణుగోపాల చారిని శాలువాలతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్పొరేషన్ ఎండీ విద్యాసాగర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలివ్వకపోతే..

# మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

### కనీస వేతనాలు రూ.26 వేలివ్వాలి

- ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలి
- సంగారెడ్డి మిషన్ భగీరథ ఎస్ఈ ఆఫీస్ ఎదుట సీఐటీయూ ధర్నా




**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకపోతే మిషన్ భగీరథ పంప్ హౌస్‌ల్ని బంద్ చేసి ఇంటింటికీ నీటి సరఫరాను నిలిపేస్తామని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.సాయిలు హెచ్చరించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎస్ఈ ఆఫీస్ ఎదుట మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో 7 కాంట్రాక్టు సంస్థల పరిధిలో 8 వేల మంది మిషన్ భగీరథ కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరందరికీ ఒక్కో కాంట్రాక్టర్ ఒక్కో రకంగా వేతనాలిస్తూ దోపిడి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం ఒక్కో కార్మికుడికి రూ.14,400 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ.7500 నుంచి రూ.9 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. ఎవరెస్ట్, కేఎస్ఎల్ వంటి సంస్థలు ఐదారు నెలలుగా వేతనాలివ్వకుండా కార్మికులు ఆకలితో అలమటించేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం సక్సెస్ అవ్వడంలో కార్మికుల పాత్రే కీలకంగా ఉందన్నారు. రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్మికులకు కనీసం పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలూ లేవని తెలిపారు. కార్మికులకు గుర్తింపు కోసం ఐడీ కార్డులూ ఇవ్వట్లేదన్నారు. రాత్రి వేళల్లో పంపుల వద్ద పనిచేస్తున్న కార్మికులు పాము కాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో నీటి సరఫరా పనులు చేసే సమయంలో రక్షణ నిమిత్తం టార్చ్‌లైట్, వర్షాల్లో పనిచేసే వేళ జర్కిన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం గురించి గొప్పలు చెప్పుకోవడమే కాకుండా ఆ పథకం బాగా నడవడానికి కష్టపడుతున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ అధికారులు.. కాంట్రాక్టర్లు, యూనియన్లతో జాయింట్ మీటింగ్ జరిపి పెండింగ్ వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఐడీ కార్డుల్ని ఇప్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది మిషన్ భగీరథ కార్మికులు నీటి సరఫరా పనుల్ని ఆపేసి సమరశీల ఉద్యమాలకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు యాదగిరి, మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాములు, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు రాములు, వెంకటేశం, ప్రభాకర్, నాయకులు అనిల్, రవి పాల్గొన్నారు.